

హిమాచల్‌లో ఘోర ప్రమాదం.. బస్సుపై విరిగిపడిన కొండచరియలు.. 18 మంది మృతి

AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య  సంచలన దినపత్రిక

సంపుటి : 03  సంచిక : 236  ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య  పేజిలు : 08,  బుధవారం 08-10-2025  సెల్ : 9440912389, 9490315559  వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,



గ్రూప్-1 నియామకాలు.. సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి ఊరట

## నల్లగా మారుతున్న ఎర్రకోట.. శాస్త్రవేత్తల అధ్యయనంలో ఆందోళనకర అంశాలు



ఢిల్లీ ఎర్రకోట రంగు మార్పు

కాలుష్యం కారణంగా నల్లగా మారుతున్న ఎర్రరాయి గోడలు

'బ్లాక్ క్రస్ట్స్' వల్లే సమస్య అని తేల్చిన అధ్యయనం

వాహన, పారిశ్రామిక కాలుష్యమే ప్రధాన కారణం

కట్టడం పటిష్ఠతకు ముప్పు అని నిపుణుల హెచ్చరిక

దేశ రాజధాని ఢిల్లీకి తలమానికంగా నిలిచే చారిత్రక ఎర్రకోట తన సహజ సౌందర్యాన్ని కోల్పోయే ప్రమాదంలో ఉంది. నగరంలోని తీవ్ర వాయు కాలుష్యం కారణంగా 17వ శతాబ్దపు ఈ అద్భుత కట్టడం తన ఎర్రటి రంగును కోల్పోయి నల్లగా మారుతోంది. భారత్-ఇటలీ శాస్త్రవేత్తల బృందం మిగతా.. 2లో

## రెండు దశల్లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు.. నవంబర్ 14న ఓట్ల లెక్కింపు



నవంబర్ 6, 11 తేదీల్లో రెండు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు

14 లక్షల కొత్త ఓటర్లు సహా 7.43 కోట్ల ఓటర్లు ఉన్నట్లు వెల్లడి

తుది జాబితాను అన్ని రాజకీయ పార్టీలకు ఇచ్చామన్న ఈసీ

బీహార్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. నవంబర్ 6, 11 తేదీల్లో రెండు దశల్లో ఎన్నికలు జరుగుతాయని, నవంబర్ 14న ఫలితాలు ప్రకటిస్తామని భారత ఎన్నికల కమిషన్ సోమవారం తెలిపింది.

# విశాఖ ఉక్కు గాడినపడుతోంది...

## బలోపేతానికి పూర్తి సహకారం అందిస్తాం: సీఎం చంద్రబాబు

- ఏడాదిలోనే భారీగా పుంజుకున్న విశాఖ స్టీల్ ప్లాంట్ ఉత్పత్తి
- 25 శాతం నుంచి 79 శాతానికి చేరిన కెపాసిటీ వినియోగం
- కేంద్రం ఇచ్చిన నిధులు, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతోనే ఈ ప్రగతి
- స్టీల్ ప్లాంట్ అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నతస్థాయి సమీక్ష
- త్వరలో 92.5 శాతం ఉత్పత్తి సాధించాలని అధికారులకు కొత్త లక్ష్యం
- ప్లాంట్ పురోగతిపై ప్రతి నెలా సమీక్షించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి ఆదేశం



తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయి, మనుగడ కోసం పోరాడుతున్న విశాఖ ఉక్కు కర్మాగారం (ఆర్ఐఎన్ఎల్) మళ్లీ ప్రగతి పథంలోకి దూసుకెళుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమష్టి కృషితో కేవలం ఏడాది వ్యవధిలోనే ప్లాంట్ ఉత్పత్తి సామర్థ్యం అద్భుతంగా మెరుగుపడిందని తెలిపారు.

2లో

## ఏపీలో మరిన్ని పెట్టుబడులు పెట్టే అంశాన్ని పరిశీలించండి: టాటా గ్రూప్ ఛైర్మన్ తో మంత్రి లోకేశ్



ముంబయిలో టాటా గ్రూప్ ఛైర్మన్ చంద్రశేఖరన్‌తో మంత్రి నారా లోకేశ్ సమావేశం

ఐటీ, ఈవీ, ఏరోస్పేస్, పునరుత్పాదక ఇంధన రంగాల్లో పెట్టుబడులకు ఆహ్వానం

విశాఖ, శ్రీసిటీ, మచిలీపట్నంలలో యూనిట్ల ఏర్పాటుకు కీలక ప్రతిపాదనలు

అవసరమైన భూమి, ప్రోత్సాహకాలు అందిస్తామని ప్రభుత్వ హామీ

విశాఖ టీసీఎస్ కేంద్రం ప్రారంభోత్సవానికి రావాలని చంద్రశేఖరన్‌కు విజ్ఞప్తి

విశాఖలో ఏఐ రెడీ డేటా సెంటర్ ఏర్పాటు చేయాలని కోరిన లోకేశ్

## బీసీ రిజర్వేషన్లపై తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంలో ఊరట.. పిటిషన్ కొట్టివేత



- రిజర్వేషన్లకు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్‌ను కొట్టివేసిన ధర్మాసనం
- హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉన్నందున జోక్యం చేసుకోలేమని స్పష్టీకరణ
- స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించిన రేవంత్ సర్కార్
- మొత్తం రిజర్వేషన్లు 50 శాతం దాటాయంటూ పిటిషనర్ వాదన
- తెలంగాణలో అక్టోబర్ 9 నుంచి స్థానిక సంస్థల ఎన్నికలు

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల ముందు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం ఇచ్చిన జీవోను సవాల్ చేస్తూ మిగతా.. 2లో

## బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేక పిటిషన్ల వెనకు సీఎం రేవంత్ రెడ్డి: తీన్మార్ మల్లన్న



హైదరాబాద్ : : బీసీ రిజర్వేషన్లకు అడ్డుగా సుప్రీంకోర్టు, హైకోర్టుల్లో దాఖలవుతున్న పిటిషన్ల వెనుక వందకు వంద శాతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని టీఆర్పీ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సంచలన ఆరోపణలు చేశారు. నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజలను కంట్రోల్ చేయగలిగిన శక్తి రేవంత్ రెడ్డి వద్ద ఉన్నప్పుడు కోర్టుకు వెళ్లిన ఈ ఇద్దరిని కంట్రోల్ చేసే శక్తి లేదా అని ప్రశ్నించారు. ఇవాళ ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన.. 70 ఏళ్లుగా బీసీలకు చెందిన హక్కులను మనమే వాడుకుంటు న్నామని ఇక వాటిని అడ్డుకోకూడదని ఆ ఇద్దరిని రేవంత్ రెడ్డి ఎందుకు మేనేజ్ చేయలేకపోతున్నారని ప్రశ్నించారు. 'బీసీ రిజర్వేషన్లకు రెడ్డి ముఖ్యమంత్రి జీవో ఇస్తారు, వాటిని వ్యతిరేకిస్తూ రెడ్డిలే కోర్టులకు వెళ్తారు, రెడ్డి లాయర్లే ఆ పిటిషన్లపై వాదిస్తారు' అని ఎద్దేవా చేశారు. మిగతా.. 2లో

## ఆర్టీఐ కొత్త లోగోను ఆవిష్కరించిన రేవంత్ రెడ్డి



- సీఎం రేవంత్ రెడ్డితో ఆర్టీఐ కమిషన్ బృందం భేటీ
- జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో మర్యాదపూర్వక సమావేశం
- 20వ జాతీయ ఆర్టీఐ వారోత్సవాల సందర్భంగా కార్యక్రమం

తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు (ఆర్టీఐ) కమిషన్‌కు కొత్త లోగో వచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఈ నూతన లోగోను ఆవిష్కరించారు. 20వ జాతీయ ఆర్టీఐ వారోత్సవాల సందర్భం గా రాష్ట్ర సమాచార కమిషన్ బృందం ముఖ్యమంత్రిని మర్యాద పూర్వకంగా కలిసింది. ఈ కార్యక్రమానికి ఆర్టీఐ చీఫ్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి నేతృత్వంలోని బృందం హాజరైంది. ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రితో సమావేశమయ్యారు. సీఎంను కలిసిన వారిలో కొత్తగా నియమితులైన కమిషనర్లు బోరెడ్డి అయోధ్యరెడ్డి, పీవీ శ్రీనివాసరావు, మొహిసినా పర్వీన్, దేశాల భూపాల్, మెర్ల వైష్ణవి ఉన్నారు. కాగా, రాష్ట్రంలో సమాచార హక్కు కమిషన్‌లో చాలాకాలంగా ఖాళీగా ఉన్న పోస్టులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇటీవలే భర్తీ చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో నలుగురు కొత్త కమిషనర్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన కమిషనర్ల బృందం ముఖ్యమంత్రిని కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది.

# తెలంగాణలో ఎలి లిల్లీ భారీ పెట్టుబడి

## : రూ. 9,000 కోట్లతో కాంట్రాక్ట్ మ్యానుఫాక్చరింగ్ విస్తరణ వేల మందికి ఉద్యోగాలు

2లో




ఫార్మా దిగ్గజం ఎలి లిల్లీ తెలంగాణలో (1) బిలియన్ (రూ. 9,000 కోట్లు)

భారీ పెట్టుబడితో కాంట్రాక్ట్ మాన్యుఫాక్చరింగ్ కార్యకలాపాలను విస్తరించనుంది.

ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారితో సమావేశమైన ఎలి లిల్లీ బృందం ఈ పెట్టుబడుల విస్తరణకు తమ అంగీకారం తెలిపింది.

ఈ విస్తరణ ద్వారా రాష్ట్రంలో కెమిస్టులు, సైంటిస్టులు, ఇంజనీర్లు వంటి వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

ఈ పెట్టుబడితో హైదరాబాద్ ఫార్మా రంగంలో ప్రపంచవ్యాప్తంగా మరింత కీలక స్థానాన్ని దక్కించుకోనుంది.

హైదరాబాద్ : ఫార్మా రంగంలో దిగ్గజ సంస్థ ఎలి లిల్లీ కాంట్రాక్ట్ మాన్యుఫాక్చరింగ్ కార్యకలాపాల విస్తరణ కోసం 9 వేల కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టడానికి ముందుకొచ్చింది. ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారితో సమావేశమైన ఎలీ లిల్లీ ప్రతినిధి బృందం ఆ మేరకు అంగీకారం తెలియజేసింది. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఎలీ లిల్లీ అండ్ కో ప్రెసిడెంట్ ప్యాట్రిక్ జాన్సన్ గారు, సంస్థ ఇండియా ప్రెసిడెంట్ విన్స్‌లో టూకర్ గారితో పాటు ఇతర ప్రతినిధులు ముఖ్యమంత్రి గారితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు ఉన్నారు.

# క్షమించండి, ఉద్యమాన్ని కాపాడలేకపోయా...

- మావోయిస్టు పార్టీ అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ పొలిట్‌బ్యూరో బాధ్యతల నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించారు.
- దండకారణ్యంలో మన బలాన్ని అతిగా అంచనా వేసుకోవడం వల్లే ఉద్యమం ఓటమి పాలవుతోందని వ్యాఖ్యానించారు.
- అనవసర త్యాగాలను ఆపడానికి, పార్టీని కాపాడుకోవడానికి శాంతి చర్చల ప్రక్రియకు పూనుకోవాలని క్యాడర్‌కు సూచించారు.
- కింది స్థాయి అభిప్రాయాలను కేంద్ర కమిటీ (సీసీ) లెక్క చేయడం లేదని, అతివాద పోకడలు మానుకోవాలని విమర్శించారు.

**: పొలిట్‌బ్యూరో బాధ్యతల నుంచి మల్లోజుల వేణుగోపాల్ రాజీనామా.**



సాయుధ పోరాటానికి తాత్కాలిక విరమణ ప్రకటించాలనే విషయంలో మావోయిస్టు పార్టీలో తీవ్ర చర్చ జరుగుతున్న వేళ మావోయిస్టు పార్టీ అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ సంచలన ప్రకటన చేశారు. మావోయిస్టు పార్టీ పొలిట్ బ్యూరో బాధ్యతల నుంచి వైదొలుగుతున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఆయన పేరుతో క్యాడర్?కు రాసిన లేఖ మిగతా.. 2లో

- బీహార్ అసెంబ్లీ ఎన్నికలపై దేశవ్యాప్తంగా ఆసక్తి
- నితీశ్, తేజస్వి, ప్రశాంత్ కిశోర్‌లకు అగ్నిపరీక్ష
- మరోసారి సీఎంగా నితీశ్ రికార్డు సృష్టిస్తారా?
- ఒంటరి పోరాటం చేస్తున్న ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్
- తొలిసారి ఎన్నికల బరిలో ప్రశాంత్ కిశోర్ 'జన్ సురాజ్' పార్టీ

## బీహార్ పీఠం కోసం ఉత్కంఠ పోరు.. ముగ్గురు ప్రముఖులకు అసలు సిసలు పరీక్ష



బీహార్ అసెంబ్లీ ఎన్నికల సమరం ముంచుకొస్తున్న వేళ, ఆ రాష్ట్ర రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. ఈ ఎన్నికలు ముగ్గురు కీలక నేతల రాజకీయ భవిష్యత్తుకు అసలైన అగ్నిపరీక్షగా నిలవనున్నాయి. ముఖ్యమంత్రి నితీశ్ కుమార్, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్, మిగతా.. 2లో

## నల్లగా మారుతున్న ఎర్రకోట.. శాస్త్రవేత్తల అధ్యయనంలో ఆందోళనకర అంశాలు

మొదటి పేజి తరువాయి

సంయుక్తంగా నిర్వహించిన ఒక అధ్యయనంలో ఈ ఆందోళనకర విషయం వెలుగులోకి వచ్చింది. ఢిల్లీలోని విషపూరిత గాలి ఎర్రకోట రాతి గోడలను రసాయనికంగా దెబ్బతీస్తోందని ఈ పరిశోధన తేల్చి చెప్పింది. వాహనాల పొగ, పరిశ్రమలు, నిర్మాణ రంగం నుంచి వెలువడే ధూళి కణాలు గాలిలో కలిసి కోట గోడలపై పేరుకుపోతున్నాయి. దీనివల్ల 'బ్లాక్ క్రస్ట్స్' (నల్లటి గట్టి పొరలు) ఏర్పడుతున్నాయి. ఈ పొరలలో జిప్సం, క్వార్ట్జ్‌తో పాటు సీసం, రాగి, జింక్ వంటి ప్రమాదకరమైన భార లోహాలు ఉన్నాయని శాస్త్రవేత్తలు గుర్తించారు. 2021 నుంచి 2023 వరకు సాగిన ఈ అధ్యయన వివరాలను జూన్ 2025లో 'హెరిటేజ్' అనే అంతర్జాతీయ జర్నల్‌లో ప్రచురించారు. ఈ నల్లటి పొరలు కేవలం కట్టడం రంగును మార్చడమే కాకుండా, దాని పటిష్టతను కూడా దెబ్బతీస్తున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ సమస్యను ఇలాగే వదిలేస్తే, గోడలపై ఉన్న సున్నితమైన, అపురూపమైన శిల్పకళ శాశ్వతంగా దెబ్బతినే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఎర్రకోటకే కాకుండా ఢిల్లీలోని హుమాయున్ సమాధి వంటి ఇతర చారిత్రక కట్టడాలకు కూడా భవిష్యత్తులో ఇదే ముప్పు పొంచి ఉందని అధ్యయనం స్పష్టం చేసింది. అయితే, ఈ నష్టాన్ని నివారించడానికి కొన్ని పరిష్కార మార్గాలు ఉన్నాయని పరిశోధకులు సూచిస్తున్నారు. "ఈ నల్లటి పొరలు ఏర్పడటం ప్రారంభ దశలో ఉన్నప్పుడే వాటిని సురక్షితంగా తొలగించడం ద్వారా రాతికి జరిగే నష్టాన్ని తగ్గించవచ్చు. ప్రమాదం ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో తరచూ శుభ్రపరిచే కార్యక్రమాలు చేపట్టడం, రాళ్లకు రక్షణ పూతలు వేయడం ద్వారా ఈ చారిత్రక సంపదను కాపాడుకోవచ్చు" అని అధ్యయనంలో పేర్కొన్నారు.

## రెండు దశల్లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు.. నవంబర్ 14న ఓట్ల లెక్కింపు

మొదటి పేజి తరువాయి

కేంద్ర ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషితో కలిసి ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ మీడియాకు పోలింగ్ తేదీలు, ఇతర వివరాలను వెల్లడించారు. బీహార్‌లో మొత్తం 243 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. ప్రస్తుత అసెంబ్లీ గడువు వచ్చే నెల చివరి వారంతో ముగియనుంది. ఈ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, సజావుగా సాగుతాయని బీహార్ ఓటర్లకు హామీ ఇస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఓటరు జాబితా సవరణ తర్వాత జరుగుతున్న మొదటి అసెంబ్లీ ఎన్నిక ఇది అని, 14 లక్షల మంది కొత్త ఓటర్లతో కలిపి మొత్తం 7.43 కోట్ల ఓటర్లు ఉన్నట్లు తెలిపారు.ఓటరు జాబితా సవరణ నేపథ్యంలో తుది ఓటర్ల జాబితాను అన్ని రాజకీయ పార్టీలకు ఇచ్చినట్లు స్పష్టం చేశారు. ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ప్రారంభానికి ముందు 10 రోజుల వరకు ఓటర్ల జాబితాలో దిద్దుబాట్లకు అవకాశం కల్పిస్తున్నట్లు వెల్లడించారు. సామాజిక మాధ్యమాల్లో వచ్చే నకిలీ సమాచారాన్ని ఎదుర్కోవడానికి ఈసీ సిద్ధంగా ఉందని వెల్లడించారు. గతంలో కంటే భిన్నంగా ఈసారి ప్రతి నియోజకవర్గానికి ఒక పరిశీలకుడిని నియమించినట్లు చెప్పారు. 2020లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు మూడు దశల్లో జరిగాయి. ఏ పార్టీకి స్పష్టమైన ఆధిక్యత రాలేదు. దీంతో జేడీయూ, బీజేపీ కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాయి. నితీశ్ కుమార్ ముఖ్యమంత్రిగా ప్రమాణం చేశారు. నితీశ్ కుమార్ రెండేళ్ల తర్వాత బీజేపీని వీడి ఆర్జేడీ, కాంగ్రెస్ పార్టీలతో కలిశారు. ఆ బంధం ఎక్కువ రోజులు నిలువలేదు. 2024 జనవరిలో బీజేపీతో కలిసి నితీశ్ కుమార్ మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. అక్టోబర్ 18, 28 తేదీల్లో దీపావళి, ఛాత్ పండుగలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో వీటిని దృష్టిలో పెట్టుకుని ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను సిద్ధం చేసిందని భావిస్తున్నారు. ఒక్కో పోలింగ్ బూత్‌లో 1,200 మంది ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. పోలింగ్ కేంద్రాలను ఎన్నికల సంఘం 90,000కు పెంచింది.

## బీసీ రిజర్వేషన్లపై తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంలో ఊరట.. పిటిషన్ కొట్టివేత

మొదటి పేజి తరువాయి

దాఖలైన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం సోమవారం కొట్టివేసింది. ఈ అంశంపై ఇప్పటికే హైకోర్టులో విచారణ జరుగుతున్నందున తాము జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది. హైకోర్టులో కేసు విచారణలో ఉండగా ఇక్కడికి ఎందుకు వచ్చారని పిటిషనర్ తరఫు న్యాయవాదిని ప్రశ్నించింది. దీనికి న్యాయవాది బదులిస్తూ, హైకోర్టు స్టే ఇచ్చేందుకు నిరాకరించిందని తెలిపారు. "అక్కడ స్టే ఇవ్వడానికి నిరాకరిస్తే ఇక్కడికి వస్తారా?" అని వ్యాఖ్యానించిన ధర్మాసనం, హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉన్నందున విచారణకు స్వీకరించలేమని చెబుతూ పిటిషన్‌ను తిరస్కరించింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ రిజర్వేషన్లు మొత్తం 50 శాతానికి మించకూడదన్న సుప్రీంకోర్టు తీర్పునకు విరుద్ధంగా తెలంగాణ ప్రభుత్వం జీఓ జారీ చేసిందని వంగా గోపాల్ రెడ్డి అనే వ్యక్తి తన పిటిషన్‌లో ఆరోపించారు. ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 10 శాతం, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడంతో మొత్తం కోటా 67 శాతానికి చేరిందని, ఇది చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. జీఓ నంబర్ 9ను తక్షణమే రద్దు చేయాలని ఆయన కోరారు. ఈ పిటిషన్‌లో మాధవరెడ్డి అనే వ్యక్తి, తీన్మార్ మల్లన్న కూడా ఇంప్లీడ్ అయ్యారు. కాగా, రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సెప్టెంబర్ 26న జీఓ నంబర్ 9ను జారీ చేసి, స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించింది. ఈ జీఓ ఆధారంగానే రాష్ట్ర ఎన్నికల సంఘం అక్టోబర్ 9 నుంచి నవంబర్ 11 వరకు ఐదు దశల్లో ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించింది. ఇదే జీఓను సవాల్ చేస్తూ దాఖలైన మరో పిటిషన్‌పై హైకోర్టులో విచారణ ఈ నెల 8కి వాయిదా పడిన విషయం తెలిసిందే.

## బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేక పిటిషన్ల వెనకు సీఎం రేవంత్ రెడ్డి: తీన్మార్ మల్లన్న

మొదటి పేజి తరువాయి

హైకోర్టులో ఈ నెల 8వ తేదీన బీసీ రిజర్వేషన్లపై విచారణ జరపబోయే జడ్జి రేపు రిటైర్ కాబోతున్నారన్నారు. బీసీలను పిచ్చోళ్లను చేసేందుకు హైకోర్టు, సుప్రీంకోర్టు చుట్టూ తిప్పుతూ బీసీలను మోసగించే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు.

అడ్డుకుంటే తిరుగుబాటే: బీసీ రిజర్వేషన్లను అడ్డుకునేందుకు పదే పదే ప్రయత్నాలు చేస్తున్నారని పిటిషన్లు వేసిన వారిని రిక్వెస్ట్ చేశామన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు రానివ్వమని ఇదే రకంగా మొండిగా ముందుకు వెళ్తే తెలంగాణ సమాజంలో సరికొత్త ఉద్యమం పుట్టుకొస్తుందని ఇది తిరుగుబాటుగా మారుతుందని మల్లన్న హెచ్చరించారు. ఆ తర్వాత జరిగే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలను ఆశల పల్లకిలో ఊగిస్తోందని రిజర్వేషన్ల విషయం హైకోర్టు పరిధిలో ఉండగా సుప్రీంకోర్టుకు వచ్చారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో విధానపరమైన నిర్ణయంతో కేంద్ర ప్రభుత్వం వద్దకు రాలేదన్నారు. తమిళనాడు దివంగత సీఎం జయలలిత శపథం చేసి ఢిల్లీకి వచ్చి ప్రధానిని ఒప్పించి, 9వ షెడ్యూల్ లో రిజర్వేషన్లను చేర్చుకున్న విధానం వేరు తెలంగాణ ప్రభుత్వం అవలంభిస్తున్న విధానం వేరుగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చీకటి చాటున రిజర్వేషన్లను బీసీల చేతిలో పెట్టాలని చూస్తోందని కానీ ఇది న్యాయస్థానాల్లో నిలబడదన్నారు.

ప్రభుత్వ విజయం కాదు: ఇవాళ సుప్రీంకోర్టు చెప్పిన నిర్ణయం ప్రభుత్వ విజయమో మరొకటో కాదన్నారు. ఇది కేవలం ఆపరేషన్ సక్సెస్ బట్ పేషెంట్ డెత్ మాత్రమే అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాలా ఇబ్బంది పడుతున్నారని అడ్వకేట్లు, మంత్రులు, సిబ్బందిని ఢిల్లీకి పంపించే బదులు పిటిషన్లు వేసిన ఇద్దరు రెడ్లను సీఎం ఆపగలిగిచే అయిపోతుందన్నారు. ఆ పని చేయకుండా అటువైపు రెడ్లను ఇటువైపుగా మంత్రులను పంపిస్తున్నారని విమర్శించారు. దయచేసి రెడ్లకు రిక్వెస్ట్ చేస్తున్నామని బీసీ రిజర్వేషన్లను అడ్డుకుని బీసీల పొట్ట కొట్టవద్దన్నారు.

## విశాఖ ఉక్కు గాడినపడుతోంది...

మొదటి పేజి తరువాయి

గతేడాది సెప్టెంబర్‌లో కేవలం 25 శాతంగా ఉన్న కెపాసిటీ వినియోగం, ఈ ఏడాది సెప్టెంబర్ నాటికి ఏకంగా 79 శాతానికి చేరుకోవడం ప్లాంట్ పునరుజ్జీవానికి సంకేతంగా నిలుస్తోందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు అమరావతి సచివాలయంలో స్టీల్ ప్లాంట్ ఉన్నతాధికారులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "విశాఖ ఉక్కు కర్మాగారాన్ని కాపాడుకోవడానికి, దానిని బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చిత్తశుద్ధితో ఉంది. ఏడాది కాలంలో సాధించిన ఈ ప్రగతి ఎంతో సంతోషాన్నిచ్చే విషయం" అని అన్నారు. ప్లాంట్‌ను నష్టాల నుంచి గట్టెక్కించి, లాభాల బాట పట్టించాలంటే యాజమాన్యం, కార్మికులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసికట్టుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం చంద్రబాబు ప్రత్యేక చొరవ తీసుకుని, ప్లాంట్ పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపారు. ఈ ప్రయత్నాల ఫలితంగా కేంద్రం రూ.11,440 కోట్ల ఆర్థిక సహాయాన్ని ప్రకటించింది. ఈ నిధులలో మెజారిటీ మొత్తం ఇప్పటికే విడుదల కావడంతో, వాటిని వినియోగించి ప్లాంట్‌ను తిరిగి గాడిన పెట్టే పనులు వేగవంతమయ్యాయి. కేంద్రం నుంచి అందిన ఆర్థిక చేయూతకు, రాష్ట్ర ప్రభుత్వంలోని వివిధ శాఖలు అందిస్తున్న సహకారం తోడవడంతో ఉత్పత్తిలో గణనీయమైన పురోగతి సాధ్యమైందని అధికారులు సీఎంకు వివరించారు. సాధించిన ప్రగతిని అభినందించిన ముఖ్యమంత్రి, భవిష్యత్ లక్ష్యాలపై అధికారులకు స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. "ప్రస్తుతం 79 శాతానికి చేరిన ఉత్పత్తి సామర్థ్యాన్ని మూడో త్రైమాసికం ముగిసేలోగా 92.5 శాతానికి తీసుకెళ్లాలి. దీని కోసం అందరూ ఐక్యంగా కృషి చేయాలి" అని సూచించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ తిరిగి పూర్వ వైభవం సంతరించుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ప్లాంట్ పనితీరు, పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు కఠినమైన విధానాన్ని అమలు చేయాలని చంద్రబాబు ఆదేశించారు. ఇకపై ప్రతి మూడు నెలలకు ఒకసారి తాను స్వయంగా స్టీల్ ప్లాంట్‌పై సమీక్ష నిర్వహిస్తానని తెలిపారు. అదేవిధంగా, ప్రతి నెలా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) స్థాయిలో సమీక్ష జరిపి, పురోగతి నివేదికను తనకు అందించాలని స్పష్టం చేశారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్‌తో పాటు ఆర్ఐఎన్ఎల్ సీఎండీ అజిత్ కుమార్ సక్సేనా, కేంద్ర ఉక్కు మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ అబిజిత్ నరేంద్ర, డైరెక్టర్ జీవీఎన్ ప్రసాద్ తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఏపీలో మరిన్ని పెట్టుబడులు పెట్టే అంశాన్ని పరిశీలించండి: టాటా గ్రూప్ ఛైర్మన్ తో మంత్రి లోకేశ్



ఆంధ్రప్రదేశ్‌ను పెట్టుబడులకు స్వర్గధామంగా మార్చే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ నేడు ముంబయిలో టాటా గ్రూప్ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్‌తో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అపార అవకాశాలను వివరిస్తూ, పలు రంగాల్లో టాటా గ్రూప్ భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు. ఏపీలో మరిన్ని పెట్టుబడులు పెట్టే అంశాన్ని పరిశీలించండి అని విజ్ఞప్తి చేశారు. ఈ భేటీలో టాటా గ్రూప్‌కు చెందిన వివిధ కంపెనీల సీఈవోలు, ఎండీలు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా, ఈ నెలలో విశాఖపట్నంలో జరగనున్న టీసీఎస్ డెవలప్‌మెంట్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని చంద్రశేఖరన్‌ను మంత్రి లోకేశ్ సాదరంగా ఆహ్వానించారు. అనంతరం రాష్ట్రంలో టాటా గ్రూప్ చేపట్టగల ప్రాజెక్టులపై రంగాలవారీగా సమగ్ర ప్రతిపాదనలు ఆయన ముందుంచారు.

### ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాలపై ప్రధాన దృష్టి

విశాఖపట్నాన్ని తూర్పు తీరంలో కీలక కేంద్రంగా అభివృద్ధి చేసే ప్రణాళికలో భాగంగా, అక్కడ టాటా ఎల్క్సీ రీజనల్ ఆఫీస్ లేదా ఇంజనీరింగ్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని లోకేశ్ ప్రతిపాదించారు. అలాగే, సాఫ్ట్‌వేర్ డిఫైండ్ వెహికల్స్ (%ాణఎ%), ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత టెక్నాలజీ, ఎలక్ట్రిక్ వాహనాలు, బ్యాటరీ టెక్నాలజీ వంటి అధునాతన రంగాలలో ఒక సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. మరో కీలక ప్రతిపాదనగా, టాటా ఎలక్ట్రానిక్స్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో (అవుట్‌సోర్స్‌డ్ సెమీకండక్టర్ అసెంబ్లీ అండ్ టెస్ట్) యూనిట్‌ను స్థాపించే అవకాశాలను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకు అవసరమైన భూమిని ప్రభుత్వమే ఎలక్ట్రానిక్ కాంపోనెంట్స్ మాన్యుఫాక్చరింగ్ పాలసీ కింద కేటాయిస్తుందని హామీ ఇచ్చారు.

ఆటోమోటివ్, ఏరోస్పేస్ రంగాలకు ఆహ్వానం

ఎలక్ట్రిక్ వాహనాల (ఈవీ) హబ్‌గా ఏపీని తీర్చిదిద్దే లక్ష్యంతో శ్రీసిటీలో టాటా ఆటోకాంప్ ద్వారా ఈవీ విడిభాగాలు, అధునాతన కంపోజిట్ తయారీ యూనిట్లను స్థాపించాలని లోకేశ్ కోరారు. పెట్టుబడి పరిమాణాన్ని బట్టి ప్రత్యేక ప్రోత్సాహకాలు, ప్లగ్ అండ్ ప్లే మౌలిక వసతులు కల్పిస్తామని స్పష్టం చేశారు. అదేవిధంగా, ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లో టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ ఒక ఉత్పత్తి యూనిట్‌ను ఏర్పాటు చేయాలని, రక్షణ రంగంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని ఆహ్వానించారు.

ఇంధనం, మౌలిక వసతుల రంగాల్లో అవకాశాలు

పునరుత్పాదక ఇంధన రంగంలో టాటా పవర్ రెన్యూవబుల్స్ భాగస్వామ్యాన్ని లోకేశ్ ఆకాంక్షించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈవీ ఛార్జింగ్ నెట్‌వర్క్‌ను అభివృద్ధి చేయడంతో పాటు, రూఫ్‌టాప్ సోలార్ ప్రాజెక్టులను చేపట్టాలని కోరారు. సెల్, మాడ్యూల్ తయారీ యూనిట్ స్థాపనకు ఉన్న అవకాశాలను కూడా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. మచిలీపట్నం లేదా మూలపేట పోర్టులకు సమీపంలో ఉన్న ఉప్పు భూముల్లో టాటా కెమికల్స్ ఆధ్వర్యంలో సోడా యాష్ ఉత్పత్తి యూనిట్ ఏర్పాటు చేయాలని సూచించారు. దీంతోపాటు, విశాఖలోని డేటా సిటీ ప్రాంతంలో ఎస్టీ టెలీమీడియా గ్లోబల్ డేటా సెంటర్స్ ద్వారా ఒక ఏఐ రెడీ డేటా సెంటర్ క్యాంపస్ స్థాపించాలని కోరారు.

## తెలంగాణలో ఎలి లిల్లీ భారీ పెట్టుబడి

మొదటి పేజి తరువాయి



ప్రపంచంలో పేరొందిన ఫార్మా దిగ్గజ కంపెనీ ఎలి లిల్లీ కంపెనీ కార్యకలాపాలను విస్తరించడానికి హైదరాబాద్ కేంద్రంగా కాంట్రాక్ట్ మ్యాన్యుఫాక్చరింగ్ నిర్వహించనున్నట్టు ప్రకటించింది. అందుకోసం ఒక బిలియన్ డాలర్ల (సుమారు రూ. 9000 కోట్లు) భారీ మొత్తాన్ని వెచ్చించనుంది. ముఖ్యమంత్రి గారితో చర్చల అనంతరం ఎలీ లిల్లీ కంపెనీ తమ విస్తరణ ప్రణాళికలు, తెలంగాణలో భారీ ఎత్తున కార్యకలాపాలకు సంబంధించి కీలక ప్రకటన చేసింది. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో దేశంలో హైదరాబాద్ నుంచి కార్యకలాపాలను విస్తరిస్తున్నట్టు తెలియజేసింది. కాంట్రాక్ట్ మ్యాన్యుఫాక్చరింగ్ ద్వారా సంస్థ కార్యకలాపాలను హైదరాబాద్ నుంచి విస్తరించాలన్న నిర్ణయంపై ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు సంస్థను అభినందించారు. తెలంగాణపై విశ్వాసం ఉంచినందుకు కంపెనీ ప్రతినిధులను ధన్యవాదాలు తెలిపారు. పెట్టుబడులతో వచ్చే కంపెనీలు, పరిశ్రమలకు తమ ప్రభుత్వం అన్ని రకాలుగా మద్ధతు ఇస్తుందని స్పష్టం చేశారు. హైదరాబాద్ ఇప్పటికే దేశంలోనే ఫార్మా హబ్‌గా ప్రఖ్యాతి గడించిందని, ఇప్పుడు ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తుందన్నారు. 1965లో ఇందిరాగాంధీ ఐడీపీఎల్‌ను హైదరాబాద్‌కు తీసుకురావడంతో ఫార్మా రంగం విస్తరించిందని గుర్తుచేశారు. పేరొందిన దిగ్గజ ఫార్మా కంపెనీలుండటంతో దేశంలో 40 శాతం బల్క్ డ్రగ్స్ హైదరాబాద్‌లోనే ఉత్పత్తి అవుతున్నాయని చెప్పారు. కోవిడ్ వ్యాక్సిన్లను ఇక్కడే తయారు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఫార్మా కంపెనీలను ప్రోత్సహించే ఫార్మా పాలసీని ప్రభుత్వం అనుసరిస్తుందని చెప్పారు. జీనోమ్ వ్యాలీలో ఏటీసీ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని, జీనోమ్ వ్యాలీకి కావాల్సిన సాంకేతిక సహకారం అందిస్తామని చెప్పారు. ఎలి లిల్లీ హైదరాబాద్ నుంచి వాణిజ్య కార్యకలాపాల్లో భాగంగా కాంట్రాక్ట్ మ్యాన్యుఫాక్చరింగ్ ద్వారా రాష్ట్రంతో పాటు దేశంలో ఫార్మా రంగంలో వేలాది మంది ప్రతిభావంతులకు ఉద్యోగావకాశాలు లభిస్తాయి. వీలైనంత తొందరలోనే కెమిస్టులు, అనలిటికల్ సైంటిస్టులు, క్వాలిటీ కంట్రోల్, మేనేజ్‌మెంట్ నిపుణులు, ఇంజనీర్ల నియామకాలకు అవకాశం ఏర్పడుతుంది. అమెరికాకు చెందిన ఎలి లిల్లీ కంపెనీకి 150 ఏళ్లుగా ప్రపంచ వ్యాపంగా ఔషధాల తయారీ రంగంలో విశేషమైన వైద్య సేవలను అందిస్తుంది. ప్రధానంగా డయాబెటిస్, ఒబెసిటీ, ఆల్జీమర్, క్యాన్సర్, ఇమ్యూన్ వ్యాధులకు సంబంధించిన ఔషధాలు, కొత్త ఆవిష్కరణలపై ఈ కంపెనీ పని చేస్తుంది. ఇండియాలో ఇప్పటికే గురుగ్రామ్, బెంగుళూరులో ఎలి లిల్లీ కంపెనీ కార్యకలాపాలు కొనసాగిస్తోంది. హైదరాబాద్‌లో ఈ ఏడాది ఆగస్ట్ నెలలో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్‌ను ప్రారంభించిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌లో ఎలి లిల్లీ కాంట్రాక్ట్ మాన్యుఫాక్చరింగ్‌తో తెలంగాణలో ప్రతిభావంతులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు మెరుగుపరుస్తుందని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు గారు వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ ప్రత్యేక కార్యదర్శి సంజయ్ కుమార్ గారు, సీఎం స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి గారు పాల్గొన్నారు.

## క్షమించండి, ఉద్యమాన్ని కాపాడలేకపోయా: పొలిట్‌బ్యూరో బాధ్యతల నుంచి మల్లోజుల వేణుగోపాల్ రాజీనామా.

మొదటి పేజి తరువాయి

ప్రస్తుతం సంచలనంగా మారింది. పార్టీ చేసిన కొన్ని తప్పులతో తీవ్ర నష్టాన్ని చూశామని, ఉద్యమం ఓటమిపాలు కాకుండా కాపాడలేకపోయామని ఇందుకు క్షమాపణలు చెబుతున్నానని లేఖలో పేర్కొన్నారు. కాల్పుల విరమణ విషయంలో తన అభిప్రాయాన్ని విభేదిస్తున్న పార్టీ అధికార ప్రతినిధి జగన్?కు మల్లోజుల పరోక్షంగా కౌంటర్ ఇచ్చారు. కాల్పుల విరమణపై అభయ్ పేరుతో మల్లోజుల ఇటీవల లేఖ విడుదల చేసిన విషయం తెలిసిందే. అయితే గతంలో ఆయన రాసిన లేఖలో ఆరు పేజీలు మాత్రమే బయటకు రాగా ఇప్పుడు మొత్తం 22 పేజీలతో కూడిన లేఖ బయటకు వచ్చింది. ఈ లేఖ పాతదే అయినా తాజాగా వైరల్ అవుతోంది. ఈ లేఖపై మావోయిస్టు పార్టీలో చర్చ జరుగుతోంది.

అనవసర త్యాగాలు వద్దు:

పార్టీని కాపాడుకోవడానికి ఇతర ప్రత్యామ్నాయాలు లేని పరిస్థితుల వల్లే ఇప్పుడు నేను కాని, అంతకు ముందు జీ.ఎస్ కానీ ఈ శాంతి చర్చల ప్రక్రియకు పూనుకున్నామని ఈ విషయాన్ని అర్థం చేసుకోవాలని క్యాడర్ కు మల్లోజుల సూచించారు. పార్టీ వెనుకబాటుతనం నుంచి బయటపడేందుకు కగార్?ను ఒక సందర్భంగా తీసుకోవాలని పేర్కొన్నారు. అనేక రాష్ట్రాల్లో పార్టీ పెద్ద ఎత్తున నష్టపోతోంది. అందుకు దారి తీసిన కారణాలను నేను మీ ముందు ఉంచుతున్నానని అన్నారు. వీటిపై పార్టీలో అంతర్గతంగా చర్చించిన తర్వాతే సముచితమైన నిర్ణయం తీసుకోవాలని పిలుపునిచ్చారు. శత్రువుకు అభేద్యమైన రహస్య విప్లవ పార్టీ నిర్మాణం లేకపోవడం వల్లే ఈరోజు శత్రు వర్గాలు ముహుర్తాలు ప్రకటించి మన పార్టీని అంతం చేస్తామంటున్నారని వారికి ఆ ధైర్యాన్ని ఇచ్చింది మనం అనుసరించిన తప్పుడు విధానాలేనన్నారు. అర్బన్ పాలసీ పేపర్ రాసుకున్నప్పటికీ దానిని అమలు చేయలేని పరిస్థితి మనదని లేఖలో రాశారు. తప్పులను సవరించుకోవాలని కింది స్థాయి నుంచి అభిప్రాయాలు వస్తున్నా వాటిని పార్టీ కేంద్ర కమిటీ (సీసీ) లెక్క చేయడం లేదని విమర్శించారు. దండకారణ్యంలో ఏడాదికి ఒకటి రెండు పెద్ద సైనిక చర్యలు చేస్తూ మన బలాన్ని అతిగా అంచనా వేసుకున్నామే తప్ప మన బలహీనతలను అర్థం చేసుకోకపోయామన్నారు.

ఇప్పుడు అనుభవిస్తున్నాం:

లోటుపాట్లు ఎవరు చెబితే వారినే ప్రజా యుద్ధం అర్థం కాని వారిగా సెంట్రల్ కమిటీ ఎద్దేవా చేస్తూ వస్తోందని, వాటి ఫలితాలు ఇప్పుడు అనుభవిస్తూ చివరకు ఓటమి పాలవుతున్నామని మల్లోజుల అన్నారు. ఇంత జరిగినా సీసీ ఇంకా సీరియస్?గా గుర్తించడమే లేదని ఇకనైనా అతివాద ఒంటెద్దు పోకడలు వదిలి ప్రపంచ విప్లవోద్యమాల చరిత్రలను అధ్యయనం చేయాలని సూచించారు. చట్టబద్ధ పోరాటాలను కాలదన్నుకున్నామని, తప్పుల నుంచి గుణపాఠం నేర్చుకోవడం టీకా వంటిదన్నారు. పార్టీ క్యాడర్?ను కాపాడుకోవాలి. అనవర త్యాగాలకు ఫుల్ స్టాప్ పెట్టాలన్నారు. వర్తమాన ఫాసిస్టు విధానాలతో లక్ష్యం నెరవేర్చలేమన్నారు. సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుంటారని క్యాడర్?కు మల్లోజుల పిలుపునిచ్చారు.

## బీహార్ పీఠం కోసం ఉత్కంఠ పోరు.. ముగ్గురు ప్రముఖులకు అసలు సిసలు పరీక్ష

మొదటి పేజి తరువాయి







రాజకీయ వ్యూహకర్త నుంచి నాయకుడిగా మారిన ప్రశాంత్ కిశోర్.. ఈ ముగ్గురి భవితవ్యాన్ని ఈ ఎన్నికల ఫలితాలు నిర్దేశించనున్నాయి. వీరి గెలుపోటములు బీహార్ రాజకీయాల్లో కొత్త అధ్యాయానికి నాంది పలకనున్నాయి.

నితీశ్ కుమార్: నిలుస్తారా.. నిష్క్రమిస్తారా?

దాదాపు రెండు దశాబ్దాలుగా బీహార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతున్న 74 ఏళ్ల నితీశ్ కుమార్‌కు ఈ ఎన్నికలు అత్యంత కీలకం. ఒకప్పుడు 'సుశాసన్ బాబు'గా సుపరిపాలనకు పేరుగాంచిన ఆయన, ఇటీవలి కాలంలో పాలన కంటే రాజకీయంగా పొత్తులు మార్చడం వల్లే ఎక్కువగా వార్తల్లో నిలుస్తున్నారు. దీనికి తోడు ఆయన ఆరోగ్యంపై సోషల్ మీడియాలో వస్తున్న వీడియోలు కొత్త సందేహాలను రేకెత్తిస్తున్నాయి. జేడీయూ-బీజేపీ కూటమికి ఆయనే సారథ్యం వహిస్తున్నప్పటికీ, మళ్లీ ఆయనే సీఎం అభ్యర్థిగా ఉంటారా అనే చర్చ జరుగుతోంది. ఈ ఎన్నికల్లో గెలిచి రికార్డు స్థాయిలో పదోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేస్తారా? లేక ఆయన రాజకీయ శకం ముగిసిపోతుందా? అనేది తేలాల్సి ఉంది.

తేజస్వి యాదవ్: యువనేత పోరాటం ఫలించేనా?

ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ తనయుడు, 35 ఏళ్ల తేజస్వి యాదవ్ ఈ ఎన్నికల్లో గట్టి సవాలును ఎదుర్కొంటున్నారు. తండ్రి అనారోగ్యంతో ఉండటంతో పార్టీ బాధ్యతలను పూర్తిగా తన భుజాలపై వేసుకున్నారు. 2020 ఎన్నికల్లో 75 సీట్లతో ఆర్జేడీ అతిపెద్ద పార్టీగా అవతరించినా, కాంగ్రెస్ వైఫల్యం కారణంగా అధికారానికి దూరమైంది. గతేడాది లోక్‌సభ ఎన్నికల్లో ఆశించిన ఫలితాలు రాకపోవడంతో ఈసారి ఎలాగైనా గెలవాలని పట్టుదలగా ఉన్నారు. రాహుల్ గాంధీ యాత్రతో పాటు సొంతంగా 'బీహార్ అధికార్ యాత్ర' చేపట్టి ప్రజల్లోకి వెళ్లారు. బీజేపీ-జేడీయూ కూటమి బలమైన ఎన్నికల యంత్రాంగాన్ని ఎదుర్కొని ఆయన ఎంతవరకు విజయం సాధిస్తారో చూడాలి.

ప్రశాంత్ కిశోర్: వ్యూహకర్తగా సక్సెస్.. నేతగా నెగ్గుతారా?

ఎన్నికల వ్యూహకర్తగా ఎందరో నేతలను గెలిపించిన ప్రశాంత్ కిశోర్, ఇప్పుడు తానే స్వయంగా రాజకీయ బరిలోకి దిగుతున్నారు. గతేడాది ఆయన స్థాపించిన 'జన్ సురాజ్' పార్టీ ఈ ఎన్నికలతో అరంగేట్రం చేయనుంది. 2022లో రాష్ట్రవ్యాప్తంగా సుదీర్ఘ యాత్ర చేసిన పీకే, తనకు ప్రజల్లో గణనీయమైన మద్దతు ఉందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే, ప్రధాన పార్టీల నేతలు ఆయనను తేలిగ్గా తీసిపారేస్తున్నారు. సోషల్ మీడియాలో భారీ ప్రచారంతో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నప్పటికీ, ఈ ప్రచారం ఓట్ల రూపంలోకి మారుతుందా? లేదా? అన్నది ఫలితాల తర్వాతే తెలుస్తుంది.

## హిమాచల్‌లో ఘోర ప్రమాదం.. బస్సుపై విరిగిపడిన కొండచరియలు.. 18 మంది మృతి

హిమాచల్ ప్రదేశ్‌లో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. బిలాస్‌పూర్ జిల్లాలో కొండచరియలు విరిగిపడటంతో ఓ టూరిస్టు బస్సు ధ్వంసమై 18 మంది దుర్మరణం చెందగా, పలువురు గాయపడ్డారు. ఈ ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో దాదాపు 35 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి, శిథిలాల కింద చిక్కుకున్న వారిని వెలికి తీస్తున్నారు.హర్యానాలోని రోహ్‌తక్ నుంచి హిమాచల్ ప్రదేశ్‌లోని ఘుమర్విన్‌కు ప్రైవేటు బస్సు బయలుదేరింది. ఝండూతా అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని బలూఘాట్ ప్రాంతానికి చేరుకున్న సమయంలో ఈ దుర్ఘటన సంభవించింది. బస్సుపై కొండచరియలు విరిగిపడటంతో వాహనం పూర్తిగా శిథిలాల కింద చిక్కుకుపోయింది. సమాచారం అందుకున్న వెంటనే సహాయక బృందాలు రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టాయి. ఈ ఘటనపై ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## సగర పేట మోడల్ ప్రైమరీ స్కూల్ కు 50,000 విరాళం అందించిన రిటైర్డ్ డిప్యూటీ పేరా మెడికల్ ఆఫీసర్ పడాల వీర వెంకట సత్యనారాయణ



**కాకినాడ జిల్లా జగ్గంపేట అక్టోబర్ 07 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలం గుర్రంపాలెం గ్రామపంచాయతీ లోని సగర పేట మోడల్ ప్రైమరీ స్కూల్ అభివృద్ధికి జిల్లా యుటిఎఫ్ నాయకులు పి వీ మాస్టర్ గారి చిన్నాన్న గుర్రంపాలెం గ్రామానికి చెందిన రిటైర్డ్ డిప్యూటీ పేరా మెడికల్ ఆఫీసర్ పడాల వీర వెంకట సత్యనారాయణ 50 వేల రూపాయలు విరాళం అందించారు. ఈ మొత్తాన్ని మంగళవారం ప్రధానోపాధ్యాయులు హరిబాబు కు అందజేశారు. స్కూల్ అభివృద్ధికి సహకారం అందించిన పడాల వీర వెంకట సత్యనారాయణ ని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ కార్యదర్శి పరాల వీర వెంకట సత్యనారాయణ (పి వీ మాస్టర్) ఉపాధ్యాయులు రామమూర్తి, దుర్గా భవాని, శిల్ప తదితరులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నలంద హైస్కూల్లో ప్రపంచ జంతు సంక్షేమ దినోత్సవం

వన్య ప్రాణుల సంరక్షణ అంశాలపై వ్యాచారణ పోటీలు



**యర్రగొండపాలెం అక్టోబర్ 07 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం పట్టణంలోని నలంద హైస్కూల్ నందు ప్రపంచ జంతు సంక్షేమ దినోత్సవం సందర్భంగా అడవులు వాటి ప్రాముఖ్యత, వన్యప్రాణుల సంరక్షణ గురించి తెలియచేయడంలో భాగంగా ఎఫ్ ఆర్ వో ఏ. ప్రసన్న జ్యోతి డిఆర్ఓ శివకుమార్ , కరెస్పాండంట్ పద్మజ ఓబులరెడ్డి , అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పెమ్మ సాయి చంద్ర హాస రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం పాఠశాలలోని విద్యార్థులకుయర్రగొండపాలెం అటవీ శాఖ అధికారుల ప్రత్యేక సహకారంతో జీవవైవిధ్యం, అడవుల వలన మానవాళికి ఉపయోగాలు వంటి ఎన్నోఅంశాలపై అటవీ అధికారులు అవగాహనా కల్పించడం జరిగింది.వన్యప్రాణుల సంరక్షణ అను అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో ఉపాద్యాయిలు మరియు అటవీశాఖ అధికారులు ఎఫ్ ఆర్ వో ఏ. ప్రసన్న జ్యోతి, డి ఆర్ వో శివకుమార్ , ఎఫ్ బి ఓ ఎస్ ఆర్.దాసయ్య షేక్.ఫక్రుద్దీన్ జి. వెంకటేశ్వర్లు కృష్ణ చైతన్య,వెంకటేశ్వర్లు నాయక్ , మరియు అధికారులు విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతులందరూ పంట నమోదు చేసుకోవాలి.....

వ్యవసాయ సహాయ సంచాలకులు గరిమెళ్ళ శ్రీనివాస్



**కాకినాడ జిల్లా జగ్గంపేట అక్టోబర్ 07 (అఖండ భూమి న్యూస్):** వ్యవసాయ శాఖ అధికారులు ప్రతి ఎకరం సాగుభూమిని, సాగు చేయని భూమిని కూడా ఈ పంట లో నమోదు చెయ్యాలని క్షేత్రస్థాయి సిబ్బందికి ఆదేశాలు ఇచ్చారు. అయితే ఇంకా కొన్ని గ్రామంలో పంట నమోదు నత్తనడకన సాగుతుందని, పంట కావలసిన ఎరువులు, విత్తనాలు, కొనుగోలు కేంద్రాలు మొదలగునవి అంచనా వెయ్యటానికి పంట నమోదు తప్పనిసరి అని జగ్గంపేట సహాయ వ్యవసాయ సంచాలకులు గరిమెళ్ళ శ్రీనివాస్ పేర్కొన్నారు. డివిజన్లోని నాలుగు మండలాల్లో కొన్ని గ్రామాల్లో రైతులు స్పందించకపోవడంమే, సిబ్బంది కొత్తగా బదిలీ పై రావటమే, సర్వే నెంబర్లు సరిచేయకపోవడం వంటి కారణాలతో పంట నమోదు ఆలస్యమైంది ఇంతవరకు జగ్గంపేట సబ్ డివిజన్లోని మండలాలలో జగ్గంపేటలో 19437 ఎకరాలకు 16481 ఎకరాలు (84%) ,గండేపల్లి 21629 ఎకరాలకు 16667 ఎకరాలు (77%), ఏలేశ్వరం 9614 ఎకరాలకు 9363 ఎకరాలు (97%), పత్తిపాడు 20099 ఎకరాలకు 17212 ఎకరాలు (85%), పంట నమోదు పూర్తయింది ముందుగా వరి పంట నమోదుపై దృష్టి పెట్టమని అందుకే మొత్తం డివిజన్లో వరి 29,625 ఎకరాలకు 26,949 ఎకరాలు (90%) నమోదయిందని తెలిపారు. ఇందులో జగ్గంపేట మండలంలో జె కొత్తూరు, రాజపూడి, నరేంద్ర పట్నం గ్రామాల్లో నమోదు తక్కువగా ఉంది గండేపల్లిలో మురారి, సింగరం పాలెం తక్కువగా నమోదయింది పత్తిపాడు, ఏలేశ్వరం మండలాల్లో నమోదు బాగా జరిగిందన్నారు. గండేపల్లి మండలం లో మంగళవారం గద్దె శివరాం కుమార్ అనే రైతు కేఎన్ఎమ్ 12368 సన్నారకం సుమారు 20 ఎకరాలు మిషన్ కోత జరిపించారు. అందువలన రైతులు సిబ్బందికి పంట నమోదు కు సహకరించి త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ప్రస్తుతం జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఏర్పాటు చేస్తున్నట్లు సిబ్బందికి శిక్షణ తరగతులు జరుగుతున్నట్లు తెలిపారు.

## సగరపేట మోడల్ ప్రైమరీ స్కూల్ అభివృద్ధికి భూషణంగా రూ.50,000 విరాళంచ సేవా స్ఫూర్తికి చప్పట్లు!



**గోకవరం, అక్టోబర్ 07 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట మండలంలోని గుర్రంపాలెం గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న సగరపేట మోడల్ ప్రైమరీ స్కూల్ అభివృద్ధి దిశగా ఒక స్ఫూర్తిదాయకమైన సంఘటన చోటుచేసుకుంది. ఈ పాఠశాల విద్యార్థుల భవిష్యత్తు మెరుగుదలకు తమ వంతు సహకారంగా, రిటైర్డ్ డిప్యూటీ పేరా మెడికల్ ఆఫీసర్ పడాల వీర వెంకట సత్యనారాయణ రూ.50,000 విరాళం అందించారు. జగ్గంపేట మండలంలోని విద్యా రంగానికి తోడ్పడుతున్న జిల్లా యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ (యుటిఎఫ్) నాయకుడు పి.వి. మాస్టర్ చిన్నాన్న అయిన వీర వెంకట సత్యనారాయణ తన సొంత గ్రామమైన గుర్రంపాలెంలో పాఠశాల అభివృద్ధికి ఆర్థిక సహాయం చేయడం పట్ల స్థానికులు ప్రశంసలు కురిపించారు. మంగళవారం నాడు ఈ విరాళాన్ని ప్రధానోపాధ్యాయులు హరిబాబు ఆయన స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా స్కూల్ ఆవరణ ఉత్సాహభరిత వాతావరణంలో మారింది. విద్యా సేవను మహత్తరమైన సేవగా భావిస్తూ సత్యనారాయణ చేసిన ఈ దాతృత్వం పాఠశాలకు ఒక కొత్త ఉత్సాహాన్ని అందించింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా యుటిఎఫ్ కార్యదర్శి పరాల వీర వెంకట సత్యనారాయణ (పి.వి. మాస్టర్), ఉపాధ్యాయులు రామమూర్తి, దుర్గాభవాని, శిల్ప తదితరులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు. స్కూల్ అభివృద్ధికి దాతృత్వ హస్తం అందించిన పడాల వీర వెంకట సత్యనారాయణనకు అందరూ కృతజ్ఞతలు తెలిపారు. ఆయన సేవా భావం మరెందరికో స్ఫూర్తి కలిగించాలనే ఆకాంక్ష వ్యక్తమైంది. విద్య అంటే కేవలం పాఠాలు కాదు ౧ భవిష్యత్తును మలచే శక్తి. దానిని బలపరిచే దాతలు నిజమైన మహానుభావులు!"

## నాతవరం మండలంలో ఘనంగా నల్లగొండ అమ్మవారి పండగ



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం అక్టోబర్ 07 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో తాండవ మాధవ నగరం గంటా వారి కొత్తగూడెం నాతవరం గుమ్మడి గొండ పరిసర గ్రామాలలో మంగళవారం శ్రీశ్రీశ్రీ నల్లగొండ అమ్మవారి పండగ ఘనంగా నిర్వహించారు అమ్మవారికి దేవాలయములు వద్ద వేకువ జామునే అభిషేకములు పూజలు ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించారు అనంతరం భక్తుల దర్శనార్థం ఆలయముల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు అనంతరం అమ్మవారి సంబరం గ్రామపరవీధుల్లో నుండి సాంస్కృతిక ఆధ్యాత్మిక కార్యక్రమాలు భజనలు కోలాటములు పౌరాణిక వేషధారణలతో జన రంజికమైన కార్యక్రమములతో విద్యుత్ కాంతులతో మందు గుండి సామాగ్రితో భక్తులు పసుపు కుంకుమ పట్టుకొని ఊరేగింపుగా వెళ్లి అమ్మవారి కి మ్రొక్కులు చెల్లించుకుని అమ్మవారి ప్రసాదం స్వీకరించి అమ్మవారి ఆశీస్సులు పొందారు ఈ కార్యక్రమాలు గ్రామ పెద్దలు గ్రామ ప్రజల సహాయ సహకారంతో జరిగాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు

## ఆదివాసీ గర్వవనిత గోండు బొబ్బిలి కొమరం భీంకు ఘన నివాళి ఆయన స్ఫూర్తిని కొనసాగిద్దాం అని పిలుపునిచ్చిన ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్!





**రంపచోడవరం, అక్టోబర్ 07 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం, దేవీపట్నం మండలం, దేవారం గ్రామపంచాయతీ పరిధిలోని పోతవరం గ్రామంలో ఆదివాసీ సమాజం ఘనంగా నిర్వహించిన గోండు బొబ్బిలి కొమరం భీం 85వ వర్ధంతి కార్యక్రమం దేశభక్తి వాతావరణంలో జరిగింది. ఈ సందర్భంగా ఏపీ ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ గారు కొమరం భీం చిత్రపటానికి పూలమాలలు అర్పించి ఆయనకు గౌరవప్రదంగా నివాళు లర్పించారు. ఆ అనంతరం మాట్లాడుతూ ౧ కొమరం భీం నిజమైన ధీరుడు, నిజమైన ప్రజానాయకుడు. ఆయన 'జల్-జంగిల్-జమీన్' అనే నినాదంతో ఆదివాసుల హక్కుల కోసం, భూమి, నీరు, అడవి, సహజ వనరులపై సర్వహక్కులు ఆదివాసులకే చెందాలని గర్జించారు. నైజాం పాలనకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. అల్లూరి సీతారామరాజులా, కొమరం భీం కూడా స్వాతంత్ర్యానికి ప్రాణాలు అర్పించిన ఆదివాసీ యోధుడు" అని అన్నారు. తెల్లం శేఖర్ గారు నేటి ఆదివాసీ యువతకు పిలుపునిస్తూ మన హక్కుల కోసం పోరాడిన మహానుభావుల స్ఫూర్తిని మరిచిపోకూడదు. నేటి తరానికి కొమరం భీం ఆదర్శం. ఆయన చూపిన మార్గంలో నడవడం ద్వారానే నిజమైన సామాజిక న్యాయం సాధ్యం అవుతుంది" అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ హక్కుల ఉద్యోగాల సాధన కమిటీ మండల ప్రధాన కార్యదర్శి చవలం విద్యాసాగర్ మాట్లాడుతూ ఈ నెల 13న జరగబోయే చలో రంపచోడవరం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి. ఆదివాసీ ప్రత్యేక %ణజా% కోసం మనమందరం ఏకతాటిపైకి రావాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తుర్రం జగదీశ్ దొర, కొమరం వెంకటేశ్వర్లు దొర, మడకం రామకృష్ణ దొర, తుర్రం వీరాయమ్మ, గ్రామ కమిటీ ట్రెజరర్ కారం శ్రీనివాసు దొర, మడకం వెంకటేష్ దొర, కుంజం రామకృష్ణ దొర, తుర్రం బాలు దొర, చవలం వెంకాయమ్మ, తాటి గంగాభవాని, తెల్లం కామన్న దొర, చవలం పోశమ్మ, తుర్రం గౌరి సాహితి, తుర్రం శిరీష తదితరులు పాల్గొన్నారు. పల్లె వాతావరణంలో ఉత్సాహభరితంగా సాగిన ఈ కార్యక్రమంలో కొమరం భీం త్యాగాల పునస్మరణతో పాటు, ఆదివాసీ హక్కుల సాధనపై చర్చలు జరిగాయి. కార్యక్రమం మొత్తం ఆదివాసీ సాంప్రదాయ నృత్యాలు, నినాదాలు, పల్లె సంగీతంతో గంభీరంగా సాగింది. "కొమరం భీం స్ఫూర్తి జీవం %-% ఆదివాసుల గర్వగాథ నిత్యం నిలవాలి!"

## "సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిపై దాడి కాదు ఇది దేశం, రాజ్యాంగం మీద దాడి!" ౧ గోకవరం దళిత సంఘాల ఆగ్రహ దీక్ష, తీవ్ర హెచ్చరికలు!

**గోకవరం, అక్టోబర్ 07:(అఖండ భూమి న్యూస్)** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం దేశ సర్వోన్నత న్యాయస్థానం ౧ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్. గవాయ్ పై నిన్న జరిగిన దాడి యత్నం దేశవ్యాప్తంగా తీవ్ర ఆగ్రహాన్ని రేపింది. ఈ నేపథ్యంలో గోకవరం మండల కేంద్రంలో దళిత సంఘాలు గట్టిగా స్పందిస్తూ ౧ "ఇది కేవలం ఒక వ్యక్తిపై దాడి కాదు%ొ% దేశం మీద, రాజ్యాంగంపై, న్యాయవ్యవస్థపై చేసిన దాడి" అంటూ ఘోర నిరసన తెలిపారు. గోకవరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట దళిత సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం జరిగింది. "జస్టిస్ గవాయ్ గారిపై దాడి %-% దేశ ప్రజల గౌరవంపై దాడి" అంటూ నినాదాలు మార్మోగాయి. "రాజ్యాంగం అవమానింపబడింది" %-% దళిత నాయకుల ఆవేదన ధర్నాలో పాల్గొన్న దళిత సంఘాల నాయకులు, యువజన సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ %- సుప్రీంకోర్టు అనేది ప్రజాస్వామ్యానికి కాపలాదారు. అక్కడే కూర్చున్న ప్రధాన న్యాయమూర్తిపై షూ విసరడం అనేది రాజ్యాంగాన్ని అవమానించడం లాంటిదే. ఇది భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఒక నల్ల రోజుగా నిలిచిపోతుంది" అని ఆవేదన వ్యక్తం చేశారు.

**అదే విధంగా,**

జస్టిస్ బి.ఆర్. గవాయ్ దళిత సమాజానికి చెందిన వారు కావడం వల్లే కొందరు మతవాదులు, కులవాదులు అసహనం వ్యక్తం చేస్తున్నారని స్పష్టంగా తెలుస్తోంది. ఇది కుల అహంకారం





కాకపోతే ఏమిటి?" అని ప్రశ్నించారు. "దళితుడిని గౌరవించకపోవడం రాజ్యాంగాన్ని అవమానించడమే" నాయకులు మరింతగా మండిపడుతూ ఇలాంటి దుశ్చర్యలు సనాతన ధర్మం పేరుతో సమాజంలో విభేదాలు సృష్టించే ప్రయత్నాలే. కులాలు, మతాల మధ్య వ్యత్యాసాలు పెంచుతూ ప్రజల మధ్య అసహనం పెంచుతున్నారు. ఇలాంటి చింతన దేశ ఐక్యతకు ముప్పు" అన్నారు. వారు హెచ్చరిస్తూ జస్టిస్ గవాయ్ దళితుడు కాబట్టే ఈ దాడి జరిగిందని మేము భావిస్తున్నాం. ఇకపై ఎవ్వరైనా ధర్మం, కులం పేరుతో దళితులపై లేదా ఇతర మతాలపై దాడులు చేస్తే, దేశవ్యాప్తంగా తీవ్ర ఉద్యమాలు తప్పవు. ఇది ఒక హెచ్చరిక మాత్రమే!" అని అన్నారు. "సనాతన ధర్మం అంటే విభజన కాదు, సమానత్వం కావాలి" దళిత సంఘాల ప్రతినిధులు సనాతన ధర్మంలో ఉన్న తేడాలు, అసమానతలపై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. సనాతన ధర్మం పేరు చెప్పి ప్రజల మధ్య విద్వేషం రేపితే, ఆ ధర్మం ప్రజల మనసుల్లో నిలవదు. సమానత్వం నేర్పిన బుద్ధ, అంబేద్కర్ మార్గం మాత్రమే దేశ భవిష్యత్తును కాపాడగలదు" అని పేర్కొన్నారు ధర్నా కార్యక్రమంలో స్థానిక దళిత సంఘాల నాయకులు, సామాజిక కార్యకర్తలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని నినాదాలతో గోకవరం వీధులను మార్మోగించారు. ముగింపులో ఒక గట్టి సందేశం జస్టిస్ గవాయ్ పైన దాడి అంటే న్యాయవ్యవస్థపై దాడి. న్యాయం అంటే అందరికీ సమానంగా ఉండాలి. దేశం మొత్తాన్నే కదిలించే ఈ ఘటనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి" అని నాయకులు కోరారు.

## దసరా మహోత్సవాల్లో దాతృత్వం పరిమళం రెండు ఆలయాలకు ?2.5 లక్షల విరాళం ప్రకటించిన విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు!







**గోకవరం, అక్టోబర్ 07 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం గ్రామంలో దసరా నవరాత్రి ఉత్సవాలు భక్తి, భరితమైన వాతావరణంలో కొనసాగుతున్నాయి. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామ సేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు రెండు ఆలయాల్లో నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమాల్లో పాల్గొని, మొత్తం రూ.2.5 లక్షల విరాళాన్ని ప్రకటించారు.

**డ్రైవర్స్ కాలనీలో దుర్గమ్మ ఆలయ కార్యక్రమం**

గోకవరం గ్రామంలోని డ్రైవర్స్ కాలనీ దుర్గమ్మ అమ్మవారి ఆలయం వద్ద దసరా మహోత్సవాల సందర్భంగా భక్తులు విస్తృతంగా పాల్గొన్న అన్న సమారాధన కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన కంబాల శ్రీనివాసరావు ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు ఘన స్వాగతం పలికారు. అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించి, స్వయంగా భక్తులకు వడ్డించిన ఆయన, దసరా ఉత్సవాలు మన సాంప్రదాయానికి ప్రతిబింబం. ఈ వేడుకలలో భక్తుల భాగస్వామ్యం మన సమాజ ఐక్యతకు చిహ్నం" అని పేర్కొన్నారు. దీనిలో భాగంగా ఆయన లైటింగ్, పడిపూజ, అన్న సమారాధన కార్యక్రమాల కోసం రూ.2,50,000 విరాళాన్ని ప్రకటించారు. ఇప్పటికే మొదటి విడతగా రూ.1,00,000 విరాళం అందజేసిన ఆయన, రెండో విడతగా రూ.1,50,000 చెక్కును ఆలయ కమిటీ సభ్యులకు మంగళవారం అందజేశారు.

**వీరభద్రుని గద్దెలో కనకదుర్గమ్మవారి కార్యక్రమం**

అలాగే గోకవరం గ్రామంలోని వీరభద్రుని గద్దెలోని శ్రీ కనకదుర్గమ్మ ఆలయం వద్ద కూడా దసరా నవరాత్రి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. మంగళవారం జరిగిన అన్న సమారాధన కార్యక్రమంలో కంబాల శ్రీనివాసరావు పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన ఆలయ అభివృద్ధి కోసం రూ.2,00,000 విరాళాన్ని ప్రకటించారు. మొదటి విడతగా రూ.1,00,000 చెక్కును కమిటీ సభ్యులకు అందజేశారు.

**భక్తి, దాతృత్వం కలయిక**

ఇరుఆలయాల్లోనూ భక్తులు, మహిళలు, యువత ఉత్సాహంగా పాల్గొని భక్తి గీతాలు ఆలపించారు. కంబాల శ్రీనివాసరావు సేవా మనసుకు భక్తులు, కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన దాతృత్వం ఇతరులకూ ఆదర్శంగా నిలుస్తుందని వారు అభినందించారు. ఈ కార్యక్రమాల్లో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, ఆర్యవైశ్య సంఘ పెద్దలు, కాలనీ పెద్దలు, మహిళా భక్తులు, యువత తదితరులు పాల్గొన్నారు. భక్తి ఉన్న చోట దాతృత్వం స్ఫురిస్తుంది %-% సమాజ సేవే నిజమైన దేవసేవ" అని కంబాల శ్రీనివాసరావు చెప్పిన సందేశం భక్తులను ప్రభావితం చేసింది.

## చమ్మచింత మహిళా శక్తి ఆధ్వర్యంలో అగరబత్తుల తయారీ

ఆవిష్కరించిన జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర



**నాతవరం అక్టోబర్ 07 (అఖండ భూమి న్యూస్):** నాతవరం మండలం మాధవనగరం గ్రామంలో శ్రీనల్లకొండమ్మ పండుగ సందర్భంగా చమ్మచింత మహిళా శక్తి ఆధ్వర్యంలో మహిళలు స్వయంగా ఆర్గానిక్ అగరబత్తులను తయారు చేశారు. ఈ అగరబత్తుల ప్రొడెక్ట్ ను జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ రాజాన వీరసూర్యచంద్ర ముందుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ఈ ప్రొడక్ట్ ను ఆవిష్కరించారు. అనంతరం భక్తులకు స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ మహిళలు స్వయంగా ఆర్గానిక్ అగరబత్తుల తయారు చేసి పంపిణీ చేయడం హర్షణీయమన్నారు. ప్రభుత్వపరంగా వీరికి అవసరమైన రుణాలు అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చమ్మచింత శ్రేయోభిలాషి నానాజీ, ఆలయ ధర్మకర్త కూనిశెట్టి జోగురాజు, మహిళలు అనూష, సుజాత, తులసి, ధనలక్ష్మీ, మేరీ తదితరులు పాల్గన్నారు

## హంజా యోస్రి పుట్టినరోజు సందర్భంగా సన్ జో మానసిక వికలాంగుల ఆశ్రమంలో అన్నదానం



**యర్రగొండపాలెం అక్టోబర్ 07 (అఖండ భూమి న్యూస్):** ఈజిప్ట్ దేశానికి చెందిన అయేషా సలీం తన అల్లుళ్ల హంజా యోస్రి (కవల పిల్లలు) పుట్టినరోజు సందర్భంగా ఎర్రగొండపాలెం సమీపంలోని మాచర్ల రోడ్డులో గల సన్ జో మానసిక వికలాంగుల ఆశ్రమంలోని దివ్యాంగులకు భోజన విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని విజయవాడకు చెందిన కలర్స్ గ్రూప్ (1977%-%78 యస్ యస్ సి బ్యాచ్) సభ్యుడు షేక్ అబ్దుల్ గఫార్ సమన్వయం చేశారు. ఆయన పరిచయస్తురాలు అయేషా సలీం ఈ పుణ్యకార్యానికి ముందుగ్కు వచ్చారని తెలిపారు. కలర్స్ గ్రూప్ సభ్యులు షేక్ అతహర్ భాష, తుమ్మలపల్లి సుబ్బారావు, జ్యోతి ప్రసాదరావు, ఇ. వెంకట్రామయ్య, రియాజ్, జార్జి తదితరులు పాల్గొని భోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. పుట్టినరోజు జరుపుకున్న కవలలు హంజా, యోస్రి లకు శు భాకాంక్షలు తెలుపుతూ, ఆశ్రమ నిర్వాహకుడు సుజిత్ మరియు దివ్యాంగులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

# పోడు భూములపై న్యాయం కావాలి!" జాతీయ షెడ్యూల్ తెగల కమిషన్ ముందు ఆవేదన వ్యక్తం చేసిన రెడ్డిగూడెం ఆదివాసులు





**రంపచోడవరం, అక్టోబర్ 07 (అఖండ భూమి న్యూస్):** (బుటాయిగూడెం మండలం) రెడ్డిగూడెం "మా పూర్వీకుల కాలం నుండి సాగుచేస్తున్న పోడు భూములు మా జీవనాధారం అవే ఇప్పుడు మాకు దూరమయ్యాయి!" ౹ ఈ వేదనను జాతీయ షెడ్యూల్ తెగల కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ ముందు కన్నీటి కళ్ళతో వెల్లడించారు రెడ్డిగూడెం గ్రామ ఆదివాసులు. కోట రామచంద్రపురం ఐటిడిఏ పరిధిలోని పలు ఆదివాసి గ్రామాల పర్యటనలో భాగంగా ఢిల్లీ నుండి విచ్చేసిన కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ సోమవారం రెడ్డిగూడెం గ్రామాన్ని సందర్శించారు. గ్రామ ప్రజల విన్నపాలు, ఫిర్యాదులను ప్రత్యక్షంగా విన్న ఆయన మంగళవారం నాడు గ్రామ పరిసరాల్లోని పోడు భూములను స్వయంగా పరిశీలించారు. మా పూర్వీకుల భూములను దోచేశారు" ౹ గ్రామస్తుల ఆవేదన గ్రామస్థులు కమిషన్ సభ్యుడికి వినతిపత్రం అందజేస్తూ తెలిపారు "మా పెద్దల కాలం నుండి, సుమారు 1980 సంవత్సరం నుండి ఈ పోడు భూములను సాగుచేస్తున్నాం. మాకు ఉన్న కొద్దిపాటి సొంత భూములు కొవ్వాడ రిజర్వాయర్‌లో మునిగిపోయాయి. ఇప్పుడు మాకు ఉన్న జీవనాధారం ఈ పోడు భూములే. కానీ, ఇటీవల ఐటిడిఏ, ఫారెస్ట్, పోలీస్ అధికారులు కలిసి మాపై దౌర్జన్యం చేసి భూముల నుండి బలవంతంగా గెంటివేశారు. పంట తోటలను నరికి వేసి, మామిడి, జీడి తోటలను ధ్వంసం చేశారు. అంతేకాక మాపై కేసులు నమోదు చేసి జైల్లో కూడా పెట్టించారు." ఆదివాసులపై దౌర్జన్యం అంగీకారయోగ్యం కాదు" కమిషన్ హెచ్చరిక ఈ విన్నపాలను ఆవేదనతో విన్న జాతీయ షెడ్యూల్ తెగల కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ ౹ ఆదివాసులు సాగుచేస్తున్న భూములను బలవంతంగా లాక్కోవడం, పంటలను నాశనం చేయడం అత్యంత బాధాకరం. ఇటువంటి చర్యలను కమిషన్ తీవ్రంగా పరిగణిస్తుంది. ఆదివాసులపై అన్యాయం జరిగితే, సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తప్పవు" అని హెచ్చరించారు. అదేవిధంగా, రెడ్డిగూడెం గ్రామ ఆదివాసుల సమస్యను త్వరితగతిన పరిష్కరించేలా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. భూములు కోల్పోయిన కారణంగా ప్రస్తుతం అనేకమంది కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని ఆయన విచారం వ్యక్తం చేశారు. కృతజ్ఞతలు తెలిపిన ఆదివాసీ నేతలు కమిషన్ సభ్యుడు న్యాయం చేస్తానని హామీ ఇచ్చినందుకు రెడ్డిగూడెం గ్రామస్తులు, ఆదివాసి సంక్షేమ పరిషత్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. తదుపరి గ్రామస్థులతో సమావేశంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ నాయకులు మాట్లాడుతూ ౹ ఎన్ని ఆటంకాలు ఎదురైనా, ఆదివాసుల హక్కుల కోసం మా పోరాటం ఆగదు. న్యాయం జరిగే వరకు ఆదివాసి సంక్షేమ పరిషత్ అండగా ఉంటుంది" అన్నారు.

**సమావేశంలో పాల్గొన్న ప్రముఖులు**

కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు కాకి మధు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను, రాష్ట్ర ఉపాధ్యక్షులు వంతల నాగేశ్వరరావు, తెల్లం లక్ష్మణరావు, పూసం శ్రీను, రవ్వ బసవరాజు, కేరం వెంకటేశ్వరరావు, కోపల లచ్చిరెడ్డి, వేట్ల పెంటమ్మ, దుర్గమ్మ, పట్ల రమేష్ రెడ్డి, దుర్గారెడ్డి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. కుంజా శ్రీను ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి (?? 7995036822)

# కూటమి ప్రభుత్వం వచ్చి న్యాయం చేసిందని, ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు నాయకత్వంలో ముందుండి నడిపించడం వలన మంచి అగ్రిమెంట్ చేసుకోగలిగామని కితాబ్ ఇచ్చిన కార్మిక సంఘాలు...

## భరత్ నీలా సూట్ కేసులు గురించి ఆలోచించను
## కార్మికుల బాగుండాలని చూస్తా - ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు




**రాజమహేంద్రవరం, అక్టోబర్ 07 (అఖండ భూమి న్యూస్):** గడిచిన ఆరు సంవత్సరాలుగా పేపరుమిల్లు కార్మికుల నిరీక్షణకు మంచి అగ్రిమెంట్ లభించి, వారి జీవితాల్లో వెలుగులు వచ్చాయని రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. ఇది కూటమి ప్రభుత్వ విజయమని గర్వంగా చెబుతున్నామన్నారు. పేపర్ మిల్లు కార్మికులకు నూతన వేతన ఒప్పందం కుదిరిన నేపథ్యంలో పేపర్ మిల్లు యూనియన్ నాయకులు, కార్మికులు మంగళవారం ఉదయం స్థానిక తిలక్ రోడ్డులోని ఎమ్మెల్యే కార్యాలయంలో సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ని కల్సి ధన్యవాదములు తెలియజేసారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వాసు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం కార్మికుల శ్రేయస్సు కంటే వారి స్వలాభమే చూసుకున్నారని, ప్యాకేజిపై ఉన్న శ్రద్ధ కార్మికుల వేతన ఒప్పందంపై చూపించలేదని వ్యాఖ్యానించారు. తరచూ కార్మికులు తమకు జరుగుతున్న అన్యాయంపై వివరించినపుడు తెలుగుదేశం పార్టీని, టీఎన్టియుసిని నమ్మాలని, తప్పకుండ తాము అధికారంలోకి వచ్చాక మంచి అగ్రిమెంట్ చేసి, న్యాయం చేస్తామని చెప్పామని ఎమ్మెల్యే వాసు గుర్తుచేసారు. తమపై విశ్వాసం ఉంచి తమను గెలిపించి, వైసిపి వాళ్ళను ఇంట్లో కూర్చోబెట్టారని ఆయన అన్నారు. ఇచ్చిన హామీ మేరకు కూటమి అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి కార్మికులకు న్యాయం చేయడానికి ప్రయత్నం చేస్తున్నామని, పరంపరంలో నష్టపోయినవారికి న్యాయం చేశామని, కార్మికులకు అన్యాయం చేసినవారిపై కేసులు కట్టించామని ఆయన అన్నారు. ఇంత చేస్తున్నా సరే, ఎప్పుడూ గొప్పలు చెప్పుకోలేదని, వైసిపి విమర్శలకు జవాబు ఇవ్వకుండా, పనిచేసి చూపించి నోరు మూయించామని ఎమ్మెల్యే వాసు అన్నారు. పర్మినెంట్ కార్మికుల మొదలుకుని కాంట్రాక్ట్ కార్మికుల వరకు అందరికీ న్యాయం జరిగేవిధంగా మంచి అగ్రిమెంట్ చేయించగలిగామని ఎమ్మెల్యే వాసు అన్నారు. తాము చేసిన ప్రయత్నానికి ఎంపీ పురందేశ్వరి, మంత్రి కందుల దుర్గేష్, అధికారులు, కూటమి నాయకులు, కార్మికులు అందరూ సహకరించారని అలాగే మేనేజిమెంట్ దిగిరాకపోయేసరికి సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లినప్పుడు అధికారులతో కమిటీ వేసి సమస్య పరిష్కారం అయ్యేలా చేశామని ఆయన వివరించారు. అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ 15ఈనెలల కాలంలో పేపరు మిల్లు గేటు దగ్గర ఆందోళనలు జరుగుతుంటే, మాజీ ఎంపీ భరత్ అక్కడకు ఎందుకు రాలేదని ఆయన ప్రశ్నించారు. 'నీవు సూట్ కేసులు గురించి ఆలోచించావు .. నేను కార్మికుల బాగుండాలని చూసా. కార్మికులకు ఏమిచేయాలో తెలుసుకు కాబట్టే నిన్ను ఇంట్లో కూర్చోబెట్టారు. కూటమిని గెలిపించారు... నీ అసమర్ధత వలన అగ్రిమెంట్ చేయలేదని ఒప్పుకోవాలి' అని భరత్ నుద్దేశించి ఎమ్మెల్యే వాసు వ్యాఖ్యానించారు. ఆఖరికి అగ్రిమెంట్ అవుతుంటే, వైసిపి వాళ్ళు మోకాలడ్డారని ఆయన విమర్శించారు. నేను లేని రాజమహేంద్రవరం ఏమైపోతుందోనని భరత్ ఊహించుకున్నప్పటికీ ఇప్పుడు రాజమహేంద్రవరం చాలా బాగుందని ఆయన చురకలంటించారు. మిల్లులో 4000మంది కార్మికులుంటే అందులో తన ఓటర్లు ఎంతమంది ఉంటారన్నది భేరీజు వేసుకుకోండా అందరికీ న్యాయం చేయాలని చూశానని ఎమ్మెల్య్ వాసు అన్నారు. అగ్రిమెంట్ ఆలస్యం కారణంగా కార్మికులు కడుపుమంటతో కేకలు వేస్తుంటే, నిస్సహాయతకు మదన పడ్డానని ఆయన గుర్తుచేసుకున్నారు. మొత్తానికి బాగా నలిగిపోయినప్పటికీ కార్మికులందరికీ న్యాయం చేయగలిగామన్నారు. కోట్లు దోచుకున్నవాళ్ళు వాళ్లకి ఇచ్చాం, వీళ్లకు ఇచ్చాం అంటూ నిస్సిగ్గుగా తప్పు ఒప్పుకోకుండా తిరుగుతున్నారని, అయితే అన్నిరోజులు ఒకలా ఉండవని ఆయన అన్నారు. యాజమాన్యం మొండి వైఖరితో ఉన్నప్పటికీ కార్మికులే తమకు ముఖ్యమని వ్యవహరించామని, అదేవిధంగా పరిశ్రమలు ఉండాలని ఆలోచన చేశామని, ఎక్కడా ప్యాకేజి కోసం చూడలేదని ఎమ్మెల్యే వాసు స్పషం చేసారు. కార్మికులకు అన్నివేళలా మా కుటుంబం అండగా ఉంటుందని పునరుద్ఘాటించారు.

**ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెల్పిన కార్మిక నాయకులు...**

కార్మిక నాయకులు మాట్లాడుతూ 5సంవత్సరాలకు పైగా ఎన్నికలు, అగ్రిమెంట్ లేకపోవడంతో కూటమి ప్రభుత్వ దృష్టికి తెచ్చామని ఎమ్మెల్యే వాసు ఎంపీ పురందేశ్వరి, మంత్రి కందుల దుర్గేష్ తదితరులు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళి సహకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. విజయవాడలో జరిగిన అగ్రిమెంట్ లో కార్మికులకు 5800జీతం, కాంట్రాక్ట్ కార్మికులకు 55రూపాయలు జీతం పెంచారని తెలిపారు. ఎన్నాళ్ళనుంచో చూస్తున్న అగ్రిమెంట్ చేసి 4000కార్మిక కుటుంబాల్లో వెలుగులు నింపినందుకు కూటమి ప్రభుత్వానికి కార్మికుల తరపున ధన్యవాదాలు తెలిపారు. గత ఐదేళు ్లగా కార్మికులు చాలా బాధలు పడ్డారని, కూటమి ప్రభుత్వం వచ్చి న్యాయం చేసిందని, ముఖ్యంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు నాయకత్వంలో ముందుండి నడిపించడం వలన మంచి అగ్రిమెంట్ చేసుకోగలిగామని అన్నారు. ఏలూరులో కాపీ ఇచ్చారని, 11యూనియన్లు సంతకాలు పెట్టాయని తెలిపారు. మీడియా సమావేశంలో టిడిపి నాయకులు కాశీ నవీన్ కుమార్, మజ్జి రాంబాబు, వర్రే శ్రీనివాసరావు, నక్కా చిట్టిబాబు, ఉప్పులూరి జానకి రామయ్య, కొయ్యల రమణ, బుడ్డిగ రవి, దుత్తరపు గంగాధర్, అధిక సంఖ్యలో పేపర్ మిల్లు నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# పెదవలసలో రెల్లి కులస్తుల గృహాలు తొలగింపు




## ఓట్లు వేసేందుకే పనికొస్తామా అంటూ
## రెల్లిలు ఆందోళన

కొయ్యూరు (జీకే వీధి) అల్లూరి జిల్లా అక్టోబర్ 07 (అఖండ భూమి న్యూస్): గత ఐదు తరాలుగా ఏజెన్సీ ప్రాంతాన్ని నమ్ముకొని జీవనం సాగిస్తున్న తమ కుటుంబాలను అర్ధాంతరంగా తరలిపొమ్మనడం ఎంతవరకు న్యాయమని రెల్లి కులానికి చెందిన బాధిత కుటుంబీకులు వేడుకుంటున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి మండలం పెదవలస గ్రామంలో తాత ముత్తాత తండ్రుల కాలం నుండి గత ఐదు తరాలుగా స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని చిరు వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న ఎస్సీ కులస్తులమైన తమను ఏజెన్సీ ప్రాంతంలో ఉండడానికి వీల్లేదు తరలిపొండి అంటూ.. తరిమేయాలని చూడటం న్యాయమా అని ప్రశ్నిస్తున్నారు. ఇటీవల ఏజెన్సీ ప్రాంతంలో జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా తమ ఇళ్ళను కోల్పోయినప్పటికీ మిగిలిన సగం ఇళ్లలోనే జీవనం సాగిస్తున్నామని పెదవలస గ్రామంలో నివాసం ఉంటున్న బాధిత కుటుంబాలవారు పేర్కొన్నారు. తరతరాలుగా ఇక్కడే ఉంటూ ఆధార్ కార్డు రేషన్ కార్డు ఓటర్ కార్డు అన్ని ఇక్కడే కలిగా ఉన్న తమను ఇప్పుడు అర్ధాంతరంగా గ్రామం విడిచి పొమ్మంటే ఎలా అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాము గ్రామంలో ఉండటం గ్రామస్తులు ఎవరికీ అభ్యంతరం లేనప్పటికీ కొద్దిమంది ప్రోద్భలంతో తమను వెళ్ళగొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రహదారి చెంతన తాము ఉండడం ఇష్టం లేకపోతే పునరావాసం కల్పించి అక్కడికే తరలించాలని, ఈ విషయమై జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారులు దృష్టి సారించి తమకు న్యాయం చేయాలని బాధిత దళిత కుటుంబాల మహిళలు వేడుకుంటున్నారు. ఏజెన్సీ ప్రాంతమైనప్పటికీ తరతరాలుగా ఈ ప్రాంతాన్ని నమ్ముకొని జీవనం సాగిస్తున్న దళితులను గిరిజనేతరులనే నెపంతో కొందరు తరిమేయాలని చూడటం సమంజసం కాదని ఉమ్మడి విశాఖ జిల్లా రెల్లి సంఘం అధ్యక్షుడు ఎర్రంశెట్టిద. అప్పన్న బాబు పేర్కొన్నారు. ప్రభుత్వమే వారికి పునరావాసం కల్పించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# స్నేహదీప్తి, చంద్రశేఖర్ వివాహ మహోత్సవానికి వెళ్లి నూతన వధూవరులను ఆశీర్వదించిన దేవలూటి శంకర్



**మార్కాపురం అక్టోబర్ 07 (అఖండ భూమి న్యూస్):** ఏలూరు పట్టణంలో శ్రీ సూర్య కన్వెన్షన్ హాల్ లో జరిగిన స్నేహితులు శ్రీ వెంకట సుభాష్ రాష్ట్ర నాయకులు గారి కుమార్తె స్నేహదీప్తి, వరుడు సాయి చంద్రశేఖర్ ల వివాహ మహోత్సవానికి వెళ్ళి నూతన వధూవరులను "రజక విద్యా సేవ సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ %డ% తెలంగాణ రాష్ట్రాల అధ్యక్షులు దేవలూటి శంకర్ ఆశీర్వదించారు". .శంకర్ తో పాటు వీర్లపాటి విజయలక్ష్మి %ళి% తెనాలి %రి% , మరియు లక్ష్మి %ళి% తెనాలి %రి% తదితరులు ఈ వివాహానికి హాజరై నూతన వధూవరును ఆశీర్వదించినవారిలో ఉన్నారు.

# జనార్ధన స్వామి ఆలయానికి ఏసీ బహుకరణ.



**ఆలమూరు, అక్టోబర్ 7( అఖండ భూమి న్యూస్):** ఆలమూరులో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత నవ జనార్ధన స్వామి ఆలయానికి రూ. 65 వేల విలువ గల ఏసీ ని బహూకరించారు. ఆలయ గర్భాలయంలో ఏసీ లేకపోవడానికి గుర్తించిన పెనికేరు గ్రామానికి కి చెందిన అంగర శ్రీనివాసచార్యులు (రిటైర్డ్ హెచ్ ఎం) ఆలయానికి ఏసి బహుకరించాలని రూ 65,000/ల తో ఏసి కొనుగోలు చేసి మంగళవారం ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు, ఆలయ కార్యనిర్వహణాధికారి బి నరేంద్ర కుమార్ లకు అందజేశారు. ఆలయానికి ఏసి బహుకరించిన శ్రీనివాసాచార్యులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు అంగర భగవాన్ ఆచార్యులు ఆలయ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు బొబ్బా రాంబాబు, అయినవిల్లి శ్రీనివాస్, ఏలూరు బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# వాతంగి గ్రామంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా




**రంపచోడవరంనియోజకవర్గం, అక్టోబర్ 07 (అఖండ భూమి న్యూస్):** రాజవొమ్మంగి మండలంలోని వాతంగి గ్రామంలో మహర్షి వాల్మీకి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఆదివాసీ వాల్మీకి గిరిజన తెగ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, మహిళలు, యువతతో కూడిన వందలాది మంది భక్తులు కార్యక్రమానికి హాజరై మహర్షికి పుష్పాంజలి ఘటించారు. వేడుకలకు ప్రధాన అతిథిగా హాజరైన ఆదివాసీ వాల్మీకి సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి రాళ్లగడ్డ అర్జున్, వాల్మీకి మహర్షి జీవితం, ఆయన రచన "రామాయణం" ద్వారా సమాజానికి అందించిన స్ఫూర్తిదాయక సందేశాలను ప్రస్తావించారు. సమాజంలో సత్యం, ధర్మం, సేవా తత్పరత పట్ల మహర్షి చూపిన మార్గం నేటికీ అందరికీ మార్గదర్శకమని ఆయన పేర్కొన్నారు. స్థానిక సర్పంచ్ మరియు మాజీ ఎంపీపీ రెడ్డి రమణ మాట్లాడుతూ, వాల్మీకి మహర్షి ఆచరణ మన అందరికీ ఆదర్శం కావాలన్నారు. గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు వాల్మీకి స్ఫూర్తిని తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు శెట్టిపల్లి హనుమంతరావు, జుర్రా లక్ష్మయ్య, జమితి పెద్దిరాజు, అడ్డెల్తి చిన్నయ్య, భీమిరెడ్డి చిన్నారావు, బిమిరెడ్డి సత్యనారాయణ, తుంపాటి పెంటారావు, కతనపల్లి రాంబాబు తదితరులు పాల్గొని వాల్మీకి విగ్రహానికి పూలమాలలు సమర్పించారు. కార్యక్రమంలో వయోవృద్ధులు మరియు విశిష్ట సేవలు అందించిన గ్రామ పెద్దలను ప్రత్యేకంగా సన్మానించారు. మఠం విక్టోరియా ప్రమీల రాణి, చింతల క్రిస్టియనమ్మ, మద్దికొండ నిలవేణి, శెట్టిపల్లి నూకరాజు, రాజమణి దంపతులు, బల్లులు డేవిడ్ రాజు లకు పూలమాలలు, దూశాలు అందజేసి ఘన సత్కారం చేశారు. ఉద్యోగులు నక్కా యోహాను, కోటం కన్నయమ్మ, కొండబాబు దంపతులు, గ్రామ యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని వేడుకను విజయవంతం చేశారు. గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# ఆదివాసీ వాల్మీకి సంక్షేమ సంఘం %-% మరణించిన సభ్యుని కుటుంబానికి ఆర్థిక సాయం



**రంపచోడవరం నియోజకవర్గం, అక్టోబర్ 07 (అఖండ భూమి న్యూస్):** రాజవొమ్మంగి మండలంలోని అనంతగిరి గ్రామంలో నివసించిన స్వర్గీయ బిత్తరి మరిని రాజు గారి కుటుంబానికి ఆదివాసీ వాల్మీకి సంక్షేమ సంఘం ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం అందించింది. మరణించిన మరిని రాజు ఇటీవల వాల్మీకి సంఘంలో సభ్యత్వాన్ని నమోదు చేసుకున్నారు. సంఘ సభ్యత్వం పొందిన తర్వత ఆయన ఆకస్మిక మరణంతో కుటుంబం దుఃఖంలో మునిగిపోయింది. ఈ నేపథ్యంలో ఆదివాసీ వాల్మీకి జిల్లా సంక్షేమ సంఘం తరపున సంఘ నాయకులు కుటుంబాన్ని పరామర్శించి, ఐదు వేల రూపాయల సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ౹ మన వాల్మీకి సమాజంలోని ప్రతి ఒక్కరి కష్టసుఖాల్లో సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. మరిని రాజు ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబానికి ధైర్యం, ఆదరణ లభించాలని దేవుడిని ప్రార్థిస్తున్నాం," అని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా వాల్మీకి ఉద్యోగుల సంఘం, జిల్లా వాల్మీకి సంక్షేమ సంఘం ప్రతినిధులు, స్థానిక నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొని కుటుంబసభ్యులకు సాంత్వన చెప్పారు. గ్రామ ప్రజలు ఈ కార్యక్రమాన్ని అభినందించారు. సమాజంలో సేవా దృక్పథంతో ముందుకు సాగుతున్న వాల్మీకి సంఘం ఈ కార్యక్రమం ద్వారా మరోసారి తమ సేవా తత్వాన్ని చాటింది.

# మడికి ఎంపిపి పాఠశాలకు జిల్లా స్థాయి స్వచ్ఛాంధ్ర అవార్డు



**ఆలమూరు, అక్టోబర్ 7( అఖండ భూమి న్యూస్):** స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి స్వచ్ఛాంధ్ర అవార్డు మండలంలోని మడికి ఎంపిపి పాఠశాలకు అవార్డు వచ్చినట్లు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు చిక్కాల సుహాసినిరాణి తెలియజేసారు. ఈమేరకు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కేంద్రమైన అమలాపురంలోని శ్రీ సత్యనారాయణ గార్డెన్స్ ఫంక్షన్ హాల్లో సోమవారం జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్‌కుమార్ చేతుల మీదుగా ఆమె అవార్డును అందుకున్నారు. జిల్లా స్థాయిలో మడికి ఎంపిపి పాఠశాలకు స్వచ్ఛాంధ్ర అవార్డు రావడం పట్ల స్కూల్లోని ఉపాధ్యాయులు, స్టూడెంట్స్ హర్షం వ్యక్తం చేశారు.

# రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలని పరామర్శించిన ఎరిక్షన్



**యర్రగొండపాలెం అక్టోబర్ 07 (అఖండ భూమి న్యూస్):** పెద్దారవీడు మండలం ఎస్ కొత్తపల్లి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన దోర్నాల మండలం రామచంద్రకోటకి చెందిన బొమ్మనబోయిన కొండల రాజు, ధనంకుల లక్ష్మయ్య భౌతిక కాయానికి మార్కాపురం ప్రభుత్వ ఆసుపత్రిలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు నివాళు లర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రభుత్వం తరపున వారి అండగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ కూటమి నాయకులు పాల్గొన్నారు.

# చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి పై చెప్పు విసరడం అమానుషం

## ఆమ్ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్‌బి యార్లగడ్డ శ్రీనివాస్
## సామాజిక కార్యకర్త అధికార్




**రాజమహేంద్రవరం అక్టోబర్ 07 (అఖండ భూమి న్యూస్):** న్యాయ పరిరక్షణ అనేది ప్రతి ఒక్కరికి సమానమేనని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ యార్లగడ్డ శ్రీనివాస్, సామాజిక కార్యకర్త అధికార్ అన్నారు. మంగళవారం రాజమండ్రి లో వారు విలేకరులతో మాట్లాడుతూ.... ఒక ప్రధాన న్యాయమూర్తి బెంచ్ పై ఉన్నప్పుడు కేసు విచారణ నిమిత్తం కూర్చున్న ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ ఢిల్లీ ప్రధాన అత్యున్నత న్యాయస్థానంలో ఈ సంఘటన చోటు చేసుకుందన్నారు. లాయర్ గా ఉన్న వ్యక్తి తన మతోన్మాదాన్ని ప్రేరేపించే విధంగా సంకేతాన్ని ఇవ్వడాన్నీ, సనాతన ధర్మం అంటూ కేకులు వేస్తూ బయటకు వెళ్లడాన్ని, ఒక టెర్రరిస్ట్ చర్యగానే చూడాలన్నారు. చీఫ్ జస్టిస్ పై దాడికి పాల్పడిన వ్యక్తి పై పూర్తి స్థాయిలో విచారణ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హైకోర్టు వ్యవస్థకు పూర్తి రక్షణ కల్పించాలని, మేధావులు ప్రజలందరూ ఈ రకమైన చర్యలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ దాడికి పాల్పడిన న్యాయవాది కి మద్దతు నిలిచిన ఎంతటి వారి నైనా సరే వారిపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

# బిక్షమయ్య గౌడును సన్మానించిన ఆలయ కమిటీ ఛైర్మన్




**ఆలేరు అక్టోబర్ 7. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా పాలేరు ఉప్పల్ కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ సిల్వర్ జూబ్లీ వేడుకలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడును ఆలయ కమిటీ చైర్మన్ బోట్ల పరమేశ్వర్ శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు కొలుపుల హరినాథ్, మదాని ఫిలిప్, ఆడెపు బాలస్వామి, రచ్చ రామ్ నరసయ్య, బేతి రాములు, సరాపు సంతోష్ కుమార్, పంతం కృష్ణ, జింకల రామకృష్ణ, సిరిగిరి సాగర్, గోరేమియా, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మా వెంకటస్వామి, ఆలయ కమిటీ పాలకవర్గ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు....

## రామాయణం రచించిన మహర్షి వాల్మీకి ఆదికవి ఈ మన జీవితానికి మార్గదర్శకం...




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 07 (అఖండ భూమి న్యూస్):** కలెక్టరేట్ కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహాకవి వాల్మీకి జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ చందర్ తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, "మహర్షి వాల్మీకి ఆదికవి, ఆయన రచించిన రామాయణం నిత్యనూతన గ్రంథం. ఆయన చూపిన సత్యం, ధర్మం, న్యాయం మార్గం ప్రతి మనిషి జీవనానికి మార్గదర్శకం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ, ట్రైని డిప్యూటీ కలెక్టర్ రవితేజ, కలెక్టరేట్ ఏవో, డిఎస్సీడీవో వెంకటేష్, డిఎం డబ్ల్యూ సతీష్ యాదవ్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జయరాజ్ , సహాయ బీసీ అభివృద్ధి అధికారి చక్రధర్ , నరేష్ , అశ్వాక్, జీవన్, శాంతయ్య, స్వామి, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్షన్ ఈసీ ఆదేశాల మేరకు ఈవీఎం గోడౌన్ తనిఖీ చేసిన కలెక్టర్...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 07 (అఖండ భూమి న్యూస్):** జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ జిల్లా కేంద్రంలో గల ఎలక్షన్ గోడౌన్ జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ విక్టర్ తో కలిసి సందర్శించి ఈవీఎంలను భద్రపరిచిన గదుల వద్ద రక్షణ చర్యలను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సాధారణ తనిఖీల్లో భాగంగా ఈరోజు ఇవిఎం గోడౌన్ సందర్శించి రక్షణ చర్యలను పరిశీలించడం జరిగిందని అన్నారు. అదేవిధంగా ఇవేం గోడౌన్లో సిసి కెమెరాలు 24 గంటలు పని చేసేలా చూడాలని, ఇసిఐ మార్గదర్శకాలు ప్రకారం నిరంతరం బందోబస్తు నిర్వహించాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి తాసిల్దార్ జనార్ధన్, ఎలక్షన్ డిటి తదితరులు పాల్గొన్నారు.

## పొన్నం తన వైఖరి మార్చుకోవాలి....



మాజీమంత్రి మోత్కుపల్లి సూచన....

**ఆలేరు అక్టోబర్ 7. (అఖండభూమి న్యూస్):** బాధ్యతాయుతమైన మంత్రి పదవిలో ఉండి, సాటి మంత్రుని అగౌరవపరిచే విధంగా మాట్లాడిన పొన్నం ప్రభాకర్ వైఖరి సరైంది కాదని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీమంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మోత్కుపల్లి నర్సింహులు అన్నారు. మంగళవారం నాడు ఆయన మాట్లాడుతూ పై అనుచితంగా మాట్లాడుతూ, దున్నపోతు వంటి పదజాలం ఉపయోగించడం మంత్రి స్థాయిలో ఉన్న పొన్నం మాట్లాడాల్సింది కాదని అన్నారు. ఒక సహచర మంత్రిని దూషించడం కేవలం వ్యక్తిగతంగా కాకుండా, దళిత సమాజాన్ని హేళన చేసే విధంగా ఉందని, ప్రజాస్వామ్యంలో ఇలాంటి వ్యాఖ్యలకు చోటు ఉండదు అని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యత బాధ్యతలు ఉన్న వ్యక్తి ప్రజలతో మర్యాదగా, బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఇతరులను అవమానించే భాష వాడడం వల్ల ప్రభుత్వానికి మచ్చ వస్తుందని ఈ సందర్భంగా హెచ్చరించారు. వెంటనే మంత్రి పొన్నం ప్రభాకర్ పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని పార్టీ నాయకత్వానికి సూచించారు. ఈ ఘటన ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర రాజకీయాలలో చర్చనీయంగా మారింది....

## గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న బూడిద....



**బొమ్మలరామారం అక్టోబర్ 7. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, బొమ్మలరామారం మండలంలోని కోమటికుంట తండాకు చెందిన బిఆర్ఎస్ నాయకులు శ్రీధర్ నాయక్ నూతనంగా నిర్మించుకున్న, గృహ ప్రవేశ కార్యక్రమానికి ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ కుటుంబ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రీధర్ నాయక్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

## సాయిబాబా ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న బిక్షమయ్య



**ఆలేరు అక్టోబర్ 7. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు పట్టణ కేంద్రంలోని శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయం వార్షికోత్సవ కార్యక్రమంలో ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబా కరుణాకటాక్షంతో నియోజకవర్గ ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం ఆలయ ట్రస్ట్ కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టు బోర్డు కమిటీ చైర్మన్, సభ్యులు, భక్తులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు....

## కేటీఆర్ కు దసరా శుభాకాంక్షలు తెలిపిన క్యామ



**ఆలేరు అక్టోబర్ 7. (అఖండభూమి న్యూస్):** విజయదశమి పర్వదినం సందర్భంగా మంగళవారం నాడు బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావును హైదరాబాదులోని జూబ్లీహిల్స్ లో గల ఆయన నివాసంలో భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి క్యామ మల్లేశం మర్యాదపూర్వకంగా కలిసి, దసరా శుభాకాంక్షలు తెలిపారు.....

## విమర్శల వార్తలపై జర్నలిస్టులపై కేసులు సరికావు..!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 07 (అఖండ భూమి న్యూస్):** సుప్రీంకోర్టుప్రభుత్వాలపై విమర్శనాత్మక కథనాలు రాసే జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం రాజ్యాంగ విలువలకు విరుద్ధమని సుప్రీంకోర్టు స్పష్టమైంది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 (1)(ఏ) ప్రకారం విమర్శించడం, అభిప్రాయాలు వ్యక్తపరచడం ప్రతి పౌరుడి సహజ హక్కు అని దేశ అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన జర్నలిస్టు అభిషేక్ ఉపాధ్యాయ్ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ హృషికేశ్ రాయ్, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టిలతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ప్రభుత్వంపై వార్త రాసినందుకు తనపై నమోదైన కేసును కొట్టివేయాలని ఆయన కోరగా, విచారణ అనంతరం సుప్రీంకోర్టు ఆయన్ని అరెస్ట్ చేయరాదనే మధ్యంతర రక్షణ ఆదేశాలు జారీ చేసింది. సుదీర్ఘ చర్చ అనంతరం ధర్మాసనం పేర్కొన్నది "ప్రజాస్వామ్య దేశంలో విభిన్న అభిప్రాయాలు వ్యక్తం చేయడం, విమర్శించడం స్వేచ్ఛగా ఉండాలి. ఆ హక్కును పరిమితం చేసే ప్రయత్నం రాజ్యాంగ హామీలకు విరుద్ధం. జర్నలిస్టుల హక్కులు రాజ్యాంగం కాపాడుతుంది" అని తీర్పులో పేర్కొంది. జర్నలిస్టులపై దాడులు, బెదిరింపులు లేదా అనవసరమైన కేసులు ప్రెస్ స్వేచ్ఛను దెబ్బతీస్తాయని, ఇటువంటి చర్యలపై కఠిన చట్టపరమైన చర్యలు అవసరమని సుప్రీంకోర్టు సూచించింది. ఈ తీర్పుతో జర్నలిస్టుల వృత్తిరంగ స్వేచ్ఛ, భద్రత, గౌరవానికి బలం చేకూరిందని మీడియా వర్గాలు స్వాగతం తెలియజేశాయి.

# సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించండి....

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాండు పిలుపు...



**ఆత్మకూర్ ఎం అక్టోబర్ 7. (అఖండభూమి న్యూస్):** నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసే సిపిఎం పార్టీ అభ్యర్థులను స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి సభ్యులుగా, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులుగా గెలిపించి, గ్రామాల అభివృద్ధి కోసం దోహదపడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు ప్రజలను కోరారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా, ఆత్మకూర్ ఎం మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన మండల జనరల్ బాడీ సమావేశానికి పెంట గోపాల్ రెడ్డి అధ్యక్షత వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి, అనేక పోరాటాలు నిర్వహిస్తున్న సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించి, గ్రామాలలోని మౌలిక సమస్యల పరిష్కారం కోసం అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా ఆయన ప్రజలను అభ్యర్థించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు, సంక్షేమ పథకాల అమలు కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించిన ఫలితంగానే ప్రజలకు కొన్ని హక్కులు సాధించుకోగలిగారని చెప్పారు. పాలక ప్రభుత్వాలు వాటిని సంపూర్ణంగా అమలు చేయకుండా, ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తూ, సమస్యల వలయంలోకి నెట్టుతున్నారని ఆరోపించారు. స్థానికంగా గ్రామాలలో అనేక సమస్యలతో సతమతం అవుతున్న ప్రజలకు నూతన పెన్షన్లు, రైతు భరోసా, రైతు రుణమాఫీ పథకాలు పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం వలన రైతులు నేటికీ ఆశల సుడిగుండంలో జీవిస్తున్నారని వివరించారు. ప్రజల పక్షాన నిలబడి, ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు నిర్వహించిన ఘనత సిపిఎం పార్టీకి ఉందని అన్నారు. సిపిఎం పార్టీ నిర్వహించిన పోరాట ఫలితంగానే అనేక గ్రామాలలో సమస్యలు పరిష్కారం అయ్యాయని గుర్తు చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి సభ్యులుగా, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులుగా సిపిఎం పార్టీ అభ్యర్థులను గెలిపించి, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయలేని పార్టీలను ఇంటికి పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం, నాయకులు గుణమైన స్వామి, తుమ్మల సత్యనారాయణరెడ్డి, నాయిని కృష్ణారెడ్డి, రామ్ రెడ్డి, చెరుకు మల్లేశం, మల్లెల శ్రీశైలం, తుమ్మలగూడెం యాదయ్య, భాషాబోయిన రాములు, కందటి వెంకట్ రెడ్డి, పొనగాని బిక్షపతి, రేసు యాదిరెడ్డి, ఏ నాగయ్య, ఎరుకల పాపయ్య, తదితరులు పాల్గొన్నారు.....

# రైతులకు శుభవార్త.. దీపావళి కానుకగా పీఎం కిసాన్ 21వ విడత నిధులు విడుదల!

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 07 (అఖండ భూమి న్యూస్):** కేంద్ర ప్రభుత్వం అన్నదాతలకు మరో శుభవార్త అందించడానికి సిద్ధమైంది. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి (పీఎం-కిసాన్) పథకంలో భాగంగా 21వ విడత నిధులను విడుదల చేసేందుకు రంగం సిద్ధం చేసింది. జాతీయ మీడియాలో వస్తున్న కథనాల ప్రకారం, ఈ నిధులను దీపావళి పండుగ కానుకగా రైతుల ఖాతాల్లో జమ చేయాలని కేంద్రం నిర్ణయించినట్లు తెలుస్తోంది. మరో వారంలోపే ప్రతి రైతుకు ?2,000 చొప్పున వారి బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ కానున్నాయి. ఈ నిర్ణయంతో కోట్లాది మంది రైతన్నలకు పండుగ సమయంలో ఆర్థిక ఊరట లభించనుంది. ఈ నిధుల విడుదలకు సంబంధించి అధికారిక ప్రకటన త్వరలోనే వెలువడే అవకాశం ఉంది. అయితే, లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేసే ప్రక్రియ ఇప్పటికే తుది దశకు చేరుకుందని తెలుస్తోంది. కేంద్రం ఈ పథకం కింద అర్హులైన రైతులందరికీ ఏటా మూడు విడతల్లో మొత్తం ?6,000 ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న విషయం తెలిసిందే. ఈ 21వ విడత నగదు బదిలీ ప్రక్రియను పారదర్శకంగా, వేగంగా పూర్తి చేయడానికి అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో, పీఎం-కిసాన్ లబ్ధిదారులు తమ ఖాతాల్లో డబ్బులు జమ కావడానికి ఎటువంటి ఆటంకాలు లేకుండా చూసుకోవాలని అధికారులు ముఖ్య సూచనలు జారీ చేశారు. ముఖ్యంగా, ఈ కేవైసీ ప్రక్రియను ఇంకా పూర్తి చేయని వారు వెంటనే పూర్తి చేయాలని కోరుతున్నారు. అంతేకాకుండా, ఆధార్ కార్డును బ్యాంక్ ఖాతాతో లింక్ చేయని రైతులు వెంటనే ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని సూచిస్తున్నారు. ఈ రెండు ముఖ్యమైన పనులు పూర్తి కాకపోతే, నిధులు పొందడంలో జాప్యం జరిగే లేదా నిధులు నిలిచిపోయే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. పీఎం కిసాన్ పథకం రైతుల



ఆదాయాన్ని పెంచడానికి, వారి దైనందిన అవసరాలకు సహాయపడటానికి ఉద్దేశించిన కార్యక్రమం. 21వ విడత నిధులు దీపావళి పండుగ వేళ విడుదల కావడం అనేది రైతు కుటుంబాల్లో మరింత సంతోషాన్ని నింపుతుందనడంలో సందేహం లేదు. అన్నదాతలు తమ వ్యవసాయ పనులకు, ఇతర ఖర్చులకు ఈ డబ్బును వినియోగించుకోవచ్చు. రైతులు తమ వివరాలను సరిచూసుకొని, నగదు జమ అయ్యేందుకు అవసరమైన అన్ని ప్రక్రియలను సకాలంలో పూర్తి చేసుకోవడం ఉత్తమం.

## సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సిజే గవాయిపై బూటు విసిరిన విషయంపై ఖండిస్తున్న : పెరిక అంజయ్య !!



**కనగల్ అక్టోబర్ 07 (అఖండ భూమి న్యూస్):** ఈరోజు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సీజే గవాయి పై బూటు విసిరిన విషయ పై ఖండిస్తూ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నల్లగొండ జిల్లా అధికార ప్రతినిధి పెరిక అంజయ్య మాట్లాడుతూ ఒక్క ఎస్సీ కులానికి చెందిన వ్యక్తి సుప్రీంకోర్టు న్యాయమూర్తి అయిన రోజు నుండి ఈ మనువాద పార్టీలు సంఘాలు గుండాలు ఓర్వలేక ఆయన మనోధైర్యం పై దెబ్బ కొట్టాలనే విధంగా ప్రవర్తిస్తున్న ఈ రాజాంగ వ్యతిరేక గుండలు రాజ్యాంగాన్ని కి కట్టుబడి తన కర్తవ్యాన్ని నిర్వహిస్తున్న ఒక మహోన్నత ధర్మాసన్ సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి పైన నే ఇలా దాడి చేస్తే ఈ దేశంలో ఒక సామాన్య దళితుల పైన ఏవిధమైన దాడులు చేస్తున్నారు అంటే ఈ దేశంలో దళితులకు స్వేచ్ఛగా జీవించే పరిస్థితి ఉన్నదా ఈ దేశంలో మూలవాసులమైన మేము స్వేచ్ఛగా జీవించే పరిస్థితి లేదు భయం గుప్పిట్లో జీవిస్తున్నాం ఈ ఇది ఇలానే కొనసాగితే మేము తిరగబడితే దేశంలో ఏ ఒక్క మనువాది దేశంలో ఉండరు అని తెలియజేస్తూ విషయంపై ప్రధానమంత్రి గౌరవ నరేంద్ర మోడీ గారు స్పందించాలని కోరుచున్నాము వారు ఎంతటి వారైనా దుండగుడిని కఠినంగా శిక్షించాలని.

## ఆటో డ్రైవర్లకు శుభవార్త! ప్రభుత్వం కొత్త ఆప్ రాబోతుంది..!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 07 (అఖండ భూమి న్యూస్):** ఓలా, ఉబర్ ఆటో తరహాలో ఆటో డ్రైవర్ల కోసం ప్రభుత్వం త్వరలో కొత్త యాప్‌ను విడుదల చేయనుంది. ఈ విషయాన్ని నిన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఈ యాప్ ద్వారా ప్రజలు నేరుగా ఆటోను బుక్ చేసుకోవచ్చు. ఆటో స్టాండ్లలో డ్రైవర్లు వేచి ఉండాల్సిన అవసరం ఉండదు. ఈ సదుపాయం నచ్చిన డ్రైవర్లు మాత్రమే ఇందులో నమోదు చేసుకోవచ్చు. ఎవరికి కమిషన్ చెల్లించాల్సిన పని లేదు ు డ్రైవర్లకు పూర్తి లాభం!

## భారత న్యాయమూర్తి పై మనువాద, మతోన్మాద న్యాయవాది దాడి దురదృష్టకరం....

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నరసింహ....



**భువనగిరి అక్టోబర్ 7. (అఖండభూమి న్యూస్):** దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయిపై ఓ మనువాద, మతోన్మాద న్యాయవాది దాడికి యత్నించడం అత్యంత బాధాకరమని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నరసింహ అన్నారు. దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన అనంతరం అభ్యుదయ వాదులకు, కవులు, కళాకారులు, రచయితలు, ఉద్యమ నేతలకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం అత్యున్నత స్థానంలో ఉన్న సిజేఐపై దాడికి ప్రయత్నించడం అత్యంత ఆందోళనకర ఘటన అని అన్నారు. దేశంలో సంగ్ పరివార్ వ్యాప్తి చేస్తున్న మత విద్వేషాలకు ఈ ఘటన సూచనప్రాయం అని చెప్పారు. ఈ ఘటనకు వ్యక్తిగత చర్యగా తోసిపుచ్చడం అంటే దేశంలో పెరుగుతున్న అసహన వాతావరణాన్ని విస్మరించడమేనని తెలిపారు. మతతత్వ మూడోత్వం సిజెఐని లక్ష్యంగా చేసుకోవడానికి ధైర్యం చేసిందంటే ఇది విభజన, విషపూరిత రాజకీయాల తీవ్రమైన ప్రభావాన్ని బహిర్గతం చేస్తుందని వివరించారు. వాటిని నిస్సందేహంగా ఎదుర్కోవాలని ప్రజలను కోరారు. మతోన్మాదులు, మనువాదులతో రాజ్యాంగానికి, హృదయ వాదులకు, అన్ని వర్గాల ప్రజలకు పెద్ద ఎత్తున ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. మతోన్మాదుల చర్యలకు వ్యతిరేకంగా ప్రజలు సంఘటితమై తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.....

## మంత్రి లక్ష్మణ్ కు పొన్నం ప్రభాకర్ బహిరంగ క్షమాపణ చెప్పాలి

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన....



**యాదగిరిగుట్ట అక్టోబర్ 7. (అఖండభూమి న్యూస్):** రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు నిరసన కార్యక్రమం నిర్వహించారు. యాదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో నిరసన ర్యాలీ నిర్వహించిన అనంతరం ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగలు మాట్లాడుతూ ఓ మీడియా సమావేశంలో మంత్రి అట్లూరి లక్ష్మన్ను కించపరిచే విధంగా, ఉచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ బేసరత్తుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మాదిగ సామాజిక వర్గానికి చెందిన అడ్లూరి లక్ష్మన్ను అవమానించిన పొన్నం ప్రభాకర్ను తక్షణమే మంత్రి పదవి నుండి తప్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. లేకుంటే ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఆకారం లక్ష్మీనారాయణ మాదిగ, బొట్టు ప్రభాకర్ మాదిగ, పూలెపాక అంబేద్కర్ మాదిగ, నరేష్ మాదిగ, వెంకటేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు....

## టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ తో సమావేశమైన సిపిఐ ప్రతినిధి బృందం....



**హైదరాబాద్ అక్టోబర్ 7. (అఖండభూమి న్యూస్):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీతో ఒప్పందం కుదుర్చుకునేందుకు సిపిఐ ప్రతినిధి బృందం మంగళవారం నాడు టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నివాసంలో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయాలపై కులంకుశంగా చర్చించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కలిసి వచ్చే ఇతర పార్టీలను కలుపుకొని అన్ని స్థానాలను కైవసం చేసుకునేందుకు సన్నద్ధం కావాలని పరస్పరం ఒప్పందం చేసుకున్నారు. ఈ సమావేశంలో సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావు, ఈటి నరసింహ, తదితరులు పాల్గొన్నారు....

## స్థానిక సంస్థల ఎన్నికలలో పిఆర్పీఎస్ అభ్యర్థులను గెలిపించి, కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి అభ్యర్థులను ఓడించండి

ప్రజలను కోరిన వెంకటస్వామి....



**నకిరేకల్ అక్టోబర్ 7. (అఖండభూమి న్యూస్):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో నిరంతరం ప్రజలలో ఉండి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న ప్రజా పోరాట సమితి అభ్యర్థులను గెలిపించి, కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీల అభ్యర్థులను ఓడించాలని పిఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు నూనె వెంకటస్వామి ప్రజలను కోరారు. మంగళవారం నాడు నల్లగొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలోని నారాయణరెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగిన పీఆర్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి అభ్యర్థులు స్థానిక సంస్థల ఎన్నికలలో ధన, అధికార ప్రభావంతోనే గెలవడం కోసం ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. నికరంగా, నిస్వార్థంగా ప్రజల హక్కుల కోసం పోరాడుతున్న పీఆర్పీఎస్ అధికార పార్టీల ఘన ప్రవాహాన్ని అడ్డుకొని రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో ఎంపీటీసీ, జడ్పిటిసి సభ్యులుగా, సర్పంచులు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులుగా గెలిపించుకోవడం ద్వారా గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. ప్రజా పోరాటాలలో అగ్రగామిగా ప్రజలకు నాయకత్వం వహిస్తున్న ఉద్యమకారులపై ఇతర పార్టీల ధన ప్రభావం చూపదని అన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ పాల్వాయి వెంకటేశ్వర్లు, దుర్గం కాంతయ్య, మేడి సైదులు, జిల్లా శేఖర్, యారా రామలింగయ్య, ధరణబోయిన కుమార్, కందికంటి సైదులు, మర్రి బిక్షం, పాలడుగు రాములు, ఏకాశీ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.....

# పాలస్తీనా పై, ఇజ్రాయిల్, అమెరికా జాతి హననానికి వ్యతిరేకంగా పోరాడుదాం

అఖల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బిక్షపతి....

**ఆలేరు అక్టోబర్ 7. (అఖండభూమి న్యూస్):** పాలసీనపై ఇజ్రాయిల్, అమెరికా చేస్తున్న జాతి హననాన్ని వ్యతిరేకిస్తూ, బలమైన సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటాన్ని ఉధృతం చేయాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి పిలుపునిచ్చారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు పట్టణ కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మారక విగ్రహం ముందు పాలస్తీనా విమోచన సంఘీభావ కార్యక్రమాన్ని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్ అధ్యక్షత వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఇజ్రాయిల్, అమెరికా లు కలిసి పాలస్తీనా పై సాగిస్తున్న మరణ హోమం రెండు సంవత్సరాలు అయినా ఈ విషాద పరిస్థితిలో నేపథ్యంలో ఈ సంఘీభావ కార్యక్రమాలు నిర్వహించామని చెప్పారు. ఇజ్రాయిల్, అమెరికాల దమన కాండను, ప్రజాస్వామిక చర్యలను తప్పుపట్టారు. చమురు నిక్షేపాలను, దేశ సంపదను, సహజ వనరులను అమెరికా ఇప్పటికే అనేక దేశాలపై దురాక్రమాలు చేసిందని ఆరోపించారు. నేడు పాలసీ నాపై ఇజ్రాయిల్ ద్వారా మహిళలను, పసి పిల్లలను లక్ష్యంగా ఎంచుకొని అతి కిరాతకంగా హత్యలు చేస్తున్నారని ఈ సందర్భంగా ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ పీడిత ప్రజలపై దాడులు,



హత్యాకాండలకు పూనుకుంటూ, వెనకబడిన దేశాలకు చెందిన సంపదను తరలించకపోవడమే నేడు అమెరికా సామ్రాజ్యవాదం ప్రధమ లక్ష్యం అని అన్నారు. అందులో భాగంగానే నేడు పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ ద్వారా దాడులకు అమెరికా తెగబడుతుందని మండిపడ్డారు. అమెరికా నేడు ప్రపంచ పేద ప్రజలకు ప్రధాన శత్రువుగా మారిందని చెప్పారు. ప్రజలు అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడమే తక్షణ కర్తవ్యంగా భావించి, పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. పాలస్తీనపై ఇజ్రాయిల్, అమెరికా చేస్తున్న మరణ హోమాన్ని దేశంలోని బిజెపి ప్రభుత్వం సమర్థించడం సరికాదని అన్నారు. ప్రపంచ టెర్రరిస్టుగా మారిన అమెరికాతో అంటకాగుతున్న నరేంద్ర మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం భారతదేశంలో ప్రజలను, ఆదివాసీలను, మావోయిస్టులను ఇజ్రాయిల్ తరహాలోనే ప్రజల హననానికి పాల్పడుతోందని ఆరోపించారు. అమెరికన్ సామ్రాజ్యవాదానికి తొత్తుగా మారిన బిజెపి ప్రభుత్వాన్ని ప్రజాక్షేత్రంలో దోషిగా నిలబెట్టి, దేశ సహజ సంపదను రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి రాచకొండ జనార్ధన్. అయితే ఎం ఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, ప్రధాన కార్యదర్శి గడ్డం నాగరాజు, ఏఐకేఎంఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు మామిడాల సోమయ్య, ప్రజా సంఘాల జిల్లా, డివిజన్ నాయకులు చీరబోయిన కొమరయ్య, మామిడాల బాల మల్లేష్, వంగాల నరసింహారెడ్డి, తమ్మడి అంజయ్య, కొంగరి సాయిరాం, గడ్డం మంకయ్య, పంజాల మురళి, ఎలగందుల సిద్దులు, ఆర్ ఉదయ్, పైస రాందాస్, కల్లెపు చంద్రయ్య, ఇక్కిరి బీరయ్య, చింతకింది సత్యనారాయణ, కుర్రి సత్యనారాయణ, కల్లెపు నరసింహులు, ఎర్రంబెల్లి ఐలయ్య, బుడిగే లక్ష్మయ్య, కొమ్మిడి నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు....

# సిజెఐ గవాయి గారి మీద దాడి కాదు.. రాజ్యాంగం మీద దాడి!




దేశ ప్రజల మనోభావాలు, ప్రజాస్వామ్యం పై జరిగిన దాడి.

ప్రధాన న్యాయమూర్తి పై బూటు విసిరిన న్యాయవాదిని తక్షణం అరెస్టు చేయాలి.

ఏపీ బార్ కౌన్సిల్ సభ్యులు ముప్పాళ్ళ సుబ్బారావు

రాజమండ్రి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన.



**రాజమహేంద్రవరం అక్టోబర్ 07 (అఖండ భూమి న్యూస్):** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయిపై జరిగిన దాడి... ప్రజాస్వామ్యం పైన, రాజ్యాంగం పైన జరిగిన దాడిగా ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ సభ్యులు, సీనియర్ న్యాయవాది ముప్పాళ్ళ సుబ్బారావు పేర్కొన్నారు. ఈ దాడికి పాల్పడిన న్యాయవాదిపై సుమోటోగా కేసు నమోదు చేసి.. తక్షణం అరెస్టు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం రాజమండ్రి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులంతా విధులను బహిష్కరించి.. అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ముప్పాళ్ళ మాట్లాడుతూ ప్రధాన న్యాయమూర్తి గవాయి గారిపై జరిగిన దాడిని ప్రతి ఒక్కరు ఖండించాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా ప్రజల మనోభావాలను ఈ ఘటన గాయపరచిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా భారతదేశము యొక్క పరువును అంతర్జాతీయంగా దిగజార్చిందని విమర్శించారు. ప్రధాన్ న్యాయమూర్తి పై జరిగిన దాడి... ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందన్న సంకేతాలను అందిస్తుందన్నారు. ఇంత దాడి జరిగినప్పటికీ ప్రధాన న్యాయమూర్తి గవాయి గారు చాలా స్థిరంగా, ధైర్యంగా నిలబడి.. ఇటువంటి దాడులకు తాను భయపడేది లేదని స్పష్టం చేయడం గొప్ప విషయం అన్నారు. ప్రధాన న్యాయమూర్తి పై దాడికి పాల్పడిన న్యాయవాదిని తాత్కాలికంగా బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సస్పెండ్ చేసిందని , ఢిల్లీ బార్ కౌన్సిల్ నోటీసులు జారీ చేసిందన్నారు. అయితే ఈ దాడికి పాల్పడిన న్యాయవాదిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రాజమండ్రి బార్ అసోసియేషన్ ఈరోజు కోర్టు విధులను బహిష్కరించి ఊరేగింపుగా అంబేద్కర్ స్టాచ్యు వరకు ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు శోభనాద్రి, పె ల్లూరి రమేష్, ట్రెజరర్ కవి హనుమంతరావు, సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు, పి.గణేశ్వరరావు, ఐ. రాంబాబు, ఎస్. సురేష్, ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# బాక్సింగ్ పోటీలకు కనీస సదుపాయాలు లేవు

పూజారి మధుసూదన్ రావు

**రాజమహేంద్రవరం అక్టోబర్ 07 (అఖండ భూమి న్యూస్):** రాజమండ్రి లో నిర్వహించే స్కూల్ గేమ్స్, బాక్సింగ్ పోటీలకు మా అసోసియేషన్ కు కనీస సమాచారం లేదని ఆంధ్ర ప్రదేశ్ బాక్సింగ్ జెనరల్ సెక్రటరీ, మాజీ కార్పొరేటర్, స్టాండింగ్ ఛైర్పర్సన్ పూజారి మధు సుధన రావు అన్నారు. ఈ మేరకు మంగళవారం మీడియా కు ఓ లేఖ ను విడుదల చేశారు. రాజమండ్రి లో స్కూల్ గేమ్స్ బాక్సింగ్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు తమకు సమాచారం తెలిసిందని, అయితే ఇక్కడ సరైన బాక్సింగ్ రింగ్, సదుపాయం లేవని ఆవేదన వ్యక్తంచేశారు. అలాగే అవగాహనఉన్న కమిటీ సభ్యులు టోర్నమెంట్ ను నిర్వహించడంలేదని వాపోయారు. మా అసోసియేషన్ కు అధికారికంగా ఎటువంటి సమాచారం టోర్నమెంట్ నిర్వాహకులు ఇవ్వలేదన్నారు. కేవలం ఫిజికల్ డైరెక్టర్ ( పీడీ లు) ద్వారా ఈ కార్యక్రమం జరిపిస్తున్నారని, వారికి జడ్జిమెంట్ విషయం లో సరైన అవగాహన ఉండదన్నారు. గతం లో విజయవాడ లో స్కూల్ గేమ్స్ సరైన కమిటీ సభ్యులు నిర్వహించకపోడం వలన బాక్సింగ్ చేసిన పిల్లలు గాయాలు గురి అయ్యారని ఆవేదన వ్యక్తంచేశారు. అంతే కాకుండా పక్షపాతంతో జడ్జిమెంట్ ఇవ్వడం వలన ఎంతోమంది నేషనల్ మెడలిస్టులు బాక్సింగ్ ఆడే అవకాశం కోల్పోయారన్నారు. ఈసారి రాజమండ్రిలో బాక్సింగ్ పోటీలు ఏ విధమైన పరికరాలు లేకుండానే జరుపుతున్నారనీ, చక్కబల్లలు, మ్యాట్లు వేసి బాక్సింగ్ గేమ్ ను నిర్వహిస్తున్నారని తెలిపారు. . దీనివలన ఎంతోమంది పిల్లలకు గాయాలయ్య అవకాశం ఉన్నది వాళ్లు స్పృహ కూడా కోల్పోయే అవకాశం మెండుగా ఉన్నాయన్నారు. మోకాలు దెబ్బతిని పరిస్థితి కలుగుతుందని, బాక్సింగ్ రింగ్ అందుబాటులో ఉంచాలని సూచించారు. ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఐ వెంకటేశ్వరరావు, మరియు స్కూల్ గేమ్స్ సెక్రటరీ భానుమూర్తి, ఈ బాక్సింగ్ టోర్నమెంట్ సరైన పద్ధతిలో నిర్వహించాలని సూచించినా కనీస స్పందన లేదని ఆవేదన వ్యక్తంచేశారు. పిల్లల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని ఈ బాక్సింగ్ టోర్నమెంట్ను విశాఖపట్నం జిల్లాలో నిర్వహించాలని ఏపీ బాక్సింగ్ అసోసియేషన్ తరపున నిర్వహించాలని



అనుకుంటున్నామని, ప్రభుత్వం నుండి టోర్నమెంట్ నిర్వహించడానికి సగం ఖర్చులు అందిస్తే మిగతా సగం అసోసియేషన్ తరపున ఖర్చు పెట్టుకుని పిల్లలకు లాడ్జింగ్ అండ్ బోర్డింగ్ ఖర్చులు చూసుకుంటామని తెలిపారు. ఈ టోర్నమెంట్ను విశాఖపట్నంలో ద్రోణాచార్య అవార్డు గ్రహిత సమక్షంలో, ఇంటర్నేషనల్ క్వాలిఫైడ్ కోచెస్ మరియు బీఎఫ్ ఐ రెఫరీలు నేషనల్ లెవెల్ లో జూనియర్ అండ్ సబ్ జూనియర్ బాక్సిన్ ఆటగాళ్లతో నిర్వహిస్తామన్నారు . పిల్లల సంరక్షణకు పూర్తి బాధ్యత మా ఏపీ బాక్సింగ్ అసోసియేషన్ తరపున వహిస్తుందని చెప్పారు. పిల్లలు భవిష్యత్తు దృష్ట్యాసారం ఈ టోర్నమెంట్ను విశాఖపట్నంలో అవగాహన కలిగియున్న కమిటీ సభ్యులతో నిర్వహించాలనేది మా కోరిక అన్నారు. ఈమేరకు మంత్రి నారా లోకేష్ తో పాటు శాప్ చైర్మన్, క్రీడా శాఖ మంత్రి, పాఠశాల విద్యాశాఖ కమీషనర్లకు దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు.

# ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు




వాల్మీకి సేవా సంఘం నాయకులు బంగ్లాసుబ్బయ్య




**యర్రగొండపాలెం అక్టోబర్ 07 (అఖండ భూమి న్యూస్):** యర్రగొండపాలెం ఆర్ అండ్ బి బంగ్లాలలో మంగళవారం ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు నిర్వహించారు."కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు మహా పురుషులవుతారు" అన్న కవి హృదయానికి అద్దం పట్టేలా,పరమ కిరాతకుడైన రత్నాకరుడే నారద మహర్షి ఉపదేశం చే మహా జ్ఞానై,ఆపై గొప్ప ఇతిహాస గ్రంధమైన రామాయణాన్ని రచించి, వాల్మీకి మహర్షిగా ప్రపంచ ఖ్యాతి గడించారని, ముఖ్య అతిథులుగా హాజరై పట్టణం ఎస్సై చౌడయ్య కస్తూరిబాయ్ ప్రిన్సిపల్ తిరుమల దేవి కొనియాడారు. వాల్మీకి జయంతి సందర్భంగా,స్థానిక ఆర్ అండ్ బి బంగ్లా నందు పలువురు బీసీ నాయకులు వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి, మిఠాయిలు పంచుకుంటూ, ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,అట్టడుగు వర్గాలకు చెందిన బోయ కులంలో కౌశిక-సుమతి దంపతులకు ఇదే రోజున మహర్షి వాల్మీకి జన్మించారన్నారు. తొలుత పక్షులను-జంతువులను వేటాడుతూ,ఆపై దారిదోపిడీలు- దొమ్మీలు చేస్తూ క్రూరమైన ప్రవర్తన కలిగి ఉండేవాడన్నారు. నారద మహర్షి ఉపదేశించిన "నీ పాపములకు నీ భార్య-బిడ్డలు బాధ్యత వహిస్తారేమో తెలుసుకు రమ్మనగా",కుటుంబ సభ్యులందరూ భార్యతో సహా "మేము బాధ్యత వహించమనడం"తో జ్ఞానోదయమైన రత్నాకరుడే, నారదుని ప్రబోధం చే మహా జ్ఞాని అయి,ఆపై గాయత్రీ దేవి వరప్రసాధితుడై,మూల రామాయణాన్ని రచించాడన్నారు. నారదుని మంత్రోపదేశమైన రామ నామాన్ని స్మరిస్తూ,పుట్టలు పెరిగిపోయేలా తపస్సు చేయడంతో,వాల్మీకి మహర్షిగా పేరు స్థిరపడిందన్నారు. సంస్కృత భాషలో పేరెన్నిక గన్న కవిగా,సంస్కృత భాషకు ఆదికవిగా, శ్లోక రచనా ప్రక్రియకు ఆధ్యుడుగా వాల్మీకి ప్రసిద్ధి చెందారన్నారు. రాముడి నుండి సీత విడిపోయి అరణ్యవాసం చేయాల్సి వస్తే,మహర్షి వాల్మీకి ఆమెకు ఆశ్రయమిచ్చి, ఇద్దరు కుమారులకు జన్మనిచ్చేలా,వారికి మంచి విద్యాబుద్ధులు అబ్బేలా సహాయకారిగా సేవలందించారన్నారు. శ్రీరామచంద్రమూర్తి జీవించిన పురాణ కాలంలోనే వాల్మీకి జీవించి ఉండి,సీతామాతకు సహాయకారిగా ఉంటూ,ఉత్తర రామాయణ రచనను వారు పరిసమాప్తం చేయడం ద్వారా లోక కళ్యాణానికి ఎంతగానో తోడ్పడ్డారన్నారు. వారి పట్టుదల-అకుంఠిత దీక్ష-పాటించిన కఠోర జీవన నియమాలు ఈనాటి ప్రజలందరకు మార్గదర్శనం వహించేలా,ఆదర్శంగా ఆచంద్రార్క%శీ% నిలిచిపోతారని తెలియజేశారు. బట్టపోతుల వెంకటేశ్వర్లు జనరల్ సెక్రటరీ ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పట్టణం ఎస్ఐ చౌడయ్య కస్తూరిబాయ్ ప్రిన్సిపల్ తిరుమల దేవి సిపిఐ నాయకులు చెన్నయ్య సొసైటీ యాపర్తి వీరయ్య వాల్మీకి నాయకులు బంగ్లా సుబ్బయ్య రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఆలేటి నాగయ్య వెంకటేశ్వర్లు విఆర్ఓ పిక్కిలి చెన్నయ్య బ్రహ్మ సాని సుబ్బారావు సిపిఐ పార్టీ సెక్రటరీ బాణాల రామయ్య రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ త్రిపురాంతకం సిపిఐ పార్టీ నాయకులు దేవాన్ల శ్రీనివాస్ ఎర్రగొండపాలెం సిపిఐ పార్టీ నాయకులు కృష్ణ గౌడ్ పూర్ణ కంటి తిరుమలయ్య సింగ ప్రసాద్ నల్లబోతుల వెంకటేశ్వర్లు బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు పండ్ల బ్రహ్మయ్య అధికార ప్రతినిధి ముటుకూరు వెంకటేశ్వర్లు గౌరవ అధ్యక్షులు వెంకటయ్య గౌడ్ యువజన సంఘం అధ్యక్షులు ఎలక సుబ్బారావు యువజన సంఘం అధ్యక్షులు మూఢమంచు ఆంజనేయులు అధికార ప్రతినిధి శిఖరం సుబ్బారావు మార్కాపురం బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్కే ఛానల్ సీఈఓ రాజేష పలువురు బీసీ నాయకులు వాల్మీకి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని, మహర్షి వాల్మీకి కి ఘనంగా నివాళులర్పించారు.

## బుట్టి దిలీప్ కుమార్ కి బెస్ట్ వి.బి.యస్ టీచర్ అవార్డు



**దోర్నాల అక్టోబర్ 07 (అఖండ భూమి న్యూస్):** ఆల్ ఇండియా క్రిష్టియన్ ఫెడరేషన్ నేషనల్ ప్రెసిడెంట్ గద్దపాటి విజయరాజు గారి ఆధ్వర్యంలో హైదరాబాద్ మహానగరములోని రవీంద్ర భారతి ఆడిటోరియం నందు ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవమును ఘనముగా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్రీస్తుసైన్యం చిల్డ్రన్ మినిస్ట్రీ వ్యవస్థాపకులు బుట్టి.దిలీప్ కుమార్ గారు వేసవి సెలవులలో ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రములలో అనేక ప్రాంతములలో చిన్నారుల మధ్యలో ఆటలు, పాటలు నేర్పించి వారిని ఆధ్యాత్మికంగా, మానసికంగా చైతన్య వంతులుగా మారుస్తూ, సామాజిక సేవా పరిచర్య చేయుటనుబట్టి ఆల్ ఇండియా క్రిష్టియన్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ గద్దపాటి విజయరాజు గారు బెస్ట్ విబియస్ టీచర్ అవార్డు తో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర క్రిష్టియన్ మైనార్టీ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీ దీపక్ జాన్ గారు, తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కమీషన్ వైస్ చైర్మన్ శంకర్ లూక గారు మరియు అంతర్జాతీయ సువార్తికురాలు టీసీఫీ ఛైర్మన్ డాక్టర్ వైయస్ విమలా రెడ్డి గారు పాల్గొని అవార్డులు పొందిన వారిని ఉద్దేశించి ప్రత్యేకమైన సందేశం అందించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన వైఎస్ఆర్సిపి స్టేట్ జాయింట్ సెక్రెటరీ గుర్రం గౌతమ్



**రాజమండ్రి, అక్టోబర్ 07 (అఖండ భూమి న్యూస్):** వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిసిన వైఎస్ఆర్సిపి స్టేట్ జాయింట్ సెక్రెటరీ గుర్రం గౌతమ్ . ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారిని వారి మిత్ర బృందంతో కలిసి శాలువాతో సత్కరించారు కృతజ్ఞతలు తెలిపారు.

## సిజెఐ పై దాడిని నిరసిస్తూ విధులు బహిష్కరించిన న్యాయవాదులు



**రామన్నపేట అక్టోబర్ 7. (అఖండభూమి న్యూస్):** దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయిపై సోమవారం నాడు జరిగిన దాడిని నిరసిస్తూ, మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట సీనియర్ సివిల్ న్యాయమూర్తి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ న్యాయమూర్తి, అదనపు జూనియర్ సివిల్ న్యాయమూర్తి విధులను బహిష్కరించి నిరసనను వ్యక్తం చేశారు. అనంతరం పార్క్ అసోసియేషన్ హాల్లో జరిగిన సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండి మాజీద్ మాట్లాడుతూ ప్రధాన న్యాయమూర్తి పై జరిగిన దాడిని తప్పుపట్టారు. ఇలాంటి దాడులు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు యాపాల కృష్ణారెడ్డి, దూశర్ల నరేందర్రావు హనుమంతు గౌడ్, కే రామదాసు కె రామదాసు, మామిడి వెంకటరెడ్డి, యాదాసు యాదయ్య, సంగిశెట్టి బాలరాజు, దినేష్ కుమార్, గాలి లింగయ్య, సుక్క శ్రావణ్ కుమార్, నోముల స్వామి, గడ్డం నరసింహ, న్యాయస్థానం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.....

# చివ్వేంల జెడ్పిటిసి బరిలో...

యలగబోయిన మధు యాదవ్.



**సూర్యాపేట, అక్టోబర్ 07,(అఖండ బూమి న్యూస్):** మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, ఆయన తనయుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, చివ్వేంల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధరావత్ వీరన్న నాయక్ ఆశీస్సులతో చివ్వేంల జెడ్పిటిసిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన నాయకులు యలగబోయిన మధు యాదవ్ బరిలో ఉండగా మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్గురి వెంకటేశం, ఎడ్ల ఉపేందర్ యాదవ్ జిల్లా కేంద్రంలోని రెడ్ హౌజ్ లో కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన నాయకులు యలగబోయిన మధు యాదవ్ పేరిట దరఖాస్తు చేశారు.

## జాగృతి అధ్యక్షురాలు కవిత సమక్షంలో గత ఎన్నికల ఎమ్మెల్యే అభ్యర్థులు జాగృతి లో చేరిక...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 07 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణా జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నాయకత్వం లో కామారెడ్డి జిల్లా నుండి కామారెడ్డి నియోజకవర్గం నుండి బి ఎస్పీ పార్టీ నుండి ఎమ్మెల్యే గా పోటీచేసిన అభ్యర్థి సురేష్ గౌడ్ , ఎల్లారెడ్డి నియోజకవర్గం నుండి ఇండిపెండెంట్ ఎమ్మెల్యే గా పోటీచేసిన అభ్యర్థి తలారి బాలరాజ్ ,బీజేపీ ఎస్సి సెల్ ప్రెసిడెంట్ గురువారం హైదరాబాద్ తెలంగాణా జాగృతి రాష్ట్ర కార్యాలయం లో జాగృతి పార్టీలో చేరారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ జాగృతి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీనచారి, కామారెడ్డి జిల్లా జాగృతి అధ్యక్షులు సంపత్ గౌడ్, రాష్ట్ర అధికార ప్రతినిధి నరేష్ ప్రజాపతి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజాసింగ్ పై పిడి యాక్ట్ నమోదు చేయాలి

ముస్లిం సంఘాల డిమాండ్....



**భువనగిరి అక్టోబర్ 7. (అఖండభూమి న్యూస్):** ముస్లింల ఆరాధ్య దైవ ప్రవక్త మహమ్మద్ సల్లల్లాహు అలైహి వస్సల్లాంపై గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ విద్వేషపూరిత ప్రసంగం, ముస్లింల మతపరమైన మనోభావాలను కించపరిచే విధంగా మాట్లాడినందుకు ఆయనపై తక్షణమే కేసు నమోదు చేయాలని కోరుతూ మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని పట్టణ పోలీస్ స్టేషన్లో భువనగిరి ముస్లిం జేఏసీ ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మహమ్మద్ అతహార్ మాట్లాడుతూ కోసం మహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ఒక బహిరంగ సభలో చేసిన అత్యంత రెచ్చగొట్టే, కించపరిచే వ్యాఖ్యలపై అధికారిక ఫిర్యాదును నమోదు చేయాలని పోలీసులను కోరారు. రాజాసింగ్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్తను ఉద్దేశించి ఎవరి తండ్రి 1400 సంవత్సరాలుగా ముఖం దాచుకుని తిరుగుతున్నాడో, వారి పిల్లలు ఐ లవ్ బ్యానర్లు, పోస్టర్లతో రోడ్లమీద తిరుగుతున్నాడని మాట్లాడడం ముస్లిం సమాజాన్ని కించపరిచే విధంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన ప్రసంగం మత తత్వాన్ని పెంచి, అలజడి సృష్టించేందుకు కారణమై, శాంతిని భద్రతలకు వివాదం కలిగించే విధంగా ఉందని ఆరోపించారు. ఆయన బహిరంగ సభలో ప్రసంగించిన వీడియోను ఈ సందర్భంగా పోలీసులకు అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా ముస్లిం సమాజంలో ఆయన వ్యాఖ్యల పట్ల తీవ్ర ఆగ్రహం, బాధ, భయం ఏర్పడుతోందని చెప్పారు. ఇది మత సమావేశాన్ని దెబ్బ తీసే విధంగా ఉందని అన్నారు. వెంటనే రాజాసింగ్ పై పీడియాట్ కేసు నమోదు చేసి, శాశ్వతంగా జైల్లో వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు షరీఫ్ ఇబ్రహీం, మౌలానా ఇమాద్, రహీం అంజద్, అఫ్రోజ్, అబ్దుల్, పసి నాజిం సల్మాన్, అల్తాఫ్, అర్షద్, తదితరులు పాల్గొన్నారు...

## ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**గుండాల అక్టోబర్ 7. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా, గుండాల మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను మంగళవారం నాడు జిల్లా కలెక్టర్ హనుమంతరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయి, ఏ ఏ దశలలో నిర్మాణం జరుగుతుందో అధికారులను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు అందరూ తమ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన ఆశా డే కార్యక్రమంలో పాల్గొని ఆశ వర్కర్లను ఉద్దేశించి మాట్లాడుతూ ఆశా వర్కర్లు తమ విధులను సక్రమంగా నిర్వహించి, ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేకుండా చూడాలని ఆదేశించారు.

# నేడు మహా నాగ చిత్ర ప్రారంభోత్సవం ఆహ్వానం




**తాడేపల్లిగూడెం అక్టోబర్ 07 (అఖండ భూమి న్యూస్):** తాడేపల్లిగూడెం మండలం రాచర్ల గ్రామంలో నేడు అనగా బుధవారం ం 9.45ని?లకు షూటింగ్ ప్రారంభం జరుగుతుందని డైరెక్టర్ ఉదయ భాస్కర వాగ్దేవి హీరో రమాకాంత్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప సభాపతి శ్రీ రఘు రామ కృష్ణంరాజు శుభాశీస్సులతోజ్య అతిధులు శ్రీ బొలిశెట్టి శ్రీనివాస్ ఎమ్మెల్యే జనసేన శ్రీ ఈతకోట భీమశంకరరావు (తాతాజీ) బీజేపీ శ్రీ వల వల బాబ్జీ టీడీపీ ఆహ్వానించు వారు భీమవరం టాకీస్ నిర్మాత: తుమ్మలపల్లి రామ సత్యనారాయణ సంగీతం ఏజేఎస్ వర్షిణి ప్రదీప్ డిపిఓ: ఆర్. భాస్కర్ రచన, దర్శకత్వం: ఉదయ భాస్కర వాగ్దేవి రచన, సహకారం: జేకె.భారవి నటీనటులు: సుమన్ రమాకాంత్ శ్రావణి శ్రీ కావ్య బస్టాప్ కోటేశ్వరరావు జబర్దస్త్ అప్పారావు తదితరులు...

## కాకినాడ ప్రజా పరిషత్ సమావేశం: హాస్టళ్లలో ఆహార నాణ్యత, రైతులకు యూరియా సరఫరా, ఐటీడీఏ పాలకవర్గ సమావేశాల లోపాలపై ఆందోళన



**రంపచోడవరంనియోజకవర్గం, అక్టోబర్ 07 (అఖండ భూమి న్యూస్):** కాకినాడ జిల్లా ప్రజా పరిషత్ సమావేశం మంగళవారం నాడు నిర్వహించబడింది. రంపచోడవరం జడ్పిటిసి సభ్యురాలు పండ వెంకటలక్ష్మి ప్రధానంగా కొన్ని సమస్యలను ప్రస్తావించారు. ముందుగా, మండలంలోని గురుకుల పాఠశాల బాలికల హాస్టళ్లలో మెనూ ప్రకారం టిఫిన్, భోజనం, స్నాక్స్ సరైన రీతిలో అందించడం జరుగడంలేదని అధికారులు ముందుకు తీసుకురావడం జరిగింది. ఈ అంశంపై సమాచార హక్కు చట్టం ప్రకారం లెటర్ ద్వారా అడిగినా, ఇప్పటివరకు సరైన స్పందన రాలేదని ఆమె సూచించారు. అలాగే, రైతులకు అవసరమైన యూరియా బస్తాలను సరిపడా పంపిణీ చేయడం జరుగడంలేదని, వ్యవసాయ సీజన్‌లో రైతులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. సమావేశంలో జిల్లా పరిషత్ చైర్మన్, ఐటీడీఏ పిఓ, సీఈఓ, జిల్లాలోని అన్ని శాఖల అధికారులు మరియు జడ్పిటీసీలు పాల్గొన్నారు. ఐటీడీఏలో ఇప్పటివరకు పాలకవర్గ సమావేశాలు ఏర్పాటు చేయడం జరుగడంలేదని, బంధన్ తరువాత పాలకవర్గ సమావేశాలు తప్పనిసరిగా నిర్వహించాలి అని సూచించారు. అంతేకాక, సమాచార హక్కు చట్టం ప్రకారం గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ ఇచ్చిన లెటర్‌ను అధికారులు స్వీకరించారు. పాఠశాల విద్యార్థులు మరియు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉన్నట్టు సమావేశంలో స్పష్టం అయ్యింది.

## సుప్రీంకోర్టు న్యాయవాది జస్టిస్ గవాయిపై దాడిని ఖండిస్తున్న.. వెంకటేశ్వర్లు

రాకేష్ కిషోర్ ని బార్ కౌన్సిల్ నుండి సస్పెండ్ చేసి కఠినంగా శిక్షించాలి



**పుల్లల చెరువు అక్టోబర్ 07 (అఖండ భూమి న్యూస్):** సుప్రీంకోర్టులో జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ దేశంలో మతోన్మాదం పెరిగిపోతుంది గౌరవ జస్టిస్ బి.ఆర్ గవాయిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా జై భీమ్ రావు భారత్ పార్టీ యర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జ్ దర్శి వెంకటేశ్వర్లు బిజెపి అధికారం చేపట్టిన తర్వాత దేశంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలపై కుల ఉన్మాదం మత ఉన్మాదం పెరిగిపోయింది. సాక్షాత్తు దేశ అత్యున్నత న్యాయస్థానమైన గౌరవ సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి ఆర్ గవాయి ఒక కేసు విచారణ జరుగుతున్న సమయంలో అదే న్యాయస్థానంలో లాయరుగా ఉన్న మతోన్మాది జస్టిస్ గవాయిపై షూ విసిరే ప్రయత్నం చేశారు. బలహీనవర్గాలు ఉన్నత స్థానంలో ఉంటే ఓర్చుకోలేని ఉన్మాదులు కొందరు ఇలాంటి దుర్చర్యకు పాల్పడుతున్నారు. ఇలాంటి దాడులు దేశంలో పేదలందరిపై మరియు రాజ్యాంగంపై జరుగుతున్నట్లుగా భావిస్తున్నాం ఈ సంఘటన తీవ్రంగా ఖండిస్తున్నాను అన్నారు. దర్శి వెంకటేశ్వర్లు డివిఆర్ యర్రగొండపాలెం నియోజకవర్గ ఇంఛార్జ్

## పుల్లలచెరువు మండల రేషన్ డీలర్ల అసోసియేషన్ ఏ. వెంకటేశ్వర్లును ఎన్నుకున్నారు



**పుల్లల చెరువు అక్టోబర్ 07 (అఖండ భూమి న్యూస్):** పుల్లలచెరువు మండల రేషన్ డీలర్ల అసోసియేషన్ అధ్యక్షునిగా పుల్లలచెరువు షాప్ 1 డీలర్ గా పనిచేస్తున్న ఏ వెంకటేశ్వరుని ఎన్నుకున్నారు రేషన్ డీలర్ల సమావేశాన్ని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రేషన్ డీలర్ అధ్యక్షుడు అసోసియేషన్ ఏ. వెంకటేశ్వర్లు అందరి సహకారంతో రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. నా మీద నమ్మకంతో రేషన్ రేషన్ డీలర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నన్ను ఎన్నుకున్నందుకు నియోజకవర్గ ఇన్చార్జ్ గూడూరి ఎడిషన్ బాబుకి మరియు టిడిపి మండల నాయకులకు ,కూటమి నాయకులకు గారికి ధన్యవాదాలు తెలిపారు.. ఈ స్థానిక ఎమ్మార్వో అశోక్ కుమార్ రెడ్డి, మరియు డీటీ పుల్లా రెడ్డి ,సమావేశంలో అధికారులు, రేషన్ డీలర్లు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

## బస్టాండ్ అవరణలో పారిశుధ్య పనులు పర్యవేక్షించిన : శానిటరీ ఇనస్పెక్టర్ సి హెచ్ రమణ రావు



**చిలకలూరిపేట అక్టోబర్ 07 (అఖండ భూమి న్యూస్):** స్థానిక ఆర్టీసీ బస్టాండ్ అవరణలో పారిశుధ్య పనులు మరియ పిచ్చి మొక్కల తొలగింపు ప్రక్రియను మంగళవారం నాడు మున్సిపల్ శానిటరీ ఇనస్పెక్టర్ సిహెచ్ రమణారావు ఆధ్వర్యంలో చేపట్టరు. ఈ సందర్భంగా ఇనస్పెక్టర్ సిహెచ్ రమణారావు మాట్లాడుతూ ఇటీవల కురుస్తున్న బారి వర్షాల కారణంగా ఏ.ఎం.జి.వెనుక వైపు రోడ్డుతో పాటు,ఆర్టీసీ బస్టాండ్ అవరణలో ఏర్పడిన గుంతల్లో వర్షపు నీరు నిల్వ ఉండి దుర్వాసన తో పాటుగా పిచ్చి చెట్లు వేపుగా పెరిగి విష కీటకాలు, దోమలు వృద్ధి చెంది బస్టాండ్ ఆవరణలో ప్రయాణికులకు అసౌకర్య వాతావరణం నేల కొనడంతో .ప్రజా ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని మున్సిపల్ కమిషనర్ పీ. శ్రీహరిబాబు ఆదేశాల మేరకు ప్రైవేట్ ట్రాక్టర్లు. జెసిబి తో బస్టాండ్ అవరణలో పిచ్చి చెట్లు తొలగించి, పారిశుధ్య పనులు నిర్వహిస్తున్నామని.అదే విధముగా వర్షపు నీరు గుంటలలో నిల్వ లేకుండా ఉండేందుకు గుంటలలో డస్ట్ వేసి నింపుతున్నామని తెలిపారు

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి..

-రబీ వరి పంటకు 500 బోనస్ ఇవ్వాలి..

-రైతాంగ సమస్యలను పరిష్కరించాలి..

-భారతీయ జనతా కిసాన్ మోర్చా, బీజేవైఎం డిమాండ్..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ అక్టోబర్ 07 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు లేక రైతులు పండించిన పంట వర్షానికి తడిచి మొలకలు వచ్చి రైతులు నష్టపోయి దళారులకు తక్కువ 1600 ధరకు అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని, ప్రభుత్వం వెంటనే మొక్కజొన్న కేంద్రాలను ఏర్పాటు చేసి కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన క్వింటాలుకు 2400 కు కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట భారతీయ జనతా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వరి పంటకు 500 బోనస్ ఇస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలని, రైతన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రైతులతో పెద్ద ఎత్తున ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా నాయకులు చిట్టి భోజన్న, బీజేవైఎం నాయకులు కలిగోట ప్రశాంత్, రాజేష్, శ్రీనివాస్, బాలన్న, సంజు, రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు

-బిజెపి,బిఆర్ఎస్ పార్టీల నుండి వినయ్ రెడ్డి సమక్షంలో..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ అక్టోబర్ 07: (అఖండ భూమి న్యూస్)** ఆర్మూర్, మండలం ఫతేపూర్ గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ వినయ్ కుమార్ రెడ్డి సమక్షంలో బిజెపి, బిఆర్ఎస్ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఫతేపూర్ గ్రామానికి చెందిన బండారు తిరుపతి (బిజెపి), ప్రశాంత్, మామిడి చంద్రశేఖర్ (బిఆర్ఎస్) పలువురు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న రాష్ట్ర అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు వినయ్ కుమార్ రెడ్డి మంగళవారం తెలిపారు. వినయ్ రెడ్డి వెంట ఆర్మూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్, తలారి పోచన్న, బత్తుల ప్రవీణ్ కుమార్, మట్ట సునీల్, మట్ట సంజీవ్, అజయ్, సాయి రెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, లింగారెడ్డి, గంగారాం, దేవేందర్, గంగారెడ్డి, పెద్దోళ్ల సాయి రెడ్డి, మట్ట భూమన్న తదితరులు ఉన్నారు.

## రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు



**దేవనకొండ అక్టోబర్ 07 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని పి. కోటకొండ గ్రామ బస్ స్టేషన్ నుండి లక్కసాగరం గ్రామం వరకు అద్వాన స్థితిలోని రహదారి నిర్మాణానికి టిడిపి ప్రభుత్వం రూ.6.80 కోట్ల నిధులు మంజూరు చేయడం పట్ల టిడిపి మండల ఉపాధ్యక్షులు మల్లేపల్లి రంగడు, ఆ గ్రామ టిడిపి నాయకులు దేవేంద్ర గౌడ్ మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో గత అనేక సంవత్సరాల నుండి అద్వాన స్థితిలో ఉన్న ఆ రహదారి నిర్మాణానికి ఆలూరు టిడిపి ఇన్చార్జిగా బాధ్యతలు చేపట్టిన వైకుంఠం జ్యోతి నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. అతి త్వరలో భూమి పూజ చేసి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఆ రహదారి నిర్మాణం పూర్తయితే దాదాపు 10 గ్రామాల ప్రజలు గ్రామాలకు రవాణా సౌకర్యం మెరుగవుతుందన్నారు. ఆయా గ్రామాల ప్రజల ఇబ్బందులు తొలిగిపోతాయన్నారు రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించడం పట్ల ఆలూరు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి వైకుంఠం జ్యోతి , రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ, టిడిపి మండల కన్వీనర్ విజయ్ భాస్కర్ గౌడ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## అతివృష్టి కారణంగా దేవనకొండ మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలి..

నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 50 వేల రూపాయలు పరిహారంగా చెల్లించాలి..

కర్నూలు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి (జే.డి.ఏ) కి సిపిఐ ప్రతినిధి బృందం వినతి పత్రం...



**దేవనకొండ అక్టోబర్ 07 (అఖండ భూమి న్యూస్):** అధిక వర్షాల కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని, నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు 50 వేల రూపాయలు పరిహారంగా చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం (ఏఐకెఎస్) జిల్లా నాయకులు ఎర్రగోటి. కండప్ప, సిపిఐ నాయకులు ఎమ్. వీరాంజి, కే.భాస్కర్ లు విజ్ఞప్తి చేశారు. మంగళవారం దేవనకొండకు వచ్చిన కర్నూలు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి (జెడిఏ) గారికి సిపిఐ ప్రతినిధి బృందం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలో కురిసిన అధిక వర్షాల కారణంగా రైతులు పూర్తిస్థాయిలో నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు వేలకు వేలు అప్పులు చేసి పెట్టుబడులు పెట్టి ఉల్లి, పత్తి, కందులు, ఆముదము, టమోటా తదితర పంటలు సాగు చేస్తే అకాల వర్షాలతో పంటలకు తీవ్ర నష్టం కలిగిందన్నారు. దాదాపు ఒక ఎకరాకు 60వేల నుండి 90 వేల వరకు పెట్టుబడులు పెట్టి వ్యవసాయం చేసిన రైతులకు తీవ్ర నష్టం జరిగిందన్నారు. అధిక వర్షాల కారణంగా నష్టపోయిన రైతుల పంట పొలాలను వ్యవసాయ అధికారులు, రెవెన్యూ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతుకు జరిగిన నష్టాన్ని అంచనా వేసి వారిని ఆదుకోవాలని కోరారు. మండల రైతాంగం అధిక వర్షాల కారణంగా పంటలు పూర్తిగా నష్టపోయారని ప్రతి రైతుకు పరిహారంగా ఎకరాకు 50 వేల రూపాయలు చెల్లించి ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కె.మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీలోనే మహిళలకు సముచిత స్థానం

వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు



**శంఖవరం అక్టోబర్ 07 (అఖండ భూమి న్యూస్):** వైసీపీ పార్టీలోనే మహిళలకు సముచిత స్థానం కల్పించి అన్ని రంగాల్లో పెద్ద పేట వేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని వైసీపీ కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు అన్నారు. కిర్లంపూడిలో మాజీమంత్రి వైసిపి పిఏసి సభ్యులు ముద్రగడ పద్మనాభం నివాసంలో శంఖవరం మండలం కత్తిపూడి గ్రామానికి చెందిన దళిత నాయకులు మహిళలు, వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు ను కలిశారు. గిరిబాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో దళితులకు రక్షణ లేకుండా పోయిందన్నారు. దళితులకు వైసీపీ పార్టీ అండగా ఉంటుందని పార్టీ విజయానికి దళితులంతా కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. దళితులకు ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామన్నారు. గిరిబాబును మహిళలు సాలువ గిరిబాబును మహిళలు శాలువా వేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో తోటడ రాజు, తిరగటి సతీష్ బాబు, మడికి ప్రకాష్ రావు, ఎద్దు కామయ్యమ్మ, జెర్రి రాజేష్, వై. చిన్నరాజు తదితరులు పాల్గొన్నారు.

## తుగ్గలి లో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు




**తుగ్గలి అక్టోబర్ 07 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రమైన తుగ్గలి లో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. కొందరు వాల్మీకి గురించి మాట్లాడుతూ వాల్మీకి మహర్షి జీవితం, ఆయన రచన “రామాయణం” ద్వారా సమాజానికి అందించిన స్ఫూర్తిదాయక సందేశాలను ప్రస్తావించారు. సమాజంలో సత్యం, ధర్మం, సేవా తత్పరత పట్ల మహర్షి చూపిన మార్గం నేటికీ అందరికీ మార్గదర్శకమని పేర్కొన్నారు. మాజీ ఎంపీటీసీ వల్ల వెంకటేష్, బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మన్న, రంగస్వామి మాట్లాడుతూ, వాల్మీకి మహర్షి ఆచరణ మన అందరికీ ఆదర్శం కావాలన్నారు. గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు వాల్మీకి స్ఫూర్తిని తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. మామిళ్ళకుంట గ్రామంలో వాల్మీకి మహర్షి చిత్రపటాన్ని ఊరేగింపుగా చేసి ఘనంగా నిర్వహించారు. భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తాదులు వాల్మీకి సోదరులు పాల్గొన్నారు.

## వైయస్ జగన్మోహన్ రెడ్డి పర్యటన విజయవంతం చేయాలి

పాడేరు మాజీ ఎమ్మెల్యే కోట్ట గొల్లి భాగ్యలక్ష్మి



**కొయ్యూరు అల్లూరి జిల్లా అక్టోబర్ 07 (అఖండ భూమి న్యూస్):** వైఎస్ఆర్సిపి పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఈ నెల 9న మాకవరపాలెం మెడికల్ కాలేజ్ ను సందర్శిస్తున్న నేపథ్యంలో వైసిపి పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పాడేరు మాజీ ఎమ్మెల్యే కొట్ట గల్లి భాగ్యలక్ష్మి కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలో బర్తడే ఫంక్షన్లో పాల్గొనేందుకు వచ్చిన భాగ్యలక్ష్మి స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జననేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పర్యటన నేపథ్యంలో ఐదు మండలాల్లో ఉన్న వైఎస్ఆర్సిపి ఎంపీలు జడ్పిటిసిలు వైస్ ఎంపీపీలు సర్పంచులు వైఎస్ఆర్సిపి పార్టీ మండల జిల్లా రాష్ట్రస్థాయి అనుబంధ విభాగాలతో నీ మొదలైన నాయకులు మాజీ చైర్మన్లు డైరెక్టర్లు వైఎస్ఆర్సిపి పార్టీ కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జి.మాడుగుల జడ్పిటిసి మత్స్యరాస వెంకటలక్ష్మి కొయ్యూరు ఎంపీపీ బడుగు రమేష్ చింతపల్లి ఎంపీపీ అనూష జడ్పిటిసిలు ద్వారా నూకరాజు పోతురాజు బాలయ్య కొయ్యూరు మండల పార్టీ మాజీ అధ్యక్షుడు జల్లిబాబులు, డుంబ్రి గూడ జడ్పిటిసి జానకమ్మ మూలపేట సర్పంచ్ వెంకటలక్ష్మి గణపతి సర్పంచ్ వేముల శ్రీను పాటి శేఖర్ గంగరాజు పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## రిజర్వేషన్లపై నేడే హైకోర్టులో విచారణ....

హైకోర్టు నిర్ణయంపై సర్వత్ర ఉత్కంఠ....

జీవో 9 ను సమర్థిస్తుందా, కొట్టి వేస్తుందా....



**ఆలేరు అక్టోబర్ 7. (అఖండ భూమి న్యూస్):** నేడు బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో విచారణ జరుపనున్న హైకోర్టు చీఫ్ జస్టిస్ ధర్మాసనం. హైకోర్టు నిర్ణయం పై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో 9ను హైకోర్టు సమర్థిస్తుందా, కొట్టివేస్తుందా అని ఎదురుచూపులు. రెండు పిటిషన్ లపై విచారించనున్న ధర్మాసనం, పిటిస్తార్లపై ఎలాంటి రిలీఫ్ ఇవ్వని ప్రత్యేక బెంచ్. నేడు హైకోర్టు లో జరగనున్న జీవో నెంబర్ 9 పై ఎలాంటి తీర్పు వస్తుందోనని ప్రజలు ఎదురు చూస్తుండగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన నివాసంలో మంత్రులు బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లతో సమావేశం అయ్యారు. హైకోర్టులో బీసీ రిజర్వేషన్లపై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సంఘవితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంతనాలు. ప్రభుత్వం తరఫున వాదనలను బలంగా వినిపించాలని సూచన....

## బెస్ట్ అవైలబుల్ స్కీమ్ మూడు సంవత్సరాలుగా నిధులు రావట్లేదు : పాఠశాల యాజమాన్యం : !!




**అక్టోబర్ 07 (అఖండ భూమి న్యూస్):** బెస్ట్ అవైలబుల్ స్కీమ్ ద్వారా మన పాఠశాలలో ప్రతీ సంవత్సరం ఎస్సీ మరియు ఎస్టి విద్యార్థులకు ప్రభుత్వం అడ్మిషన్లు ఇవ్వడం జరుగుతుంది. కానీ గత 3 సంవత్సరాల నుండి ఈ రోజు వరకు స్కాలర్షిప్ నిధులు ప్రభుత్వం నుండి విడుదల కాకపోయినప్పటికీ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని గత 3 సంవత్సరాల నుండి బ్యాంకుల నుండి మరియు ఇతరుల దగ్గరి నుండి అప్పులు చేసి మన పాఠశాలను నెట్టుకు రావడం జరుగుతుంది. ఈ విద్యా సంవత్సరం 2025-26 ప్రారంభంలోనే పిల్లలను పాఠశాలలో చేర్చుకోమని రాష్ట్ర వ్యాప్తంగా సంబంధిత అధికారులు చెప్పడం జరిగింది.ఆ సమయంలో సంబంధిత అధికారులు మరియు రాజకీయ నాయకులు నెల లోపు మీ స్కాలర్షిప్ డబ్బులు ఇప్పిస్తామని హామీ ఇవ్వగా పిల్లలను పాఠశాలలో చేర్చుకోవడం జరిగింది. సెప్టెంబర్ నెలలో ఎస్సీ ఎస్టీల శాఖల రాష్ట్ర సెక్రటరీలకు, ఎస్సీ,ఎస్టీ కమిషనర్లకు మా పరిస్థితులను వివరిస్తూ, సెప్టెంబర్ 20వ తేదీ లోపు నిధులు విడుదల కానీ యెడల దసరా సెలవుల తర్వాత మేము పాఠశాలలు నడుపాలేమని, బిఏఎస్ పిల్లలను పాఠశాలలకు అనుమతించబోమని లేఖ ద్వారా తెలియజేయడమైనది. కానీ ఇప్పటివరకు ఎలాంటి నిధులు విడుదల కాలేదు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్ని ప్రయత్నాలు చేసినా ఇప్పటి వరకు సంబంధిత అధికారులు మరియు రాజకీయ నాయకుల నుండి ఎలాంటి స్పందన లేదు... అంటూ ఆందోళన చేస్తున్న పాఠశాల యజమాన్యం, ఇప్పటికైనా ప్రభుత్వం బెస్ట్ అవైలబుల్ స్కీం నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని పాఠశాల యజమాన్యం తెలిపారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలపై టిడిపి ఫోకస్....



**ఆలేరు అక్టోబర్ 7. (అఖండభూమి న్యూస్):** జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో టిడిపి అభ్యర్థిని నిలిపేందుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పార్టీ నాయకులతో మంతనాలు జరుపుతున్నారు. మంగళవారం నాడు ఆయన టిడిపి నాయకులు అరవింద్ కుమార్, బక్కని నరసింహులు తో హైదరాబాదులోని ఉండవల్లి నివాసంలో సమావేశం అయ్యారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీపై చర్చించారు. టిడిపి అభ్యర్థిగా నందమూరి సుహాసిని పేరు ప్రకటించే అవకాశాలు ఉన్నాయని సమాచారం. ఈ పరిణామంతో చంద్రబాబు నాయుడు తెలంగాణలో టిడిపి కార్యకర్తలను చురుకుగా మార్చే దిశగా పావులు కదుపుతున్నారనేది సంకేతం.....

## గవాయిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం : మాదిగ జేఏసీ చైర్మన్, మరియు మాస్ మహనీయుల ఆశయ సాధన సేవ సంఘం స్టేట్ చైర్మన్ పెరిక కరణ్ జయరాజు !!!



**నల్గొండ అంబేద్కర్ భవన్ అక్టోబర్ 07 (అఖండ భూమి న్యూస్):** భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయిపై చెప్పుల దాడి నీ మాదిగ జేఏసీ చైర్మన్, మరియు మాస్ మహనీయుల ఆశయ సాధన సేవ సంఘం స్టేట్ చైర్మన్ పెరిక కరణ్ జయరాజు తీవ్రంగా ఖండించారు. ఇది ముమ్మాటికి భారత రాజ్యాంగం పై మరియు దళిత సమాజంపై జరిగిన దాడిగా పరిగణించాల్సి వస్తుందని ఆయన అన్నారు.మాస్ జిల్లా అధ్యక్షులు కత్తుల జగన్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన చొల్లేటి ప్రభాకర్ %ూూ% మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రక్షించుకోలేకపోతే బహుజనులందరూ బానిసలుగా బ్రతకాల్సి వస్తుందని, రాజ్యాంగం ప్రమాదంలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు,ఈ కార్యక్రమంలో మాస్ గౌరవాధ్యక్షులు కత్తుల షణ్ముఖ కుమార్, సీనియర్ అడ్వకేట్ ఎండి నజీరుద్దీన్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాసు, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు కొండేటి వెంకట్, మాస్ నియోజకవర్గ అధ్యక్షులు చింత శివరామకృష్ణ, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కత్తులసందీప్ సన్నీ, మాస్ పట్టణ అధ్యక్షులు విరిగి ప్రసాదు %ఙూఖీ% రాష్ట్ర అధ్యక్షులు చింత లక్ష్మణ్,%ఙూఖీ% జిల్లా అధ్యక్షులు పుల్లెంల సందీప్ బకరం సైదులు బీసీ యువజన సంఘం నాయకులు పినపరాళ్ల వెంకట్, పెరిక నారాయణ,అద్దంకి రవీందర్ కత్తుల హరి తదితరులు పాల్గొన్నారు..

## వర్గీకరణ రాజకీయాలకతీతంగా ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్ కొనసాగిన నత్తి కోరనల్ !!



**హైదరాబాద్ అక్టోబర్ 07 (అఖండ భూమి న్యూస్):** వర్గీకరణ రాజకీయాలకతీతంగా చేయాల్సిన అంశం గతంలోనూ(మాదిగ కాదు హోలియా) తన రాజకీయ ప్రయోజనం కోసం రాజకీయ పార్టీలకు అతీతంగా ఉండాల్సిన వర్గీకరణన అంశమును ఎమ్మార్పీఎస్ పేరుతో ఒక పార్టీ చేతిలో పెట్టి పాతిక సంవత్సరాలు సాగదీశాడు..అందువలన ఇంతకాలం వర్గీకరణ పోరాట సమయం పట్టింది..ఈ జాప్యం గుర్తిస్తూ ఎస్సీ



వర్గీకరణ జాయింట్ యాక్షన్ జాతీయ కమిటీ కొన్ని నిర్ణయాలు తీసుకొని పద్ధతులు పాటించాలని మన వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ పార్టీలకతీతంగా ఉండాల్సిన ఉంచాల్సిన అవసరం ఉంది. మాదిగలు మరియు ఉపకులాల పోరాటాల ఫలితంగా ఈ క్రమంలోనే రెండు తెలుగు రాష్ట్రాల్లో రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ ఏర్పాటు చేయడం జరిగింది.ఇదే స్ఫూర్తితో జాతీయ స్థాయిలో పార్లమెంటుపై ఒత్తిడి తీసుకొచ్చి.ఐఏఎస్ ఐపీఎస్ కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో ఎస్సీ వర్గీకరణ కోసం పార్లమెంట్లో బిల్లు పెట్టే విధంగా జాతీయస్థాయిలో ఒత్తిడి తీసుకురావడానికి మరియు వర్గీకరణ జరగడానికి ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ జాతీయ కమిటీ తీవ్రంగా కృషి చేయడం జరుగుతుంది..అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్ కొనసాగిన నత్తి కోరనల్ ని జాతీయస్థాయిలో అతని పని విధానం గుర్తించి ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ గౌరవ శ్రీ నత్తి కోర్నిల్ గారిని,ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ జాతీయ కమిటీ చైర్మన్ పులిగిల్ల బాలయ్య గారు నియమించడం జరిగింది..ఇట్టి నియమామకం ఈరోజు నుండి అమల్లోకి వస్తుంది. అందుకు గౌరవ శ్రీ నత్తి కోరినల్ గారు తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాలకు పూర్తిస్థాయిలో జిల్లా అధ్యక్షులు నియమించడానికి పూర్తిస్థాయి అధికారాలు మాదిగల చైతన్యపరచుటకు గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి మరియు రాష్ట్రస్థాయి వరకు కార్యక్రమాలు ఏర్పాటు చేయడానికి అధికారం ఇవ్వడం జరిగింది..గౌరవ శ్రీ పులిగిల్ల బాలయ్య ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ జాతీయ చైర్మన్..

## తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 07 (అఖండ భూమి న్యూస్):** ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి, ఎల్లారెడ్డి నియోజకవర్గంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి, మరమ్మతు పనుల పురోగతి గురించి మంగళవారం వివరించారు. ఎమ్మెల్యే ముఖ్యంగా నియోజకవర్గ పరిధిలోని మైనర్ ఇరిగేషన్ వ్యవస్థలు పూర్తిగా దెబ్బతిన్న కారణంగా వాటిని తక్షణమే పునరుద్ధరించాలని సీఎం ని అభ్యర్థించారు. అలాగే నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలకు అదనపు నిధులు మంజూరు చేయాలని కోరారు. అదనపు ఇందిరమ్మ ఇల్లు మంజూరు. వంటి అంశాలపై కూడా సవివరంగా చర్చ జరిగింది. దీనిపై సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించి, అవసరమైన నిధులను త్వరితగతిన విడుదల చేస్తామని హామీ ఇచ్చారు.

# సబ్బుల ధరలకు రెక్కలు టీ పొడి కూడా

**8% వరకు పెంచిన ఎఫ్ఎంసీజీలు**

**పామాయిల్ ధరలు పెరగడం వల్లనే**




సబ్బుల ధరలకు రెక్కలొచ్చాయి. దేశంలో అతిపెద్ద ఎఫ్ఎంసీజీ సంస్థలు అన్ని రకాల సబ్బుల ధరలను పెంచుతున్నట్లు ప్రకటించాయి. పామాయిల్ ధరలు ఇబ్బడిముబ్బడిగా పెరగడం వల్లనే వీటి ధరలను 7 శాతం నుంచి 8 శాతం వరకు పెంచాల్సి వచ్చిందని హెచ్‌యూఎల్, విప్రో సంస్థలు ప్రకటించాయి. సబ్బుల తయారీలో కీలక ముడి సరుకైన పామాయిల్ ధర అంతర్జాతీయ మార్కెట్లో భగ్గుమన్నది. దీంతో పడుతున్న అదనపు భారాన్ని తగ్గించుకోవడానికి సబ్బుల ధరలు పెంచకతప్పలేదని సంస్థలు పేర్కొన్నాయి. మార్జిన్లు తగ్గుముఖం పట్టడంతో వీటి ధరలను ప్రస్తుత త్రైమాసికంలో పెంచాల్సి ఉంటుందని గత త్రైమాసికపు ఆర్థిక ఫలితాలు సందర్భంగా ప్రకటించాయి కూడా. సబ్బుల తయారీలో కీలక ముడిసరుకైన పామాయిల్ ధరలు గడిచిన ఏడాదికాలంలో 30 శాతం వరకు పెరిగాయని విప్రో కన్స్యూమర్ కేర్ సీఈవో నీరజ్ ఖత్రియా తెలిపారు. మిగతా సంస్థలు కూడా తమ సబ్బుల ధరలను 7-8 శాతం వరకు పెంచుతాయని అనుకుంటున్నట్లు చెప్పారు. గడిచిన మూడు నెలల్లోనే పామాయిల్ ధరలు 35 శాతం నుంచి 40 శాతం వరకు పెరిగాయి. అంతర్జాతీయంగా ధరలు పెరగడంతోపాటు దిగుమతి సుంకం పెరగడం ఇందుకు కారణం. ప్రస్తుతం పది కిలోల పామాయిల్ ధర రూ.1,370గా ఉన్నది.

**టీ పొడి ధరలు కూడా..**

టీ పొడి ధరలు కూడా పెంచాయి సంస్థలు. అస్థిర వాతావరణ పరిస్థితుల కారణంగా టీ ఉత్పత్తి గణనీయంగా పడిపోవడం వల్లనే ధరలు సవరించాల్సి వచ్చిందని హెచ్‌యూఎల్, టాటా కన్స్యూమర్ సంస్థలు ప్రకటించాయి. టీ పొడి ధరలను 25 శాతం నుంచి 30 శాతం వరకు సవరించినట్లు టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్ ఇప్పటికే ప్రకటించింది కూడా.

# విమానాల్లో బ్లాక్ ఫ్రైడే ఆఫర్లు

**20 శాతం వరకు ఎయిర్ ఇండియా ఆఫర్**

**రూ.1,199కే ఇండిగో ప్రారంభ టికెట్**




విమాన ప్రయాణికులను ఆకట్టుకోవడానికి పలు విమానయాన సంస్థలు ప్రత్యేకంగా 'బ్లాక్ ఫ్రైడే సేల్స్' ఆఫర్లను ప్రకటించాయి. దేశీయ విమానయాన దిగ్గజం ఇండిగోతోపాటు ఎయిర్ ఇండియా ఈ ప్రత్యేక ఆఫర్లను అందుబాటులోకి తీసుకొచ్చాయి. దీంట్లో ఇండిగో ఒకవైపు ప్రారంభ విమాన టికెట్ ధరను రూ.1,199గా నిర్ణయించింది. అంతర్జాతీయ రూట్‌లో రూ.5,199కే అందిస్తున్నది. ఈ ఆఫర్ కింద బుకింగ్ చేసుకున్న ప్రయాణికులు జనవరి 1 నుంచి మార్చి 31, 2025లోపు ఎప్పుడైనా ప్రయాణించవచ్చును. అలాగే ఎయిర్ ఇండియా విమాన టికెట్ల బేస్‌రేట్‌పై 20 శాతం వరకు తగ్గింపు ధరకు విక్రయిస్తుండగా..అంతర్జాతీయ రూట్లపై 12 శాతం తగ్గింపునిస్తున్నది. ఈ ఆఫర్ కింద బుకింగ్ చేసుకున్న ప్రయాణికులు జూన్ 30, 2025 లోపు ప్రయాణించాల్సి ఉంటుంది. భారత్ నుంచి ఆస్ట్రేలియా లేదా ఉత్తర అమెరికాల మధ్య మాత్రం అక్టోబర్ 30, 2025 లోపు ఎప్పుడైనా ప్రయాణించవచ్చును. ఎయిర్ ఇండియా వెబ్‌సైట్, మొబైల్ యాప్ ద్వారా బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుందని, లిమిటెడ్ సీట్లు ఉండగా, తొలుత వచ్చిన వారికి మాత్రమే ఈ ఆఫర్ లభించనున్నదని పేర్కొంది. ఈ ఆఫర్లు డిసెంబర్ 2 వరకు అందుబాటులో ఉండనున్నాయి.

# టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ తో సమావేశమైన సిపిఐ ప్రతినిధి బృందం....



**హైదరాబాద్ అక్టోబర్ 7. (అఖండభూమి న్యూస్):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీతో ఒప్పందం కుదుర్చుకునేందుకు సిపిఐ ప్రతినిధి బృందం మంగళవారం నాడు టిపిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నివాసంలో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయాలపై కులంకుశంగా చర్చించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కలిసి వచ్చే ఇతర పార్టీలను కలుపుకొని అన్ని స్థానాలను కైవాసం చేసుకునేందుకు సన్నద్ధం కావాలని పరస్పరం ఒప్పందం చేసుకున్నారు. ఈ సమావేశంలో సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావు, ఈటి నరసింహ, తదితరులు పాల్గొన్నారు....

# సమాచార హక్కు చట్టం అమలులోకి 20 ఏళ్ళు

**అక్టోబర్ 5 నుండి 12వరకు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీఐ వారోత్సవాలులి**

**యునైటెడ్ ఫోరం ఫార్ ఆర్టీఐ మంచిర్యాల జిల్లా ఆర్గనైజషన్ సెక్రటరీ రామటెంకి హరి బాబు**



**బెల్లంపల్లి అక్టోబర్ 07(అఖండ భూమి న్యూస్):** సమాచార హక్కు చట్టం ఆర్టీఐ(2005 ఆర్ టీ ఐ యాక్ట్) అమలులోకి వచ్చి 20 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అక్టోబర్ 5 నుండి 12 వరకు ఆర్టీఐ వారోత్సవాలను ఘనంగా నిర్వహించనుందని ఈ మేరకు రాష్ట్రా ప్రధాన కార్యదర్శి ఎన్ని జిల్లా కలెక్టర్లు, డివిజన్ అలాగే మండల స్థాయి అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్టు యునైటెడ్ పోరం ఫార్ ఆర్టీఐ మంచిర్యాల జిల్లా ఆర్గనైజషన్ సెక్రటరీ రామటెంకి హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు...ఆర్టీఐ చట్టం ప్రజలకు పారదర్శకత పాలనాను అందించడంలో కీలక పాత్ర పోసిస్తుందనీ అయన అన్నారు.ప్రభుత్వ శాఖలల్లో సమాచార హక్కు చట్టన్ని మరింత సమర్థంగా అమలు చేయడం అత్యవసరమని పేర్కొన్నారు.మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు వున్నా అధికారులందరు ఆర్టీఐ వారోత్సవాలను ఘనంగా నిర్వహించి ప్రజలకు అవగాహనా కల్పించాలన్నారరు.ఆర్టీఐ చట్టం ప్రజలకు సాధికారతకు మార్గం చూపిన చట్టమని దాన్ని రహస్యం గా అమలు చేయడం ప్రభుత్వం బాధ్యత పేర్కొన్నారు. ప్రతి విభాగంలో కార్యకలాల్లో పరదర్శకతను కాపాడాలని సమాచార హక్కుచట్టం ద్వారా ప్రజల ప్రశ్నలకు సమాదానం ఇవ్వడం ప్రభుత్వ ప్రజాస్వామ్యలక్షణమని చెప్పారు.ఆర్డీఐవారోత్సవాల సందర్భంగా అవగాహనా కార్యక్రమాలు సెమినార్లు, పోస్టల్ కాంపేయినింగ్ లు నిర్వహించాలని అయన పిలుపునిచ్చారు...

# వృద్ధికి బీటలు రెండేండ్ల కనిష్ఠానికి జీడీపీ పతనం

**జూలై-సెప్టెంబర్‌లో 5.4 శాతమే**

**తయారీ, గనుల రంగాలు పేలవం**

**వినిమయ శక్తి బలహీనం**




దేశ ఆర్థిక వృద్ధిరేటు దాదాపు రెండేండ్ల కనిష్ఠానికి దిగజారింది. శుక్రవారం విడుదలైన జాతీయ గణాంక కార్యాలయం (ఎన్ఎస్‌వో) వివరాల ప్రకారం ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) రెండో త్రైమాసికం (జూలై-సెప్టెంబర్)లో జీడీపీ 5.4 శాతానికే పరిమితమైంది. 2022-23 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికం (అక్టోబర్-డిసెంబర్)లో 4.3 శాతంగా నమోదైంది. మళ్లీ ఆ దరిదాపుల్లో వృద్ధి గణాంకాలుండటం ఇప్పుడే. కాగా, తొలి త్రైమాసికం (ఏప్రిల్-జూన్)లో ఇది 6.7 శాతంగా ఉంటే.. గత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో 8.1 శాతంగా ఉండటం గమనార్హం. దీంతో కాలం గడుస్తున్నకొద్దీ వృద్ధిరేటు అంతకంతకూ పడిపోతున్న సంకేతాలే కనిపిస్తున్నాయి.

**తయారీ, గనులు నిరాశాజనకం..**

తయారీ, గనుల రంగాల పనితీరు నిరాశాజనకంగా ఉన్నట్టు తాజా గణాంకాల్లో తేలింది. తయారీ రంగ కార్యకలాపాలు 2.2 శాతానికి, గనుల రంగంలో ఉత్పాదకతైతే 0.01 శాతానికి క్షీణించాయి. ఏడాది క్రితం ఇవి వరుసగా 14.3 శాతంగా, 11.1 శాతంగా ఉండటం విశేషం. రియల్టీ తదితర రంగాల్లో వృద్ధి పెరిగినా అది స్వల్పమే. ఇక వినియోగదారుల కొనుగోలు శక్తి సైతం పడిపోయినట్టు స్పష్టమవుతున్నది. ఈ ఏప్రిల్-జూన్‌లో 7.4 శాతంగా ఉంటే, జూలై-సెప్టెంబర్‌లో 6 శాతంగానే ఉన్నది. దేశ జీడీపీ బలంగా ఉండాలంటే మార్కెట్‌లో డిమాండ్ ముఖ్యం. కానీ వినిమయ శక్తి తగ్గిపోతే డిమాండ్ కూడా ఉండదు.

**బేస్ ఇయర్ మార్పు!**

జీడీపీ కంప్యూటేషన్ కోసం బేస్ ఇయర్‌ను 2022-23కు మార్చాలని కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కారు యోచిస్తున్నది. అంతా కుదిరితే 2026 ఫిబ్రవరి నుంచి ఇది అమల్లోకి రావచ్చుంటున్నారు. బేస్ ఇయర్ మారితేనే దేశ ఆర్థిక వ్యవస్థ ప్రగతికి సంబంధించి కచ్చితమైన సమాచారం వస్తుందని ప్రభుత్వ వర్గాలు చెప్తున్నాయి. కాగా, ప్రస్తుతం 2011-12 బేస్ ఇయర్‌గా ఉన్నది. ఈ సంవత్సరంలోని ధరల ఆధారంగానే వృద్ధిరేటును లెక్కిస్తున్నారు. గతంలో ఇది 2004-05గా ఉండేది. ఇదిలావుంటే వచ్చే జనవరి నుంచి నెలనెలా పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే అంచనాలుంటాయని కేంద్ర గణాంకాలు, ప్రణాళిక అమలు మంత్రిత్వ శాఖ కార్యదర్శి సౌరభ్ గార్గ్ తెలిపారు. కాగా, ఈ ఆర్థిక సంవత్సరానికిగాను అక్టోబర్ నెల ముగిసే నాటికి కేంద్ర ప్రభుత్వ ఆర్థిక లోటు పూర్తి ఏడాదికాల లక్ష్యంలో 46.5 శాతంగా నమోదైంది. ప్రభుత్వ ఆదాయ-వ్యయాల మధ్య వ్యత్యాసాన్నే ఆర్థిక లోటుగా పరిగణిస్తారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం దీన్ని రూ.16,13,312 కోట్లకు కట్టడి చేయాలని మోదీ సర్కారు లక్ష్యంగా పెట్టుకున్నది. అయితే తొలి ఏడు నెలల్లో రూ.7,50,824 కోట్లకు వచ్చింది. రెండో త్రైమాసికంలో దేశ జీడీపీ వృద్ధిరేటు 5.4 శాతానికి క్షీణించడం అసంతృప్తికరమే. అయినప్పటికీ మొత్తం ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించుకున్న 6.5 శాతం లక్ష్య సాధనకు వచ్చిన ముప్పేమీ లేదు. వీ అనంత నాగేశ్వరన్, కేంద్ర ప్రభుత్వ ప్రధాన ఆర్థిక సలహాదారు జూలై-సెప్టెంబర్‌లో జీడీపీ వృద్ధిరేటు ఊహించినదానికంటే బాగా తగ్గిపోయింది. కీలక రంగాల్లో నిస్తేజం కనిపించింది. తయారీ, గనుల రంగాల్లో ఉత్పాదకత రేటు మరీ దారుణంగా నమోదైంది.

**అదితి నాయర్, ఐసీఆర్ఏ ప్రధాన ఆర్థికవేత్త**

**మెప్పించని మౌలికం**

బొగ్గు, ఎరువులు, ఉక్కు, సిమెంట్, విద్యుత్తు, ముడి చమురు, సహజ వాయువు, రిఫైనరీ ఉత్పత్తుల రంగాల్లో ఉమ్మడి వృద్ధిరేటు ఈ ఏడాది అక్టోబర్ నెలలో క్షీణించింది. 3.1 శాతంగానే ఉన్నట్టు తాజా అధికారిక గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. గత ఏడాది అక్టోబర్‌లో ఈ 8 కీలక రంగాల ఉత్పాదకతలో వృద్ధిరేటు 12.7 శాతంగా నమోదు కావడం గమనార్హం. ముడి చమురు, సహజ వాయువు ఉత్పత్తి క్షీణించినట్టు స్పష్టమైంది. కాగా, ఈ ఏప్రిల్-అక్టోబర్ మధ్య ఈ రంగాల వృద్ధిరేటు 4.1 శాతం వద్దే ఆగిపోయింది. నిరుడు ఇదే వ్యవధిలో 8.8 శాతంగా ఉన్నది. దేశ పారిశ్రామికోత్పత్తి సూచీ (ఐఐపీ)లో ఈ 8 రంగాల వాటా 40.27 శాతంగా ఉండగా, వీటి పనితీరు ఐఐపీని గట్టిగానే ప్రభావితం చేస్తుంది.

# ఉబర్ క్యాబ్‌లలో ప్రయాణం మరింత చౌక మెంబర్‌షిప్‌తో ప్రయోజనాలెన్నో..!




ప్రముఖ క్యాబ్ సర్వీసు సంస్థ ఉబర్ కు దేశంలో మంచి ఆదరణ ఉంది. దీని ద్వారా పలు నగరాల్లో ప్రజలకు మెరుగైన సేవలు అందుతున్నాయి. వివిధ పనులపై నగరానికి వచ్చే వారితో పాటు స్థానికులు కూడా ఈ సేవలను వినియోగించుకుంటున్నారు. వేగంగా, సురక్షితం ప్రయాణం చేయాలనుకునే వారికి ఉబర్ క్యాబ్ ఎంతో బాగుంటుంది. ఉబర్ యాప్ లో మీరు ఉన్న ప్రదేశం, మీరు వెళ్లాల్సిన చోటును నమోదు చేస్తే చాలు. నిమిషాల్లో క్యాబ్ మీ ముందు ఉంటుంది. చార్జీల వివరాలు, డ్రైవర్ సమాచారం అంతా తెలుస్తుంది. బేరం ఆడాల్సిన పనిలేకుండా చాలా తొందరగా గమ్యస్థానానికి చేరుకోవచ్చు. ఈ నేపథ్యంలో ఉబర్ తన ప్రయాణికులకు మరిన్ని ప్రయోజనాలు కల్పించడానికి ఉబర్ వన్ అనే మెంబర్ షిప్ ప్రోగ్రామ్ ను ప్రవేశపెట్టింది. ఉబర్ కంపెనీ తన మెంబర్ షిప్ ప్రోగ్రామ్ అయిన ఉబర్ వన్ ను దేశంలో ఇటీవల ప్రారంభించింది. దేశ వ్యాప్తంగా మిలియన్ల మంది రైడర్లకు పొదుపు ప్రయోజనాలు కల్పించడమే దీని ప్రధాన లక్ష్యం. మెంబర్ షిప్ లో భాగంగా రెండు ప్లాన్లను అందుబాటులోకి తీసుకువచ్చింది. నెలకు రూ.149 లేదా ఏడాదికి రూ.1499 చెల్లించి వీటిని తీసుకోవచ్చు. ఉబర్ వన్ మెంబర్ షిప్ తీసుకున్నవారు ఆ సంస్థ క్రెడిట్స్ కు అనుమతి పొందుతారు. ఒక ట్రిప్పుకు గరిష్టంగా రూ.150 వరకూ అందుతుంది. దీనితో పాటు జొమాటో గోల్డ్ కు మూడు నెలల కాంప్లిమెంటరీ సభ్యత్వం లభిస్తుంది. తరచూ ప్రయాణాలు చేసే వారికి, ఫుడ్ డెలివరీ సేవలను ఎక్కువగా ఉపయోగించుకునే వారికి ఈ ఆఫర్ చాలా ఉపయోగంగా ఉంటుంది. ఉబర్ గో, ప్రీమియర్, ఎక్స్ ఎల్, రిజర్వ్, ఆటో, మోటో, ఇంటర్ సిటీ, రెంటల్, షటిల్ తదితర అన్ని రైడ్ ల ఎంపికలు మెంబర్ షిప్ ప్రోగ్రామ్ లో అందుబాటులో ఉంటాయి. ఉబర్ వన్ మెంబర్ షిప్ తో కస్టమర్లకు అనేక ప్రయోజనాలు లభిస్తాయి. ఫోర్, త్రీ, టూ వీలర్ రైడ్ లపై పదిశాతం వరకూ తగ్గింపు లభిస్తుంది. అలాగే మీకు ప్రాధాన్యం కలిగిన కస్టమర్ గుర్తింపు లభిస్తుంది. అత్యధిక రైటింగ్ ఉన్న డ్రైవర్లు అందుబాటులోకి వస్తారు. ఎలాంటి ఆందోళన లేకుండా సురక్షితంగా ప్రయాణం చేయడంతో పాటు ఖర్చులను పొదుపు చేసుకునే అవకాశం లభిస్తుంది. ఇది మన దేశంలో కొత్తగా ప్రారంభించినప్పటికీ కెనడా, అమెరికాలో ఇప్పటికే అమల్లో ఉంది. దేశంలో రైడ్ హెయిలింగ్ సర్వీస్ కు క్రమంగా ఆదరణ పెరుగుతోంది. ఈ రంగంలో ఉన్న ఉబర్, ర్యాపిడో తదితర సంస్థల మధ్య పోటీ పెరుగుతోంది. దీంతో ఉబర్ తమ కస్టమర్లకు అనేక ప్రయోజనాలు కల్పించడానికి చర్యలు తీసుకుంటోంది. సురక్షిత ప్రయాణం, భద్రత అందించేందుకు ఫీచర్లను తీసుకువచ్చింది. అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగపడేలా ఎస్ వోఎస్ ఇంటిగ్రేషన్, పిలియన్ రైడర్ల కోసం హెల్మెట్ సెల్ఫీ, మహిళా డ్రైవర్ల కోసం మహిళా రైడర్ ఫీచర్లు ప్రవేశపెట్టింది.

# కొన్ని గంటల్లో 73 వేల కోట్లు రాబట్టి రికార్డు సృష్టించిన గౌతమ్ ఆదానీ

బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ డేటా ప్రకారం, గౌతమ్ అదానీ మొత్తం నికర విలువ %వి%75.5 బిలియన్లకు చేరుకుంది. ఈ పెరుగుదల తర్వాత,గౌతమ్ అదానీ మరోసారి ప్రపంచంలోని టాప్ 20 బిలియనీర్‌లలోకి వచ్చారు. ఒక వైపు, శుక్రవారం ఎలోన్ మస్క్, జెఫ్ బెజోస్, లారీ ఎలిసన్, మైఖేల్ డెల్ సంపదలో క్షీణత కనిపించింది. మరోవైపు అమెరికాలో కొనసాగుతున్న అక్రమాస్తుల మధ్య గౌతమ్ అదానీ బిలియనీర్ల ప్రపంచంలో కలకలం సృష్టించాడు. శుక్రవారం అదానీ గ్రూప్ కంపెనీల షేర్లలో పెరుగుదల కారణంగా, గౌతమ్ అదానీ సంపద రూ.73 వేల కోట్లు రాబట్టారు. ఆ తర్వాత అతను మరోసారి ప్రపంచంలోని టాప్ 20 బిలియనీర్ల జాబితాలోకి వచ్చాడు. గౌతమ్ అదానీ సంపదలో ఎంత పెరుగుదల కనిపించిందో చూద్దాం.

**గౌతమ్ అదానీ నికర విలువలో పెరుగుదల:** బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ డేటా ప్రకారం.. గౌతమ్ అదానీ సంపద ప్రపంచంలోని 500 బిలియనీర్లలో అత్యధికంగా పెరిగింది. డేటా ప్రకారం.. గౌతమ్ అదానీ సంపదలో 8.64 బిలియన్ డాలర్లు పెరిగాయి. అంటే గౌతమ్ అదానీ నికర విలువ రూ.73 వేల కోట్లకు పైగా పెరిగింది. గత కొన్ని రోజులుగా అతని నికర విలువలో భారీ క్షీణత ఉంది. నవంబర్ 21 నుండి నవంబర్ 28 వరకు గౌతమ్ అదానీ నికర విలువలో %వి% 18.7 బిలియన్ల క్షీణత ఉంది. నవంబర్ 28న గౌతమ్ అదానీ నికర విలువ 66.8 బిలియన్ డాలర్లకు చేరుకుంది. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ డేటా ప్రకారం, గౌతమ్ అదానీ మొత్తం నికర విలువ %వి%75.5 బిలియన్లకు చేరుకుంది. ఈ పెరుగుదల తర్వాత,గౌతమ్ అదానీ మరోసారి ప్రపంచంలోని టాప్ 20 బిలియనీర్‌లలోకి వచ్చారు. అయితే, ప్రస్తుత సంవత్సరంలో అతని సంపద 8.83 బిలియన్ డాలర్లు క్షీణించింది. నవంబర్ 6న గౌతమ్ అదానీ నికర విలువ 97.2 బిలియన్ డాలర్లు. ఇందులో ఇప్పటి వరకు 21.7 బిలియన్ డాలర్ల క్షీణత కనిపించింది. జూన్ 3న గౌతమ్ అదానీ మొత్తం నికర విలువ 122 బిలియన్ డాలర్లు. ఇందులో ఇప్పటి వరకు 46.5 బిలియన్ డాలర్ల క్షీణత కనిపించింది.

**సంపద ఎందుకు పెరిగింది?**



అదానీ గ్రూప్ స్టాక్ మార్కెట్‌లో లిస్టయిన 11 కంపెనీల్లో 9 కంపెనీల షేర్లు శుక్రవారం వృద్ధిని నమోదు చేశాయి. బీఎస్ఈలో అదానీ గ్రీన్ ఎనర్జీ వాటా 21.72 శాతం అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ 15.56 శాతం, అంబుజా సిమెంట్స్ 3.73 శాతం, అదానీ పోర్ట్స్ 1.94 అదానీ, ఏసీసీ 1.59 శాతం, అదానీ టోటల్ గ్యాస్ 1.03 శాతం, అదానీ ఎంటర్‌ప్రైజెస్ 1.02 శాతం, అదానీ ఎంటర్‌ప్రైజెస్ 1.02 శాతం. 0.05 శాతం పెరిగింది. అయితే, అదానీ పవర్ షేర్లు 1.01 శాతం క్షీణించగా, సంఘీ ఇండస్ట్రీస్ షేర్లు 0.45 శాతం క్షీణించాయి. ఇక బిఎస్ఇ సెన్సెక్స్ 759.05 పాయింట్ల లాభంతో 79,802.79 వద్ద, ఎన్ఎస్ఇ నిఫ్టీ 216.95 పాయింట్ల లాభంతో 24,131 వద్ద ముగిసింది.

# తగ్గినట్లే తగ్గి మళ్లీ పరుగులు పెడుతున్న బంగారం, వెండి ధరలు..!



24 క్యారెట్ల బంగారాన్ని స్వచ్ఛమైనదిగా పరిగణిస్తారు. స్వచ్ఛమైన బంగారం లేదా 24 క్యారెట్ బంగారం 99.9 శాతం స్వచ్ఛతను సూచిస్తుంది. అలాగే దానిలో ఏ ఇతర లోహాన్ని కలపరు. 24 క్యారెట్ల బంగారాన్ని బంగారు నాణేలు, కడ్డీల తయారీకి ఉపయోగిస్తారు. బంగారం కోసం. బంగారం ధరలు తగ్గినట్లే తగ్గి.. మళ్లీ పరుగులు పెడుతున్నాయి. గత నాలుగైదు రోజులుగా తగ్గుముఖం పడుతున్న పసిడి ధరలు.. మళ్లీ ఎగబాకుతున్నాయి. ఒక రోజు తగ్గితే మరో పెరుగుతున్నాయి. ధరలు ఎంత పెరిగినా బంగారం షాపులు మహిళలతో కిటకిటలాడుతుంటాయి. పెళ్లిళ్లు, ఇతర శుభ కార్యక్రమాలలో కొనుగోలుదారులతో షాపులు బిజీగా ఉంటాయి. తాజాగా నవంబర్ 30న దేశంలో బంగారం, వెండి ధరలు పెరిగాయి. దేశీయంగా పరిశీలిస్తే 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.71,610 ఉండగా, అదే 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.78,120 ఉంది. ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవి మాత్రమే. ఇక బంగారం బాటలో వెండి పయనిస్తోంది. వెండి ధర కూడా పెరిగింది. ప్రస్తుతం కిలో సిల్వర్ రేటు రూ.91,600 ఉంది.

**24 క్యారెట్ల బంగారం**

24 క్యారెట్ల బంగారాన్ని స్వచ్ఛమైనదిగా పరిగణిస్తారు. స్వచ్ఛమైన బంగారం లేదా 24 క్యారెట్ బంగారం 99.9 శాతం స్వచ్ఛతను సూచిస్తుంది. అలాగే దానిలో ఏ ఇతర లోహాన్ని కలపరు. 24 క్యారెట్ల బంగారాన్ని బంగారు నాణేలు, కడ్డీల తయారీకి ఉపయోగిస్తారు. బంగారం కోసం ఇతర విభిన్న స్వచ్ఛతలు ఉన్నాయి. వీటిని 24 క్యారెట్‌లతో పోల్చి కొలుస్తారు.

**22 క్యారెట్ల బంగారం**

ఆభరణాల తయారీకి 22 క్యారెట్ల బంగారం మంచిది. ఇది 22 భాగాలు బంగారం, రెండు భాగాలు వెండి, నికెల్ లేదా ఏదైనా ఇతర లోహం. ఇతర లోహాలను కలపడం ద్వారా బంగారం గట్టిపడుతుంది. అలాగే ఆభరణాలకు అనుకూలంగా ఉంటుంది. 22 క్యారెట్ల బంగారం 91.67 శాతం స్వచ్ఛతను సూచిస్తుంది.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559